

నేటి దినపత్రిక

సూర్య


www.suryaa.com

సంపుటి 10 | సంచిక 274

గురువారం | 3 ఆగస్టు 2017 | హైదరాబాద్

పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, శ్రావణ మాసం, శుక్ల, తిథి : ఏకాదశి సా. 4.25 నక్షత్రం : జ్యేష్ఠ రా. 7.06, వర్జ్యం తె. 3.58 నుంచి 5.44 వరకు
రాహుకాలం: మ. 1.30 నుంచి 3.00 వరకు; దుర్ముహూర్తం: ఉ. 9.59 నుంచి 10.50 వరకు తిరిగి మ. 3.05 నుంచి 3.57 వరకు సూర్యోదయం: ఉ. 6.00 గం; సూర్యాస్తమయం: సా. 6.45 గం.



వడ్డీ రేట్లు తగ్గే కాలం

రెపో రేటు తగ్గింపు

- 25 బేసిస్ పాయింట్లు తగ్గిన రెపో రేటు
- 6.25 శాతం నుంచి 6 శాతానికి
- తగ్గిన రివర్స్ రెపో, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ బ్యాంకు రేట్లు కూడా
- ప్రకటించిన ఆర్‌బిఐ



ఇండియాతో పెట్టుకుంటే

చైనా వినాశనమే

- హెచ్చరించిన చైనా నిపుణులు
- ఇండియాలో వ్యాపారమే చైనా కంపెనీల వృద్ధికి కారణం
- చైనా వస్తువులు కొనకుంటే పెను నష్టం
- ఇండియా వద్ద అణ్వాయుధాలు కూడా



మరణించిన ఉగ్రవాది

శవాన్ని తీసుకోండి

- అబూ దుజానా మృతదేహాన్ని క్లయిమ్ చేసుకోవాలని పాక్ దౌత్య కార్యాలయాన్ని కోరిన భారత్
- తొలిసారిగా ఉగ్రవాది శవాన్ని తీసుకోవాలని భారత్ వినతి
- తల్లిదండ్రులకు చివరి చూపు ఇవ్వాలన్న భారత్

తనను తాను కాల్పించుకున్న

విక్రమ్ గౌడ్ అరెస్ట్

- సానుభూతి కోసం గౌడ పురాణి
- అతడు సినిమాను తలదన్నేలా క్రైమ్ ప్లాన్
- సానుభూతితో పాటు విరోధులకు ఝలక్ ఇచ్చే ప్రయత్నం
- రూ. 50 లక్షలు ఇచ్చి స్వీయ సుపారీ ఇచ్చిన వైనం
- అడ్డొస్తే భార్య, వాచ్‌మన్‌పై పైనా కాల్పులు జరపాలని ఆదేశం
- సూత్రధాని, పాత్రధారి విక్రమ్ గౌడే



(హైదరాబాద్,న్యూస్‌నెట్‌వర్క్): సానుభూతి కోసం విక్రమ్ గౌడ్ తనపై తానే హత్యాహత్నం చేయించున్న సంచలన విషయం వెలుగు చూసింది. కాంగ్రెస్ యువనాయకుడు విక్రమ్ గౌడ్‌పై జరిగిన హత్యాయత్నంలో కర్త, కర్మ, క్రియ, బాధితుడు, నిందితుడు అన్నీ తానేనని ఒప్పుకున్నాడు. సంచలనం రేపిన ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేందర్‌రెడ్డి బుధవారం మీడియాకు వెల్లడించారు. మాజీ మంత్రి ముఖేశ్ గౌడ్ తనయుడు, కాంగ్రెస్ యువనాయకుడైన విక్రమ్ గౌడ్ గత

మిగతా 6లో

ముందస్తు ఎన్నికల వేడి?

హోరాహోరీ పోరుకు అన్ని పార్టీలూ సిద్ధం



- రెండు రాష్ట్రాల్లోనూ అధికార పార్టీల నేతల్లో ముందస్తు భయాలు
- ఏపీలో నంద్యాల ఉప ఎన్నికల్లో హోరాహోరీ
- ఫలితం అధికార పార్టీకి తేడాగా వస్తే ముందస్తుకు వెళ్లే అవకాశాలు పరిశీలించనున్న టీడీపీ
- అదే జరిగితే, తెలంగాణలోనూ ముందుగానే ఎన్నికలు
- అన్ని పార్టీలు ఎన్నికలకు సిద్ధం
- టిలో అధికార పార్టీతో 'ఢీ' కొనేందుకు విపక్షాలు సన్నద్ధం
- ఏపీలో టీడీపీతో హెూరాహెూరి తలపడుతున్న వైసీపీ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః జమిలీ ఎన్నికలకు మరో రెండేళ్లు గడు వు ఉన్నా తెలుగు రాష్ట్రాల్లో ముందు గానే ఎన్నికల వేడి ప్రారంభమైంది. రెండు రాష్ట్రాలలో అధికారపార్టీలతో పాటు విపక్షాలు సైతం ఎన్నికల రణరంగానికి వ్యూహాత్మకం గాపా వులు కదుపుతున్నారు. మరో రెండేళ్లు ఎన్నికలను గడువున్నా ఇప్పటి నుంచే అధికారం హస్తగతం చేసుకునేందుకు విపక్షాలు ఎన్నికల టీంను తయారుచేసే పనిలో పడ్డాయి. మరో పక్క అధికారంలోని పార్టీలు అధికారాన్ని మరోసారి నిలుపుకునేందుకు వీలుగా ముందుకు సాగుతున్నాయి. రెండు రాష్ట్రాలలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో

మిగతా 6లో



నేడు నంద్యాలకు వైఎస్ జగన్

- ఉప ఎన్నికలకు తొలి ప్రచారం
- భారీ బహిరంగ సభకు ఏర్పాటు చేసిన వైకాపా శ్రేణులు
- పార్టీలో చేరనున్న శిల్పా చక్రపాణిరెడ్డి
- ఉత్సాహంలో వైసీపీ కార్యకర్తలు

2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

కర్నాటక మంత్రి ఇంటిలో సోదాలు

రూ. 7.5 కోట్లు స్వాధీనం



న్యూఢిల్లీ : ఢిల్లీలోని కర్నాటక ఇంధన శాఖ మంత్రి డీకే శివకుమార్ ఇంటిలో ఆదాయపు పన్ను శాఖ బుధవారం సోదాలు నిర్వహించింది. ఈ సోదాలలో రూ. 5 కోట్ల నగదు, రూ. 2.5 కోట్ల విలువైన ఆస్తులు పట్టుబడ్డాయి. రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న శివకుమార్ 44 మంది గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఆశ్రయం ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయి. రైడింగ్ జరుగుతున్న సమయంలో ఈ 44 మంది ఎమ్మెల్యేలతో కలసి శివకుమార్ కూడా ఒక రిసార్ట్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. బీజేపీ వారికి దొరకకుండా ఉండేందుకే

మిగతా 6లో

క్షుద్ర రాజకీయాల కాంగ్రెస్

ప్రజలకు వివరించేందుకు త్వరలో రాష్ట్ర పర్యటన : కేసీఆర్

- త్వరలోనే రాష్ట్ర నలుమూలాల తిరుగుతా
- కాంగ్రెస్ నేతల వైఖరిని ప్రజల్లో ఎండుగడతా రాష్ట్రానికి నం1 విలన్ కాంగ్రెస్ పార్టీ
- విద్యుత్ కార్మికులు దిగులు పడొద్దు
- తప్పక న్యాయం జరుగుతుంది
- హవ్వా సాగునీటి ప్రాజెక్టులపై 164 కేసులా?
- మిషన్ భగీరథ నుంచి మొదలు భూ సేకరణపైన కోర్టుల్లో కేసులే
- కాంట్రాక్టు కార్మికుల రెగ్యులరైజేషన్ కూడా అడ్డుకుంటున్నారు
- ఇదేమి పద్ధతంటూ ప్రశ్నించిన ముఖ్యమంత్రి కేసీఆర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ నాయకుల క్షుద్రరాజకీయాలను రాష్ట్ర ప్రజలకు తెలియచెప్పేందుకు శ్రీరాం సాగర్ పునర్జీవనం శంకుస్థాపన కార్యక్రమం అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటి స్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. చౌరస్తాలో నిలబెట్టి కాంగ్రెస్‌నేతల దిక్కు మాలిన రాజకీయాలను ప్రజలకు వివరి స్తానని చెప్పారు. మిషన్ భగీరథ భద్రాద్రి, యాదాద్రి పవర్‌ప్లాంట్లపై నుంచి మొదలుకుని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ వరకు ప్రభుత్వం ఏదైనా నోటిఫికేషన్ జారీ చేయడమే ఆలస్యం కాంగ్రెస్‌నేతలు కోరును ఆశ్రయిస్తూ, రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ నేతల వైఖరిని ప్రజల్లో ఎండగడుతానని చెప్పారు. ప్రజలకు సాగు, తాగునీరు రాకుండా అడ్డుకునే ప్రయత్నాన్ని కాంగ్రెస్‌నేతలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులపై ఇప్పటి వరకు కాంగ్రెస్ నేతలు 164 కేసులు వేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై 20 రోజుల వ్యవధిలోనే ఆరు కేసులు వేశారని ముఖ్యమంత్రి తెలిపారు. కోర్టులు చీవాట్లు పెట్టినా కాంగ్రెస్ నేతలకు బుద్ధిరావడం లేదని ఎద్దేవా చేశారు. జీవో 123ను జారీ చేస్తే దానిపై కేసు వేశారన్నారు. ఇక దాన్ని చట్టంగా రూపొందించి అసెంబ్లీలో ఆమోదించిన తరువాత కూడా కాంగ్రెస్‌నేతల వైఖరిలో మార్పురాలేదని మండిపడ్డారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఆమోదంతో చేసిన చట్టంపైన కేసు వేశారన్నారు. ప్రధాన ప్రతిపక్షం

మిగతా 6లో



రాష్ట్రపతిని కలిసిన గవర్నర్

- రాష్ట్ర రాజకీయాలు, తాజా పరిస్థితిపై వివరణ

న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధిః: తెలుగు ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ నూతనంగా ఎన్నికైనా రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ను కలిసారు. ఆయన తెలుగు రాష్ట్రాల్లో నెలకొన్న తాజా రాజకీయపరిస్థితులతో పాటు, రాష్ట్ర పరిస్థితులను రాష్ట్రపతికి వివరించారు. రాష్ట్రపతి అయిన తరువాత తొలిసారి కోవింద్ ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు నరసింహన్ తెలిపారు.

విద్యుత్ ఉద్యోగుల క్రమబద్ధీకరణపై హైకోర్టులో చుక్కెదురు

- కేసీఆర్ ప్రభుత్వం విడుదల చేసిన జీవోపై స్టే
- తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకూ ఆదేశాలు నిలపాలి
- ఆర్డర్ ఇచ్చిన తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు
- జీవో నిబంధనలకు విరుద్ధమని కోర్టును ఆశ్రయించిన పలువురు
- విచారణ జరిపిన హైకోర్టు





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన విద్యుత్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసింది. గత నెల 29న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న సుమారు 20వేల మందికిపైగా పొరుగు సేవల ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. అయితే, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నిబంధనలకు విరుద్ధంగా ఉందంటూ పలువురు హైకోర్టును ఆశ్రయించగా, దీనిపై విచారించిన న్యాయస్థానం నాలుగు వారాల్లోగా ఈ అంశంపై కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు ఈ ప్రక్రియను ముందుకు సాగనివ్వొద్దని స్పష్టంచేసింది. ట్రాన్స్‌కో, జెన్‌కో తదితర విద్యుత్ సంస్థల్లో ఏళ్ల తరబడి తక్కువ జీతానికి పనిచేస్తోన్న పొరుగు సేవల ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అయితే, ప్రభుత్వం తీసుకున్న ఈ క్రమబద్ధీకరణ నిర్ణయం రాజ్యాంగ బద్ధంగా లేదని పలువురు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఇటీవలి కాలంలో తెలంగాణ ప్రభుత్వం పలు విభాగాల్లో ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. గతంలో తానిచ్చిన హామీలను అమలు చేసే దిశగా నిరుద్యోగులకు శాశ్వత ఉద్యోగాలను కల్పిస్తుంటే, విపక్షాలు కోర్టుకు వెళుతూ అడ్డుకుంటున్నాయని కేసీఆర్ ఆరోపిస్తున్నారు.

అంతే ఇంతే!



కరెక్టే సార్, తెలంగాణ రాష్ట్రం ఇచ్చి ఓడిపోయారు



పోలీసుల నిర్బంధకాండలో రేవంత్‌కు గాయాలు

- రాజేంద్రనగర్‌లో రేవంత్ రెడ్డి అరెస్ట్
- హార్టికల్చర్ యూనివర్సిటీ క్యాంపస్ లో ఉద్రిక్తత
- నేడు టీఎన్ఎస్ఎఫ్ నిరసనకు పిలుపు
- అమ్మాయిల హాస్టల్‌లోకి మంగళవారం రాత్రి ప్రవేశించిన పోలీసులు
- తీవ్ర వాగ్వాదం, రభస

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః అర్ధరాత్రి పోలీసుల దాడికి గురైన హార్టీకల్చర్ విద్యార్థులను పరామర్శించడానికి వెళ్లిన టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, టీడీఎల్పీ నేత ఎ.రేవంత్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. వందలాది విద్యార్థుల మధ్యన రోడ్డుపై బైఠాయించిన రేవంత్ రెడ్డిని పోలీసులు బలవంతంగా ఎత్తుకెళ్లి పోలీసు వాహనంలో ఎక్కించే క్రమంలో రేవంత్ కు స్వల్ప గాయాలు తగిలాయి. విద్యార్థులకు మద్దతు ప్రకటిస్తూ రోడ్డుపై బైటాయించిన రేవంత్‌రెడ్డితో పాటు టీఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డిని బలవంతంగా పోలీసులు ఆరెస్టు చేసి వ్యాన్‌లో తోసేశారు. ఈ సంఘటనతో రాజేంద్రనగర్ లోని కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టీకల్చర్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. హార్టీకల్చర్ శాఖలో ఉద్యోగనియామకాలను

మిగతా 6లో



బెల్ట్ తీస్తాం

- మద్యం బెల్ట్ షాపులను తొలగించండి
- చట్టాన్ని ఉల్లంఘిస్తే లైసెన్సులు రద్దు
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం బెల్ట్ షాపులను పూర్తిగా తొలగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. చట్ట ఉల్లంఘనలకు పాల్పడితే వారి లైసెన్స్‌లు రద్దుచేయాలని ఆయన అధికారులకు తేల్చిచెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయటంతోపాటు అధిక ధరలకు ఇసుక విక్రయించేవారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తన నివాసం నుంచి జిల్లా కలెక్టర్లు, ఆయా శాఖల అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో తొలగించిన బెల్ట్ షాపులు, నమోదుచేసిన కేసులకు సంబంధించిన వివరాలను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ఇసుక రవాణాపై చెక్ పోస్ట్ ల వద్ద నిఘా పెంచాలని, పొరుగు రాష్ట్రాలకు ఇసుక తరలిపోకుండా అడ్డుకట్ట వేయాలని సూచించారు. కొత్త రీచ్‌లు తెరవడం ద్వారా ఇసుక అందుబాటును పెంచాలన్నారు. ప్రతినెలా జిల్లాస్థాయి కమిటీలు ఇసుక ధరలను సమీక్షించి మైనింగ్ కార్యదర్శికి నివేదికలు అందచేయాలని సూచించారు. ఇసుక, మద్యం, భూ సంబంధమైన వ్యవహారాలపై అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలన్నారు.

జవాబుదారీతనంతోనే గౌరవం: ప్రజలకు జవాబుదారీగా ఉంటేనే పాలకులు, అధికార యంత్రాంగం గౌరవం పెరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలు, పాలనా యంత్రాంగం మధ్య సత్సంబంధాలు ఉండేందుకు రియల్ టైమ్ గవర్నెన్స్ దోహదపడుతుందన్నారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి సమాచారం తెప్పించుకుంటూ త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

ఆ వదంతులను నమ్మవద్దు : రాజకీయ లబ్ధి కోసం కొంద్రు వ్యాపింపజేస్తోన్న వదంతులను నమ్మవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. బాగా పనిచేయాలని, జవాబుదారీగా ఉండాలని చెబితే ఉద్యోగులను తొలగిస్తున్నట్లుగా దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్ జవహర్ , ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ లక్ష్మీ నరసింహం, వెంకటేశ్వర రావు, మైన్స్ అండ్ జియాలజీ డైరక్టర్ శ్రీధర్, రియల్ గవర్నెన్స్ మేనేజింగ్ డైరక్టర్ బాబు, వివిధ జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వ్యతిరేక ఓటు ఎటు?




- వైసీపీకా లేక జనసేనకా...లేక కాంగ్రెస్ ఇతర పక్షాలకా?
- ప్రభుత్వంపై పలు కుంభకోణాల ఆరోపణలు
- ఇవి ప్రభుత్వానికి వ్యతిరేక ఓటుగా మారుతాయా?
- ప్రధాన ప్రతిపక్షంగా జనంలోకి దూసుకెళతున్న వైసీపీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీడీపీ మూడేళ్ల పాలనలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు శాతం ఎంతా...? ఒకవేళ ఈ వ్యతిరేక ఓటు శాతం పెరిగితే ఆ ఓటు ఏ పార్టీ ఖాతాలో చేరుతుంది...? ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకా లేక జనసేన పార్టీకా వివిధ ప్రజా సమస్యలపై దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీకా అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో సాగుతున్న చర్చ. సాధారణ ఎన్నికలకు మరో రెండేళ్ల సమయం ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎన్నికల వేడి ఇప్పుడే మొదలైంది. ఈ నేపథ్యంలో టీడీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక ఓటు ఎటు అన్న చర్చ ఇప్పుడే మొదలవుతోంది. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు తమ తమ వ్యూహాల్లో మునిగితేలుతున్నాయి. ఈ తరుణంలో ప్రజావ్యతిరేక ఓటు ఉంటే వాటిని ఎలా చీల్చాలి అన్న దానిలో అధికార టీడీపీ కూడా ప్రతి వ్యూహాలను రచిస్తోంది. ఎన్ని చేసినా ఏపీకి ప్రత్యేక హోదా, కాపు రిజర్వేషన్ల అంశం ముమ్ముందు ఏపీ సర్కార్‌కు పెద్ద తలనొప్పిగా మారే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే మంత్రులపై వస్తున్న భూఆక్రమణలు, తగాదాల ఆరోపణలు, టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యేలపై వస్తున్న అక్రమదందా ఆరోపణలు వెరసీ అధికార పార్టీకి ప్రజా వ్యతిరేక ఓటు పెరిగే అవకాశాలు లేకపోలేదని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రజా వ్యతిరేక ఓటును తనవైపు ముల్చుకొని అధికారంలో పాగా వేయాలని ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ఈ ప్రజావ్యతిరేకతను తన ఖాతాలో చేర్చుకొనేందుకు సరైన వ్యూహాలతో ముందుకెళ్లేందుకు వీలుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌ను దిగుమతి కూడా చేసుకొంది. ప్రశ్నించేందుకు నేనువస్తున్నానంటూ ఇప్పటికే పూర్తిస్థాయి రాజకీయాలలో వచ్చే విషయంలో జనసేనాని పవన్ కళ్యాణ్ పూర్తి స్పష్టత ఇచ్చారు. ఇక వచ్చే సాధారణ ఎన్నికలతోనైనా సరే చట్టసభల్లో కాలుమోపాలని హస్తం పార్టీ కసరత్తు చేస్తోంది. మరోవైపు వామపక్షాలు ప్రజాపోరాటాలతో ముందుకెళ్లి కొత్త రాజకీయ వేదిక ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో తిరిగి పుంజుకోవాలని పావులు కదుపుతున్నాయి. ఈ తరుణంలో టీడీపీ సర్కార్‌పై ఉత్పన్నమయ్యే ప్రజా వ్యతిరేక ఓటు ఎవరి ఖాతాలో చేరుతుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

ఆ ఓటు ఎవరి ఖాతాలో చేరుతుంది....?

గత సాధారణ ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ మధ్యే హోరాహోరి పోరు సాగింది. ఈ ఎన్నికల్లో కేవలం ఐదులక్షల పై చిలుకు ఓట్ల తేడాతో రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చింది. ఈ ఐదులక్షల ఓట్ల తేడాతో వైసీపీ ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చింది. కానీ టీడీపీ సర్కార్‌పై ఈ మూడేళ్లలో ప్రజావ్యతిరేక ఓటు పెరగడానికి అవకాశాలు లేకపోలేదని రాజకీయ వర్గాల వాదన. రాష్ట్ర మంత్రులపై వచ్చిన భూ దందా ఆరోపణలు, టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలపై పలు సందర్భాలలో అవినీతి ఆరోపణలు వచ్చాయి. అధికార్లపై అధికార టీడీపీ నేతలు దౌర్జన్యాలకు దిగుతున్నట్లు మీడియాలో కథనాలు వచ్చాయి. పలు చోట్ల తెలుగు తమ్ముళ్ల మధ్య గ్రూపు తగాదాలు పెట్రేగిపో యాయి. ఈ నేపథ్యంలో పార్టీలో తలెత్తుతున్న వివాదాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి రోజురోజుకు భారంగా మారాడమే కాకుండా సొంత కేబినేట్ సహచరులపై వచ్చే అవినీతి ఆరోపణలు కూడా ఆయనకు పెద్ద తలనొప్పిగా మారుతున్నాయి. దీంతో ప్రజావ్యతిరేక ఓటు పెరిగే అవకాశాలు లేకపోలేదని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ ప్రజా వ్యతిరేక ఓటును తనకు అనుకూలంగా మల్చుకొని ఐదులక్షల ఓట్ల తేడాను అధిగమించి అధికారంలోకి కూర్చోవాలని వైసీపీ ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ప్రజావ్యతిరేక ఓటు పెరిగితే అది ఎవరి ఖాతాలోకి వెళ్తుందన్నది ప్రస్తుతం చర్చాంశనీయంగా మారింది. రాష్ట్రంలో ఏకైక ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మొన్నటి వరకు తిరుగులేకుండా ఉండేది. కానీ జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయాలలో తెరపైకి రావడం, పలు ప్రజా సమస్యలపై పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు తమ ప్రభావాన్ని చూపుతుండటంతో ఈ ప్రజా వ్యతిరేక ఓటు ఎవరి ఖాతాలో చేరుతుందన్న ప్రధానంగా చర్చాంశనీయంగా మారింది. ఈ చర్చలోకి వెళ్లితే ప్రతిపక్ష పార్టీలలో ఏ పార్టీకి ఏ మేర ఈ అవకాశాలున్నాయన్నది ప్రధానంగా చెప్పుకోవచ్చు. అసెంబ్లీలో తగిన సంఖ్యాబలం కలిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కొంత మెరుగైన అవకాశాలున్నాయి. అయితే బీజేపీకి దోస్తీకి యత్నిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో కేంద్రంపై కొంత మెతక వైఖరిని అవలంభిస్తోంది. తొలి నాళ్లలో ఏపీకి ప్రత్యేక హోదాతోపాటు ఏపి రాజదాని భూముల వ్యవహారం, రాష్ట్రంలోని ప్రాంతాల వారీగా సమస్యలు, ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇలా అన్నింటిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతమైన పోరాటాలు చేసింది. ఈ పోరాటాలు ఎన్ని చేసినా వచ్చే ఎన్నికలలో ఏపీకి ప్రత్యేక హోదా అంశం సెంటిమెంటుగా మారే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో ఏపీకి ప్రత్యేక హోదా అమలు చేయాల్సింది కేంద్రంలోని బీజేపీ సర్కార్. కానీ ఏపీకి ప్రత్యేక హోదాపై గతంలో మాధిరి స్పీడు పెంచని వైసీపీ ఈ విషయంలో కేంద్రంపై కూడా పెద్దగా విమర్శలు చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంది. ఇదే వచ్చే ఎన్నికల్లో వైసీపీకి కొంత మైనస్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కూటమికి జై కొట్టిన జనసేనాని పవన్ కళ్యాణ్ తాజాగా కేంద్ర, రాష్ట్రాలపై పలుమార్లు విమర్శలు చేశారు. అంతేకాకుండా ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో కేంద్రంపై విరుచుకుపడుతున్నారు. ఉద్దానం కిడ్నీ సమస్యపై సుధీర్ఘ పోరాటం ప్రారంభించారు. ఇటీవల ఉద్దానం కిడ్నీ సమస్యలపై ఏపీ సర్కార్‌తో కూడా ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబుతో ఈ విషయంలో పవన్ కళ్యాణ్ భేటీ కావడంతో సమీప భవిష్యత్‌లో టీడీపీ వైపు జనసేనాని మొగ్గుచూపే అవకాశముందా అన్నది చర్చాంశనీయంగా మారింది. ఉద్దానం కిడ్నీ సమస్య, ఏపీకి ప్రత్యేక హోదా, రాజధాని రైతుల సమస్యలపై పోరాటం చేసిన పవన్ కళ్యాణ్‌కు కూడా జనంలో ఆదరణ పెరుగుదలకు ఉపయోగపడుతుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. మరీ ముఖ్యంగా ఏపీకి ప్రత్యేక హోదా అంశం పవన్ కళ్యాణ్‌కు బాగా కలిసొస్తుంది అన్నది కూడా రాకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీకి ప్రత్యేక హోదా అంశం వైసీపీ మైనస్‌గా మారితే అది జనసేన పార్టీకి ప్లస్‌గా మారే అవకాశాలున్నాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ముమ్ముందు టీడీపీకి బీజేపీ గుడ్‌బై చెబితే పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని అధికార పార్టీ వైపు మొగ్గుచూపుతారా అన్నది కూడా చర్చ ఉంది. ఇదే జరిగితే ప్రజా వ్యతిరేక ఓటును చీల్చి ఛాన్స్ జనసేనాని చేతిలో ఉంటుంది. టీడీపీ, జనసేన, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వేర్వురుగా పోటీలో దిగితే మాత్రం ప్రజా వ్యతిరేక ఓటు భారీగా చీలే అవకాశముంది. అలా కాకుండా కూటములు కడితే మాత్రం ప్రజావ్యతిరేక ఓటు చీలక శాతం తక్కువగా ఉంటుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు తొలినుంచి ఏపీకి ప్రత్యేక హోదాతోపాటు రాష్ట్రవిభజన హామీల అమలు, టీడీపీ సర్కార్ నిర్ణయాలపై ఎలాంటి జంకులేకుండా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలపై ఏపీ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తోంది. పార్టీ నుంచి నేతల వలస ఆ పార్టీకి మైనస్‌గా మారినా ఈ పోరాటాలు వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి ప్లస్‌గా మారే అవకాశాలు లేకపోలేదు.

అల్లు శిరీష్‌కు రిప్లై ఇచ్చిన చంద్రబాబు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ ట్వీట్‌కు బదులిచ్చారు. రెండు రోజుల క్రితం చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ భేటీ అయి న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పవన్‌ను ప్రశంసిస్తూ చంద్రబాబు ట్వీట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ సమస్య పరిష్కారానికి పవన్ చొరవ తీసుకోవడం అభినందనీయమని అన్నారు. దీనికి అల్లు శిరీష్ స్పందిస్తూ నాయకులు రాజకీయాలకు అతీతంగా ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయడం చూస్తుంటే సంతోషంగా ఉంది. మొదటి ప్రాధాన్యం దేశానికే అని ట్వీట్ చేశారు. శిరీష్ ట్వీట్‌కు చంద్రబాబు తాజాగా ప్రతిస్పందించారు. నీ అభినందనీయమైన మాటలకు ధన్యవాదాలు అల్లు శిరీష్. ప్రజలకు తొలి ప్రాధాన్యం అనేది మా సూత్రమని ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయడాన్ని కొనసాగిస్తామని ట్వీట్ చేశారు.

నేడు నంద్యాలకు జగన్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టను న్నారు. గురువారంనాడు ఆయన నంద్యాలకు చేరుకొని ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో ఇదే ఆయన తొలిసారిగా పాల్గొంటున్నారు. నంద్యాలలోని ఎస్పీజీ గ్రౌండ్స్‌లో జరిగే వైసీపీ బహిరంగ సభలో వై.ఎస్.జగన్ పాల్గొంటారు. జగన్ పర్యటన వివరాలను పార్టీ సీనియర్‌నేత బొత్స సత్యనారాయణ వెల్లడించారు. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి ఈ నెల 4న నామినేషన్ దాఖలు చేస్తారని ఆయన పేర్కొన్నారు. జగన్ సమక్షంలో శిల్పా చక్రపాణిరెడ్డి పార్టీలో చేరతారని చెప్పారు. శిల్పా చక్రపాణిరెడ్డికి ఏ పదవి ఆశ చూపలేదని అన్నారు. మూడేళ్లుగా చంద్రబాబుకు నంద్యాల గుర్తులేదా, ఉప ఎన్నిక సందర్భంగానే ఆయనకు నంద్యాల గుర్తుకొచ్చిందా అని బొత్స ప్రశ్నించారు. నంద్యాలకు, మైనార్టీలకు తాము ఏం చేస్తామో వైఎస్ జగన్ చెప్తారని, తాము చేసేదే చెప్తామని, చెప్పిందే చేసి చూస్తామన్నారు. చంద్రబాబులాగా నేతలకు గాలం వేయమని బొత్స సత్యానారాయణ అన్నారు.

టీఆర్ఎస్ పాలనలో అవినీతి పెరిగిపోయింది : చాడా వెంకటరెడ్డి



సిద్దిపేట, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా రాజ్యమేలుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకటరెడ్డి ఆరోపించారు. బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ లాంగ్ మార్చ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో భూ స్కామ్‌లు, డ్రగ్స్, ఇసుక మాఫియా రాజ్యమేలుతోందని ఆరోపించారు. డ్రగ్స్ కేసులో బడా వ్యాపారులు, రాజకీయ పెద్దలను వదిలేశారని ఆయన అన్నారు. ఒక వర్గాన్ని టార్గెట్ చేసి, రాజకీయ నేతలను తప్పించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి ఏరులై పారుతోందన్నారు. అధికార పార్టీ నేతల అక్రమాలకు అడ్డూ, అదుపు లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో జరిగిన భూ మాఫియాపై సీబీఐ విచారణ జరిపించాలని చాడా వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.

నేడు నేరెళ్ల బాధితులను పరామర్శించనున్న బీజేపీ నేతలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కోర్టు ఆదేశాల మేరకు జైలు నుంచి విడుదలైన నేరెళ్ల బాధితులను భారతీయ జనతా పార్టీ జాతీయ నేతలు నేడు పరామర్శించనున్నారు. ఈమేరకు బుధవారం పార్టీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. వేములవాడలో ఉదయం 9గంటలకు నేరెళ్ల బాధితులను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు పరామర్శించనున్నారు. అనంతరం 11గంటలకు జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. ఆగస్టు 4న నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం గడ్‌కోల్ గ్రామంలో బీజేపీ నిర్వహించనున్న రైతు పంచాయతీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

ఇసుక కాంట్రాక్టర్లే ముఖ్యమా? మనుషుల ప్రాణాలు కాదా??



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : నేరెళ్ల ఘటనపై ముఖ్యమంత్రి కేసీఆర్ సైలెంట్ గా ఉండటాన్ని కాంగ్రెస్ సీనియర్ వి.హన్మంతరావు ఖండించారు. హైదరాబాద్‌లో కూర్చొని స్టేట్‌మెంట్లు ఇవ్వకుండా, బాధితులను కలుసుకుని అసలేం జరిగిందో తెలుసుకోవాలన్నారు. ఇసుక మాఫీయా మాయలో పడి అమాయకులపై ప్రభుత్వం కక్షగట్టిందని వీహెచ్ ఆరోపించారు. ఇసుక కాంట్రాక్టర్లే ముఖ్యమా? మనుషుల ప్రాణాలు కాదా? అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ మేనా? హైదరాబాద్‌లో కుర్చునొ స్టేట్‌మెంట్లిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రం లో బడుగు, బలహీనవర్గాలను అణగదొక్కుతున్నారని విరుచుకుపడ్డారు. దేశం లో ప్రతిపక్ష పార్టీలు లేకుండా చేయాలని బీజేపీ కుట్ర పన్నుతోందని వి. హను మంతరావు విమర్శించారు. అందుకే కేసులు ఉసిగొల్పి డబ్బు ఆశ చూపి అన్ని పార్టీల వారిని బీజేపీలో చేర్చుకుంటున్నారని ఆయన అన్నారు. దేశంలోని సెక్యులర్ పార్టీలన్ని ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని, నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రతిపక్షాలను ఏ విధంగా వేధిస్తోందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. నిన్నటి వరకు ప్రధానిని తిట్టిపోసిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ రోజు మోదీని ఆకాశానికి ఎత్తుతున్నారని ఎద్దేవా చేశారు. దీని వెనుక మతలబేంటో? ఇక రాష్ట్రం విషయానికి వస్తే టీఆర్ఎస్ ప్రభుత్వం మాటలు ఎక్కువ చేతలు తక్కువ అన్న చందంలా మారిందని ఆయన అన్నారు. తెలంగాణలో దళిత, బలహీన వర్గాలను టీఆర్ఎస్ సర్కార్ అణిచివేయాలని చూస్తోందన్నారు.

త్రివర్ణ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యకు ఏపీ పీసీసీ నివాళి

విజయవాడ, మేజర్‌న్యూస్: జాతీయ పతాక రూపశిల్పి పింగళివెంకయ్య 141 వ జయంతి ఏపీ సీసీ నిర్వహించింది. బుధవారంనాడు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పింగళి వెంకయ్యకు పీసీసీ నేతలు నివాళ్లుర్పించారు. ఏపీ పీసీసీ ప్రధాన కార్యదర్శి మీసాల రాజేశ్వరరావు, అధికార ప్రతి నిధి, వి.గురునాధం పింగళివెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వైసీపీ ఫిర్యాదుపై స్పందించిన ఈసీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కర్నూలు జిల్లా నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక సందర్భంగా అధికార టీడీపీ ప్రలోభాలపై ఎన్నికల సంఘం స్పందించింది. టీడీపీ అధికార దుర్వినియోగంపై వైసీపీ ప్రధాన కార్యదర్శి శివకుమార్ చేసిన ఫిర్యాదుపై ఎన్నికల అధికారి భన్వర్‌లాల్ స్పందించారు. విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కర్నూలు కలెక్టర్‌ను ఆదేశించారు. నంద్యాలలో ఓటర్లను టీడీపీ నేతలు ప్రలోభాలకు గురి చేస్తున్నారని భన్వర్‌లాల్‌కు అంతకుముందు శివకుమార్ ఫిర్యాదు చేశారు.

పాతరోజులు మళ్లీ రావాలి



మంత్రులు ఈటెల, జూపల్లి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: లక్ష్యాస్ నెచురల్ ఫుడ్స్ స్టోర్‌ను మంత్రులు ఈటెల రాజేందర్, జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఈటెల మాట్లాడుతూ.. పూర్వ కాలం లో ఎటువంటి కెమికల్స్ వాడకుండ స్వచ్ఛమైన ఆహార పు ధాన్యాల్ని వాడే విధానం ఉన్న ఎక్కువ దిగుబడి, తక్కువ సమయం లో పంట దిగుబడి రావలని ఇప్పటి రైతులు అనేకరకాల మందులు వాడటం వల్ల ఒక రకమైన జీవన విధ్వంసం జరిగిందని మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. పెంటకుప్పలు, వానపాములు, ఆవు మూత్రం తో అప్పటి వ్యవసాయం ఇప్పుడు మచ్చుకైనా కానరాకపోవటం దురదృష్టకరమన్నారు. మట్టి కుండల్లో వంటలు వండే కాలం నుండి ఫాస్ట్ షేడ్ కు అలవాటైన ఈతరం వారికి తిరిగి స్వచ్ఛమైన , అరోగ్య కరమైన బియ్యం, పప్పు దినుసుల్ని అందించే ప్రయత్నం చేయటం ఒక రకంగా సవాలేనని, ఇటువంటి సవాలు స్వీకరించి అమెరికా, భారదేశంలో పరిశోధనలు చేస్తూ సొంతంగా ఆర్గానిక్ వ్యవసాయం చేస్తూ రైతులకు మేలైన వ్యవసాయ పద్ధతులు వివరించడం నిజంగా అభినందనీయమని ఈటెల కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన కోసం యువకులు తమవంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. లక్ష్యాస్ వ్యవస్థాపకుడు సతీష్ కనపర్తి కృషిని అభినందించారు.

ఇకపై ఆన్‌లైన్ విధానంలోనే

నవజాత శిశువుల దత్తత

- త్వరలో సంబంధిత ఫైలుపై సీఎం ఆమోదం
- అన్ని జిల్లాల్లోనూ చైల్డ్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తాం
- అవినీతి ఆక్రమాలకు చెక్ పెడతాం
- సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి

తుమ్మల నాగేశ్వర రావు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో చైల్డ్ కేర్ సెంటర్స్ అన్ని కొత్త జిల్లాల్లోనూ ఏర్పాటు చేస్తున్నామని, సంబంధిత ఫైలు ఇప్పటికే సీఎం ఆమోదం కోసం వెళ్లిందని, త్వరలోనే వీటిని ఏర్పాటు చేయనున్నట్టు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. నవజాత శిశువుల దత్తత విషయంలో ప్రైవేటు చైల్డ్ కేర్ సెంటర్స్ పెద్దయెత్తున అక్రమాలకు పాల్పడుతున్నాయని, వారి దత్తత విషయంలో కూడా ఆన్ లైన్ విధానం ద్వారానే జరిగేలా చూడాలని సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ అడ్వయిజర్ కమిటీ (కారా) ఛైర్మన్ రాంచందర్ రెడ్డి మంత్రి తుమ్మలను కోరారు. బుధవారం సచివాలయంలో ఆయన మంత్రితో భేటి అయ్యారు. ఈ మర్యాదపూర్వక భేటి పలు అంశాలను మంత్రి దష్టికి తీసుకొచ్చారు కారా ఛైర్మన్. రాష్ట్రంలో నవజాత శిశువు దత్తత విషయంలో ఆన్ లైన్ ద్వారా జరుగుతున్నాయని, ఈ పద్దతిలో దాదాపు 20 వేల అప్లికేషన్ పెండింగ్ లో ఉన్న విషయాన్ని తుమ్మల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి వెంటనే ఈ విషయంపై ఆరా తీశారు. అలాగే పిల్లల దత్తత విషయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అగ్రస్థానంలో ఉన్న విషయాన్ని వివరించారు మంత్రి. ఆన్ లైన్ అప్లికేషన్ విధానంలో ఎదురవుతున్న ఇబ్బందులను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని మంత్రి పేర్కొన్నారు. నవ జాత శిశువుల దత్తత విషయంలో సబ్ రిజిష్టార్లు, రిజిష్టార్ల నుంచి ఎదురౌతున్న ఇబ్బందులను కూడా మంత్రి దృష్టికి తీసుకరాగా.. దీనిపై కూడా మంత్రి స్పందించారు. వారి నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు. ప్రస్తుతం సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ అడ్వయిజరీ కమిటీ తరహాలోనే స్టేట్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీని (సారా) ఏర్పాటు చేస్తామన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. దీన్ని వెంటనే ఏర్పాటు చేయడమే గాకుండా ఇందులో పనిజేసేందుకు టాస్క్ ఫోర్సు ను కూడా నియమించి... చిన్న పిల్లల దత్తత విషయంలో తనిఖీలు నిర్వహించి ఎటువంటి అక్రమాలకు తావులేకుండా చేస్తామన్నారు మంత్రి. ఇక కేరళ రాష్ట్రంలో ఎవరైనా తల్లిదండ్రులు తమ నవజాత శిశువులను వద్దనుకుంటే అక్కడ సర్కారు ప్రత్యేక పద్ధతి అవలంబిస్తున్నారు. మన దగ్గర చాలామటుకు చిన్న పిల్లలను వదలించుకునే ఉద్దేశంతో వారిని కంప పొదల్లోనూ, నిర్మానుష్య ప్రదేశాల్లోనూ వదేలేస్తున్నారు. కొన్ని సార్లు ఆ నవజాత శిశువులు కుక్కల, పందుల పాలవుతున్నాయి. వాటిని ఆరికట్టేందుకు కేరళ తరహాలో ఇక్కడ కూడా అటువంటి పద్ధతి ఏర్పాటు చేసే అంశాన్ని అధ్యయనం చేయాల్సిందిగా మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే శిశు సంక్షేమానికి సంబంధించి కేంద్ర పథకాలు ఇంకా ఏమేమీ ఉన్నాయి.? వాటి ద్వారా వచ్చే నిధులేంటి? ఇంకా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏవైనా ప్రతిపాధనలను పంపాల్సి ఉందా అనే విషయాలపై త్వరలోనే ఆశాఖ సెక్రటరీ జగదీశ్వర్, డైరెక్టర్ విజయేంద్రతో సమావేశమై... సలహాలు సూచనలను ఇవ్వాలని కారా ఛైర్మన్ ను కోరారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

పొగాకు వాడకానికి దూరంగా ఉండండి

- నకిరేకల్‌లో ఉచిత కేన్సర్ నిర్ధారణ శిబిరం
- నియోజకవర్గంలో అభివృద్ధి వేగవంతం
- సబ్సిడీ రుణాల చెక్కులు పంపిణీ
- ఏపీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : పొగాకు, బీడీ, పాన్ వల్ల క్యాన్సర్ వస్తుందని ప్రజలు వాటికి దూరంగా ఉండాలని ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు పిలుపునిచ్చారు. డాక్టర్ కోడెల సత్యనారాయణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నకరీకల్లు లో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రొమ్ము ప్రదేశం లో గడ్డలు రావడం, పుట్టుమచ్చ, పులిపిరి కాయల్లో మార్పులు రావడం, వీడని దగ్గు, అజీర్ణం, తదితర లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్ ను సంప్రదించాలని పిలుపునిచ్చారు. పరీక్షలు నిర్వహించి వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటే బసవతారకం ఇండో– అమెరికన్ కాన్సర్ ఆసుపత్రిలో వైద్యం అందిస్తారన్నారు. ఈ శిబిరం లో పరీక్షలు చేయించుకునేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ తో పాటు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మూడేళ్లలో అనూహ్యమైన అభివృద్ధి...

సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గాల్లో గత 60సంవత్సరాల్లో ఎప్పుడూ జరగని అభివృద్ధి ఈ మూడు సంవత్సరాల్లో చేసుకున్నామని ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. బుధవారం సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. గ్రామం కొత్తగా 30లక్షల రూపాయలతో వేసిన సీసీ రోడ్లు ప్రారంభించడంతో పాటు నిర్మించవలసిన సీసీ రోడ్లు, 37ప్రభుత్వ గృహాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మొత్తం 140మంది లబ్ధిదారులకు వివిధ కార్పొరేషన్ల ద్వారా 2కోట్ల 40లక్షల రూపాయల సబ్సిడీ రుణాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సంక్షేమ, అభివృద్ధి పథకాల్లో ఎక్కడ లోటు లేకుండా చేస్తుందన్నారు. మిగులు విద్యుత్,రాజధాని నిర్మాణం, పోలవరం, పింఛన్లు, సబ్సిడీ రుణాలు, గ్యాస్, రేషన్, శ్మశానవాటికలు, పంటకుంటలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. రాజుపాలెం మండలంలో ప్రభుత్వం 550ఇళ్లు మంజూరు చేసిందని ఇంకా కావలసిన వారు దరఖాస్తులు చేసుకోవాలని పిలుపునిచ్చారు. మనం కట్టుకున్న మరుగుదొడ్ల నిర్మాణం వల్ల మహిళల ఆత్మగౌరవం పెరుగుతుందన్నారు.

మరుగుదొడ్లతో ఆరోగ్యమైన సమాజరం...

మరుగుదొడ్ల నిర్మాణం వల్ల ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ పాఠశాలల నిర్మాణానికి 7లక్షలు ఇస్తుందని చాలకపోతే 50వేలు తాను ఇస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ఎక్కడైనా శిధిలావస్థకు వస్తే వెంటనే దరఖాస్తు చేసుకోని నూతన నిర్మాణాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రైవేటు పాఠశాలల కన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నతమైన విద్య అందుతుందని ప్రతి ఒక్కరూ వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల అధ్యాపకులు ప్రైవేటు పాఠశాలకు సవాల్ గా మారాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజలు, నాయకుల భాగస్వామ్యంతో అంగన్వాడీ లు అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. మనం అభివృద్ధి చేసుకున్న స్మశానవాటికలు చూసి ప్రపంచం మొత్తం మెచ్చుకుంటుందన్నారు. రెండు నియోజకవర్గాల పరిధిలోని అటవీ, ప్రభుత్వ భూముల్లో ఉన్న నీటి కుంటలు అభివృద్ధి చేసుకోవడం వల్ల పసువుల నీటికి ఉపయోగపడుతుందన్నారు. వర్షపాతం తక్కువగా ఉండడం వల్ల పడిన నీటిని వడిసి పట్టుకునే విధంగా ఇంకుడు, పంటకుంటలు ద్వారా భూగర్భజలాలు అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం సబ్సిడీ పై ఇస్తున్న గేదెలను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. పసువుల పెంపకం ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందని మహిళలు పశుసంపద అభివృద్ధి చేయాలని సూచించారు. వివిధ కార్పిరేషన్ల ద్వారా ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ రుణాలను లబ్ధిదారులు ఉపయోగించుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. రుణాలు తీసుకున్న లబ్ధిదారులు సకాలంలో రుణాలు చెల్లిస్తే మరింత మందికి చేయూత నివ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. స్త్రీ శక్తి భవనాలను మహిళలు సద్వినియోగం చేసుకుని అందులో ఇచ్చే ట్రైనింగ్ ద్వారా స్వయం అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ సందర్భంగా వినాయక చవితి వస్తున్న నేపథ్యంలో ప్రజలు కాలుష్య రహిత మట్టి విగ్రహాలను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. అనంతరం అంగన్‌వాడీలకు వంట సామాను పంపిణీ చేసి చిన్నారులకు తట్టు– రుబెల్లా టీకాలను చిన్నారులకు వేశారు.సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గాల్లో గత 60సంవత్సరాల్లో ఎప్పుడూ జరగని అభివృద్ధి ఈ మూడు సంవత్సరాల్లో చేసుకున్నామని ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు.

ఫారం-సి
సెక్షన్ 11లోని 10ఎ క్రింద మినహాయింపు ఇవ్వబడినది.
(రూల్ 6/12)
తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూసే) శాఖ

నెం.రెవెన్యూ - బి10ఎల్ఎ/78/2017-బి సెక్షన్ తేది: 31/07/2017
గెజిట్ నెం. 54 తేది: 01/08/2017

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా తెలంగాణ ప్రభుత్వం / కలెక్టర్ వారు ప్రజా ప్రయోజనార్థం సాగునీటి పథకం క్రింద పాలమూరు - రంగారెడ్డి క్రింద ఉదండాపూర్ బాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం కొరకు మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ డివిజన్, జడ్చర్ల మండలంలోని కిష్టారం గ్రామం వద్ద మొత్తం 110-22 ఎకరాల భూమిని అవసరమని భావించడమైనది.

కావున పైన తెలిపిన నోటిఫై చేయబడిన మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల మండలం, కిష్టారం గ్రామం వద్ద ఎక్కువ తక్కువగా 110-22 ఎకరాలు అనగా 44.604 హెక్టార్ల భూమిని గుర్తించి ఈ క్రింద తెలిపిన వివరములతో సేకరణకు ప్రతిపాదించడమైనది.

ఉదండాపూర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్

గ్రామం: కిష్టారం మండలం: జడ్చర్ల జిల్లా: మహబూబ్‌నగర్

క్ర. సం.	సర్వే నెం.	పైరేటెడ్ ముఖ్య రకం	భూమి రకం	సేకరణ క్రింద ప్రతిపాదిత విస్తీర్ణం (ఎకరాలు)	పట్టాదారు పేరు & చిరునామా	సరిహద్దులు: ఉ	ద	తూ	ప	చెట్లు: రకము	సంఖ్య	నిర్మాణాలు: రకము	క్రింది వివరము
1	19/16	పట్టా	మెట్ట	9-15	[illegible]	20, 24	[illegible] గ్రామ సరిహద్దు	18	27, 28	-	-	-	-
2	19/18/ee	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
3	19/4	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
4	19/4	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
5	19/5	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
6	19/6	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
7	19/13	పట్టా	మెట్ట		[illegible]					[illegible]	[illegible]	-	-
8	19/14	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
9	19/14/1	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
10	19/15	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
11	19/17	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
12	19/8/E	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
13	19/18/AA	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
14	19/18/AA1	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
15	19/18E	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
16	19/18/A	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
17	19/19/A	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
18	19/19	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
19	19/19/AA	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
20	19/19	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
21	19/20	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
22	20/A/A	పట్టా	మెట్ట	2-01	[illegible]	25	19	19, 21	25, 27	-	-	-	-
23	20/A/Aa	పట్టా	మెట్ట		[illegible]						2	-	-
24	20/A/E	పట్టా	మెట్ట		[illegible]						1	-	-
25	20/A/U	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
26	20/B	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
27	20/B	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
28	20/B	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
29	20/B	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
30	20/B/AA2	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
31	20/B/aa1	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
32	20/B/E	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
33	20/B/E1	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
34	20/B/E2	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
35	20/B/EE	పట్టా	మెట్ట		[illegible]					[illegible]	2	-	-
36	20/B/U	పట్టా	మెట్ట		[illegible]					[illegible]	1	-	-
37	20/C/A	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
38	20/C/A1	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
39	20/C/A	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
40	20/C/E	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
41	25/A	పట్టా	మెట్ట	7-19	[illegible]	24, 33	20, 27	20, 23	26		3, 8, 6, 2,2	-	-
42	25/C/E1	పట్టా	మెట్ట		[illegible]						4, 2	-	-
43	25/C/AA1	పట్టా	మెట్ట		[illegible]					-	-	-	-
44	25/B/A	పట్టా	మెట్ట		[illegible]					[illegible]	1, 1, 1, 1	-	-
45	25/B/Aa	పట్టా	మెట్ట		[illegible]					[illegible]	1, 1, 1, 1,	-	-
46	25/C/A	పట్టా	మెట్ట		[illegible]					[illegible]	1, 2, 3	-	-
47	26/A/1	పట్టా	మెట్ట	3-00	ఎం.విజయ సింహా భర్త మహేందర్ రెడ్డి	32	30	25	31	-	-	-	-
48	26/A/2	పట్టా	మెట్ట	1-10	పి.నరసింహ రెడ్డి తండ్రి పాపిరెడ్డి					[illegible]	20, 5, 3, 4	-	-
49	26/B a	పట్టా	మెట్ట	1-00	పి. ప్రభా వతి భర్త శ్రీనివాస్ రెడ్డి					వేప	2	-	-
50	26/B/1	పట్టా	మెట్ట	3-00	అమృత భర్త లోకేశ్ రెడ్డి					[illegible]	1, 3, 1, 2	-	-
51	26/B/2	పట్టా	మెట్ట	2-00	సత్యమ్మ తండ్రి పాపిరెడ్డి					[illegible]	1, 3, 2, 1, 5	-	-
52	26/B/3	పట్టా	మెట్ట	1-00	అనిత భర్త నరేందర్ రెడ్డి					-	-	-	-
53	27/A 1	పట్టా	మెట్ట	1-37	పెద్ద జంగయ్య తండ్రి ఆగమయ్య	26	28	19	30	-	-	-	-
54	27/A 1/1	పట్టా	మెట్ట	1-37	చిన్న జంగయ్య తండ్రి ఆగమయ్య					మామిడి, వేప	1, 3	-	-
55	27/A 1/2	పట్టా	మెట్ట	3-34.50	పారిజాత్ చంద్రయ్య					[illegible]	3, 4	-	-
					తండ్రి పెద్ద పోచయ్య								
56	27/A 1/1	పట్టా	మెట్ట	3-33.50	సింగిదాస్ లక్ష్మయ్య తండ్రి వెంకటయ్య					[illegible]	1, 3, 4	-	-
57	28/a/aa	పట్టా	మెట్ట	0-15	ఎస్. రాములమ్మ భర్త బాలయ్య	27, 30	[illegible]	19	29	-	-	-	-
58	28/a/e	పట్టా	మెట్ట	0-15	ఎస్. చంద్రయ్య తండ్రి పోచయ్య					-	-	-	-
59	28/a/u	పట్టా	మెట్ట	0-14	ఎస్. లక్ష్మయ్య తండ్రి పోచయ్య					-	-	-	-
60	28/a/ruu1	పట్టా	మెట్ట	0-33.5	దేవర్ల నీలమ్మ భర్త కృష్ణయ్య					-	-	-	-
61	28/a/ru	పట్టా	మెట్ట	0-20	[illegible]					-	-	-	-
62	28/a/lu	పట్టా	మెట్ట	0-20	గడ్డమీద కృష్ణయ్య తండ్రి నర్సయ్య					-	-	-	-
63	28/a/luu	పట్టా	మెట్ట	0-06.5	మందాల నర్సమ్మ తండ్రి నాగయ్య					-	-	-	-
64	28/b	పట్టా	మెట్ట	0-20	పేరింటి వెంకయ్య తండ్రి అప్పయ్య					-	-	-	-
65	28/b/1	పట్టా	మెట్ట	0-30	సింగిదాస్ మాసమ్మ భర్త లక్ష్మయ్య					మామిడి	2	-	-
66	28/b 1	పట్టా	మెట్ట	0-07	నర్సమ్మ భర్త కృష్ణయ్య					-	-	-	-
67	28/b/3	పట్టా	మెట్ట	0-15	సింగిదాస్ నర్సమ్మ భర్త బలరామ్					-	-	-	-
68	28/b/4	పట్టా	మెట్ట	0-14	ఎస్. జంగయ్య తండ్రి వెంకయ్య					-	-	-	-
69	28/b/5	పట్టా	మెట్ట	0-15	ఎస్. బాల నాగమ్మ భర్త కృష్ణయ్య					-	-	-	-
70	28/b/8	పట్టా	మెట్ట	0-14	ఎస్. బాలయ్య తండ్రి రాములయ్య					-	-	-	-
71	28/b 1aa	పట్టా	మెట్ట	0-06	పి.సుదర్శన్ గౌడ్ తండ్రి అంజనేయులు గౌడ్					-	-	-	-
72	28/b 1a	పట్టా	మెట్ట	0-23	జి. రంగయ్య తండ్రి నారాయణ					-	-	-	-
73	28/b 10	పట్టా	మెట్ట	0-08	ఎస్. జంగయ్య తండ్రి వెంకయ్య					-	-	-	-
74	28/b 2	పట్టా	మెట్ట	0-14	ఎస్.మాసమ్మ భర్త లక్ష్మయ్య					-	-	-	-
75	28/b a	పట్టా	మెట్ట	0-07	ఎస్. వెంకటయ్య తండ్రి చిన్నయ్య					-	-	-	-
76	28/b/aa	పట్టా	మెట్ట	0-08	ఎస్. బాలయ్య తండ్రి చిన్నయ్య					-	-	-	-
77	28/c/a	పట్టా	మెట్ట	0-03	బొద్దు నరసింహులు తండ్రి బాలయ్య					-	-	-	-
78	28/c/a1	పట్టా	మెట్ట	0-03	బొద్దు జంగయ్య తండ్రి బాలయ్య					-	-	-	-
79	28/c/aa1	పట్టా	మెట్ట	0-05.5	జి. నాగమ్మ భర్త వెంకటయ్య					టేకు	1	-	-
80	28/c/aa2	పట్టా	మెట్ట	0-05.5	కె. యాదమ్మ భర్త నరసింహులు					టేకు	1	-	-
81	28/c/aa3	పట్టా	మెట్ట	0-05.5	నర్సమ్మ భర్త జంగయ్య					టేకు	1	-	-
82	28/c/aa4	పట్టా	మెట్ట	0-05.5	లక్ష్మీనర్సమ్మ తండ్రి నరసింహులు					టేకు	1	-	-
83	28/c/e	పట్టా	మెట్ట	1-05	ఎస్.చంద్రయ్య తండ్రి పోచయ్య					-	-	-	-
84	28/c 1	పట్టా	మెట్ట	0-05	ఎస్.లక్ష్మయ్య తండ్రి పోచయ్య					-	-	-	-
85	28/c 2	పట్టా	మెట్ట	0-04	బొద్దు దేవేందర్ తండ్రి రామయ్య					-	-	-	-
86	28/c 3	పట్టా	మెట్ట	0-04	బొద్దు నాగరాజు తండ్రి రామయ్య					-	-	-	-
87	28/c 4	పట్టా	మెట్ట	1-05	బలిజమ్మ భర్త					వేప	2	-	-
					శంకరయ్య								
88	28/c 5	పట్టా	మెట్ట	1-04	బాలరాజు తండ్రి కృష్ణయ్య					వేప	2	-	-
89	28/d/aa	పట్టా	మెట్ట	0-22	ఎస్. ధర్మేందర్ తండ్రి బాలయ్య					-	-	-	-
90	28/d/e	పట్టా	మెట్ట	1-04	ఎస్. సురేందర్ తండ్రి బాలయ్య					-	-	-	-
91	28/d/ee	పట్టా	మెట్ట	0-22	టేకూరి యాదమ్మ భర్త దశరథమ్					-	-	-	-
92	28/d/u	పట్టా	మెట్ట	0-21	ఎస్. అంతయ్య తండ్రి రామయ్య					-	-	-	-
93	28/d/uu	పట్టా	మెట్ట	0-24	హెచ్.హనుమయ్య తండ్రి సాయన్న					[illegible]	5, 4, 1	-	-
94	28/b/6	పట్టా	మెట్ట	1-10	కె. సుధాకర్ తండ్రి బుచ్చి లింగమ్					-	-	-	-
95	28/d/2	పట్టా	మెట్ట	0-21	ఎస్. శ్రవంతి తండ్రి రామస్వామి					-	-	-	-
96	28/b/2	పట్టా	మెట్ట	0-14	శ్రీస్థా ఫ్లోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధిగా డి. రామిరెడ్డి					-	-	-	-
97	29/a/5	పట్టా	మెట్ట		ఎస్. జంగయ్య తండ్రి చిన్నయ్య					-	-	-	-
98	29/aa	పట్టా	మెట్ట		ఎస్. ఎల్లమ్మ తండ్రి బాల చిన్నయ్య					-	-	-	-
99	29/a/luu	పట్టా	మెట్ట	18-05	ఎస్. మాసమ్మ భర్త లక్ష్మయ్య	26	[illegible]	28	31	వేప, మామిడి	2,2	-	-
100	29/b a	పట్టా	మెట్ట		ఎస్. వెంకటయ్య తండ్రి చిన్నయ్య					టేకు	2	-	-
101	29/b a	పట్టా	మెట్ట		ఎస్. బాలయ్య తండ్రి చిన్నయ్య					-	-	-	-
102	29/b/aa	పట్టా	మెట్ట		ఎస్. రాములమ్మ భర్త బాలయ్య					-	-	-	-
103	29/b/ee	పట్టా	మెట్ట		ఎస్. చంద్రమ్మ భర్త బాలచంద్రయ్య					-	-	-	-
104	29/b/a2	పట్టా	మెట్ట		ఎస్. బాలయ్య తండ్రి చంద్రయ్య					-	-	-	-
105	29/b/aa/1	పట్టా	మెట్ట		ఎస్. చంద్రయ్య తండ్రి పోచయ్య					-	-	-	-
106	29/b/e/1	పట్టా	మెట్ట		ఎస్. లక్ష్మయ్య తండ్రి పోచయ్య					-	-	-	-
107	29/b/ee/1	పట్టా	మెట్ట		హెచ్. లక్ష్మయ్య తండ్రి చెన్నయ్య					-	-	-	-
108	29/b/u1	పట్టా	మెట్ట		దేవర్ల నీలమ్మ భర్త కృష్ణయ్య					-	-	-	-
109	29/b/uu1	పట్టా	మెట్ట		గడ్డమీది కృష్ణయ్య తండ్రి నర్సయ్య					-	-	-	-
110	29/b/ru	పట్టా	మెట్ట		మద్దాల నర్సమ్మ భర్త నాగయ్య					-	-	-	-
111	29/b/ruu	పట్టా	మెట్ట		పేరింటి వెంకయ్య తండ్రి అప్పయ్య					-	-	-	-
112	29/b/lu	పట్టా	మెట్ట		జానెం స్వామి తండ్రి లక్ష్మయ్య					-	-	-	-
113	29/a/7	పట్టా	మెట్ట		ఎస్. మాసమ్మ భర్త లక్ష్మయ్య					-	-	-	-
114	29/c/a	పట్టా	మెట్ట		బొద్దు నరసింహులు తండ్రి బాలయ్య					టేకు, వేప	3, 2	-	-
115	29/c/aa	పట్టా	మెట్ట		బొద్దు జంగయ్య తండ్రి బాలయ్య					[illegible]	3, 1, 1	-	-
116	29/c/e	పట్టా	మెట్ట		బి.దేవేందర్ తండ్రి రామయ్య					-	-	-	-
117	29/c/e1	పట్టా	మెట్ట		బి. నాగరాజు తండ్రి రామయ్య					-	-	-	-
118	29/c	పట్టా	మెట్ట		ఎస్. ధర్మేందర్ తండ్రి బాలయ్య					-	-	-	-
119	29/d/aa1	పట్టా	మెట్ట		ఎస్. సురేందర్ తండ్రి బాలయ్య					-	-	-	-
120	29/c/ee1	పట్టా	మెట్ట		బి. మాసయ్య తండ్రి బాల నాగయ్య					టేకు, వేప	7, 3	-	-
121	29/c/ee	పట్టా	మెట్ట		బి. యాదయ్య తండ్రి బాల నాగయ్య					-	-	-	-
122	29/d/ee	పట్టా	మెట్ట		టేకూరి యాదమ్మ భర్త దశరథమ్					-	-	-	-
123	29/d/u	పట్టా	మెట్ట		ఎస్. అంతయ్య తండ్రి రామయ్య					-	-	-	-
124	29/d/uu	పట్టా	మెట్ట		హెచ్.హనుమయ్య తండ్రి సాయన్న					-	-	-	-
125	29/a/9	పట్టా	మెట్ట		కె. సుధాకర్ తండ్రి బుచ్చి లింగమ్					-	-	-	-
126	29/d/ee2	పట్టా	మెట్ట		ఎస్. సరస్వతి తండ్రి రామస్వామి					-	-	-	-
127	29/a/1	పట్టా	మెట్ట		ఎస్. బాలయ్య తండ్రి రామయ్య					టేకు	1	-	-
128	29/a/8	పట్టా	మెట్ట		పి. సుదర్శన్ గౌడ్ తండ్రి అంజనేయులు గౌడ్					-	-	-	-
129	29/b/a1	పట్టా	మెట్ట		ఎస్. చిన్నమ్మ భర్త పెంటయ్య					-	-	-	-
130	29/b/e	పట్టా	మెట్ట		యల్లయ్య తండ్రి చంద్రయ్య					-	-	-	-
131	30/A/A	పట్టా	మెట్ట	4-08	యాట సత్యనారాయణ తండ్రి రాములు	32, 26	28	27	31	[illegible]	2, 2, 1	-	-
132	30/A/Aa	పట్టా	మెట్ట	2-00	గడ్డమీది వెంకటయ్య తండ్రి నర్సయ్య					-	-	-	-
133	30/C/E1	పట్టా	మెట్ట	0-05	ఎస్. బాలయ్య తండ్రి రాములు					-	-	-	-
134	30/B/2A	పట్టా	మెట్ట	1-38	శ్రీస్థా ఫ్లోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధిగా డి.రామిరెడ్డి					-	-	-	-
135	30/B/Aa3	పట్టా	మెట్ట	2-20	గడ్డమీది కృష్ణయ్య తండ్రి నర్సయ్య					-	-	-	-
136	30/C/AA	పట్టా	మెట్ట	1-22	సింగిదాస్ బాలనాగమ్మ భర్త కృష్ణయ్య					-	-	-	-
137	30/C/E/1	పట్టా	మెట్ట	1-22	సింగిదాస్ కలమ్మ భర్త జంగయ్య					-	-	-	-
138	30/C/E	పట్టా	మెట్ట	3-03	ఎస్. నర్సమ్మ భర్త బలరామ్					వేప	1	-	-
139	30/B/1	పట్టా	మెట్ట	0-17	కె. సుధాకర్ తండ్రి బుచ్చి లింగమ్					-	-	-	-
140	31/B/AA	పట్టా	మెట్ట	12-38	శ్రీస్థా ఫ్లోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధిగా డి.రామిరెడ్డి	32	29	30	V.B	[illegible]	1	-	-
141	31/A/1	పట్టా	మెట్ట	0-02	ఎస్. ఎల్లమ్మ భర్త బాల చెన్నయ్య					-	-	-	-
142	31/A 1a	పట్టా	మెట్ట	0-06	ఎస్. బాలయ్య తండ్రి రామయ్య					-	-	-	-
143	31/D/u1	పట్టా	మెట్ట	0-08.50	కె. సుధాకర్ తండ్రి బుచ్చి లింగమ్					-	-	-	-
144	31/D/u2	పట్టా	మెట్ట	0-08.50	ఎస్. శ్రవంతి తండ్రి రామస్వామి					-	-	-	-
145	33/A A	పట్టా	మెట్ట	2-14	[illegible]	34	25	24	32	-	-	-	-
146	33/A/1	పట్టా	మెట్ట		పాలెం ఉమాదేవి భర్త సుదర్శన్ గౌడ్					ఈత	1	-	-
147	33/E 1	పట్టా	మెట్ట		బాలయ్య తండ్రి చంద్రయ్య					-	-	-	-
148	33/E E	పట్టా	మెట్ట		భాగం కృష్ణయ్య తండ్రి భీమయ్య					వేప	3	-	-
149	33	పట్టా	మెట్ట		పి. [illegible] తండ్రి [illegible] గౌడ్					-	-	-	-
		మొత్తం		110-22									

పైన తెలిపిన ప్రకటన ప్రకారం భూ సేకరణ పునరావాస మరియు పునర్నిర్మాణంలో కొరకు పారదర్శకతతో నష్టపరిహార పొందు చట్టం, 2013 (సెంట్రల్ యాక్ట్ నెం. 30 / 2013) లోని సెక్షన్ 11 (1) కింద సవరించిన ప్రకారం భూ సేకరణలోని నష్టపరిహారం మరియు పారదర్శకతకు పునర్నిర్మాణం మరియు పునరావాసం చట్టం, 2016 (చట్టం నెం.21 యొక్క 2017) ప్రకారం ఇందుకు సంబంధించిన వారందరికీ ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.


సదరు భూమి యొక్క ప్లాన్‌ను జిల్లా కలెక్టర్ & ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ భూ.సే. & ఆర్&ఆర్ యూనిట్ -2 సాగునీటి ప్రాజెక్టు మహబూబ్‌నగర్ / ఇఇ పిఆర్ఎల్ఐఎస్ డివిజన్ - 5 జడ్చర్ల కార్యాలయంలో అన్ని పనిదినములందు కార్యాలయ పని వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ ప్రభుత్వం/ ప్రభుత్వ సంబంధిత కలెక్టర్ వారు ఇందుకుగాను ఇఇ పిఆర్ఎల్ఐఎస్ మరియు వారి సిబ్బందిని భూమి యొక్క సర్వే, భూమిలోని ఏవైనా హెచ్చుతగ్గులు, గుంట లేదా బోరు, అన్ని ఇతర చట్టములకు అనుసరించే విధానముగా సదరు చట్టంలోని ప్రత్యేకంగా పొందుపరిచిన సెక్షన్ 12 కింద వారిని అధికృతగా నియమించెను.

సదరు చట్టంలోని సెక్షన్ 11 (4 కింద పైన తెలిపిన భూమిపై ఏవైనా లావాదేవీ లేదా ఏదైనా కారణముతో లావాదేవీలు అనగా అమ్మకం/ కొనుగోలు లేదా ఏదైనా రుణములు మొదలయినవి ప్రకటన ప్రచురించిన తేదీ నుండి కలెక్టర్ వారి ముందస్తు అనుమతి లేకుండా జరుపుట నిషేధించడమైనది.

ఇందుకు సంబంధించి సేకరణపై ఏవైనా అభ్యంతరములు మరియు ఫిర్యాదులు మొ॥వి ఆసక్తి / ప్రభావితమైన వ్యక్తుల నుండి పరిహారం కొరకు చర్చించుటకు సదరు చట్టంలోని సెక్షన్ 15 కింద జిల్లా కలెక్టర్/ అధికృత అధికారి సమక్షమునకు ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 (అరవై రోజులు) లోగా వారి ఫిర్యాదులను దాఖలు చేయవచ్చును.

సం/-	సం/-	సం/-
ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్	జాయింట్ కలెక్టర్	జిల్లా కలెక్టర్
భూ సే మరియు ఆర్&ఆర్ యూనిట్ -2 సాగునీటి ప్రాజెక్టులు మహబూబ్‌నగర్	మహబూబ్‌నగర్	మహబూబ్‌నగర్

'చంద్రబాబు మాయాబజార్ చూపిస్తున్నారు'



కర్నూలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అకస్మాత్తుగా నంద్యాలలో మాయాబజార్ చూపిస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు. ఆయన బుధవారమిక్కడ మీడియాతో మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికతో టీడీపీ ఊహలు తారుమారు అవుతాయన్నారు. రానున్న రోజుల్లో మరింతగా ఆ పార్టీ ప్రతిష్ట దిగజారుతుందన్నారు. టీడీపీని గెలిపించకపోతే అభివృద్ధి ఆగిపోతుందని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని, వైసీపీ గెలిస్తే అభివృద్ధి ఎందుకు ఆగిపోతుందని అంబటి ప్రశ్నించారు. చంద్రబాబు తన ఇంట్లో నుంచి డబ్బులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నారా అని ప్రశ్నలు సంధించారు. నంద్యాల ప్రజలు విజ్ఞతతో వ్యవహరించాలని అంబటి కోరారు. ఉప ఎన్నికలో చంద్రబాబు, లోకేశ్‌కు ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు.

ట్రాఫిక్ ఉల్లంఘనపాయింట్లపై అభ్యంతరం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: వాహనదారులకు ట్రాఫిక్ ఉల్లంఘన పాయింట్లు పెట్టడంపై కాంగ్రెస్ మండలి ఉపనేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి నిరసన వ్యక్తం చేశారు. ఈమేరకు నగర కమిషనర్ మహేందర్ రెడ్డికి ఆయన ఫోన్ చేసి అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. నగరంలో రోడ్లు సరిగా లేవని, అటువంటప్పుడు పాయింట్ల పద్ధతి ఎలా పెడతారని ఆయన సీపీని ప్రశ్నించారు. నాసిరకంగా రోడ్లు వేసే వారికి పాయింట్లు పెట్టండి అని ఎద్దేవా చేశారు. సీసీ కెమెరాలు లేని చోట ట్రాఫిక్ పోలీసులు వసూళ్లకు పాల్పడుతున్నారని సీపీకి వివరించారు.

కొత్త గురుకులాల ఏర్పాటుకు యోచన



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థుల కోసం నియోజకవర్గానికి ఓ గురుకుల పాఠశాల చొప్పున ఏర్పాటుచేయాలని ప్రభుత్వం యోచిస్తోందని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమశాఖ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. తొలిదశలో 81 పాఠశాలలను ఏర్పాటుచేసేందుకు సీఎం చంద్రబాబు అంగీకరించారని తెలిపారు. అదే సమయంలో బీసీ వసతి గృహాల్లో మెస్ ఛార్జీలను కూడా పెంచాలని నిర్ణయించామన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడారు. బీసీ సంక్షేమ వసతి గృహాల భవనాలకు మరమ్మతులు చేపట్టేందుకు నిధులు కేటాయించనున్నట్టు చెప్పారు. రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందడంలేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని అంతా సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని అధికారులతో అన్నారు.

పుట్టపర్తి మునిసిపల్ ఛైర్మన్‌గా బెస్త చలపతి

పుట్టపర్తి, సూర్య ప్రధాన ప్రతినిధి : పుట్టపర్తి మున్సిపల్ ఛైర్మన్‌గా బెస్త చలపతి నియమితుల య్యారు. ఛైర్మన్‌గా ఎన్నికైన వెంటనే ఎమ్మెల్యే పల్లె రఘు నాథ్ రెడ్డి బెస్త చలపతి ఆశీర్వదం తీసుకున్నారు. ముందుగా కొత్తగా ఎన్నికైన ఛైర్మన్ చలపతికి పూలమాల వేసి ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి అభినందిం చారు. ఛైర్మన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సభలో ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి, ఛైర్మన్ బెస్త చలపతి, వైస్ ఛైర్మన్ రామ మోహన్, కౌన్సిలర్లు, టీడీపీ మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటీసీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగదా మాజీ మంత్రి ఎమ్మెల్యే డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకునేది ప్రభుత్వమేనన్నారు. బీసీ ల సంక్షేమం కోసం పాటు పడే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. బీసీలకు ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ ఛైర్మన్ పదవిని బెస్త చలపతిని నియమించడం జరిగిందన్నారు.

రాజ్యాధికారంలో ఆరె కటికలకు వాటా లేదా...? రాదా..?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: వచ్చే సార్వత్రిక ఎన్నికలల్లో ఆరె కటిక సామాజిక వర్గానికి ఎమ్మెల్యే, ఎంపీలుగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని ఆరె కటిక సేవా సమతి వ్యవస్థాపక అధ్యక్షుడు కళ్యాణ్‌కార్ ఈశ్వర్ చౌదరి రాజకీయ పార్టీల నేతలకు విజ్ఞప్తి చేశారు. గత 70 ఏళ్లుగా ఓటు వేసే యంత్రాలుగానే తమ సామాజిక వర్గాన్ని చూస్తున్నాయని, ఇక నైనా తమకు రాజ్యాధికారంలో వాటా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో 18లక్షల జనాభా కల్గిన తమ సామాజిక వర్గాన్ని విస్మరిస్తే.. ఆయా రాజకీయ పార్టీలకు తాము బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు. అగ్రవర్ణ పాలకుల నిర్లక్ష్యం వల్ల జనాభాలో అత్యల్ప సంఖ్య కులాల వర్గాలు అత్యంత దౌర్భగ్యస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. తెలంగాణలో 54శాతం ఉన్న బిసి సామాజిక వర్గంలో దాదాపు 18లక్షల జనాభా ఉన్న ఆరె కటికలు అన్ని రంగాలలో అణచివేయబడుతున్నారని తెలిపారు. ఎన్నికలల్లో జయాపజయాలను ప్రభావితం చేసే ఓటు బ్యాంకు లేనందున, తమ సామాజిక వర్గాన్ని ఏ రాజకీయ పార్టీలు పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ రోడ్లపైనే మాంసం విక్రయాలు చేపడుతూ దుర్భర జీవితాలను వెళ్లదీస్తున్నారని చెప్పారు.

బాడుగులు బహుబలులుగా మారాలి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: దశాబ్దాలుగా రాజకీయాల్లో ద్రోహులకు గుర్రై బలి పశువులుగా మిలిగిపోయిన బహుజనులు ఇకనైనా ఐక్యమై బహుబలులుగా మారాలని తెలంగాణ రాష్ట్ర బి.సి కమిషన్ సభ్యులు డాక్టర్ ఆంజనేయగౌడ్ అన్నారు. గద్వాలలో బి.సి సంఘాలు ఏర్పాటు చేసినసమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంజనేయగౌడ్ మాట్లాడుతూ బడుగులు సామాజిక పరిస్థితుల పై లోతైన అవగాహన పెంచుకొని రాజకీయ విజ్ఞత ప్రదర్శించాలన్నారు. యాచించే స్థాయి నుండి శాచించే స్థాయి కి బి. సిలు ఎదగాలని సూచించారు .అనవసర భయాలు, సామాజిక రుగ్మతలను బి.సి కులాలు వదిలించుకొని ముందుకు కదలాలని కోరారు.

సంపాదకీయం

editpage@suryaa.com

“ఉర్జిత్ పటేల్ సారథ్యంలోని ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) బుధవారం నిర్వహించిన తృతీయ ద్రవ్య విధాన సమీక్షలో ఈ నిర్ణయం తీసుకున్నది. ఆరుగురు సభ్యులతో ఎంపిసి గత అక్టోబర్‌లో ఏర్పాటైన తరువాత ఈ రేట్లు తగ్గించడం ఇది రెండవ సారి. దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిగతులను పరిశీలించే ఈ నిర్ణయం తీసుకున్నామని ఉర్జిత్ పటేల్ స్పష్టం చేశారు. జిఎస్‌టి అమలు సాఫీగా ప్రారంభం కావడం, అనుకూల రుతుపవనాలు కూడా ఈ కీలక రుణ రేట్ల తగ్గింపునకు దోహదం చేశాయి. అయితే, దీన్ని సంబం ధిత వర్గాలకు కానుకగా భావించవద్దని ఆయన అన్నారు. అంతర్జాతీయంగా పరిస్థి తులు భారత్‌కు అనుకూలంగా లేవనేది ఆయన ఆందోళన. ఈ కారణంగానే రిజర్వ్‌బ్యాంక్ దేశ వృద్ధి రేటు అంచనాలను 7.6 శాతం నుంచి 7.4 శాతానికి తగ్గిం చింది. వృద్ధి రేటు అంచనాలు మరింతగా తగ్గే అవకాశం లేకుండా చేయడం కోసం ద్రవ్య పరపతి విధానంలో మార్పులు అనివార్యమయ్యాయి. ఈ ఏడాది ఆరంభం నుంచి రెపో, రివర్స్ రెపో వడ్డీ రేట్లను 75 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన నేపథ్యంలో ఈ ప్రయోజనాన్ని ఖాతాదారులకు, రుణ గ్రహీతలకు అందజేయాలని ఉర్జిత్ పటేల్ ఈ సందర్భంగా బ్యాంకర్లకు సూచించారు. అయితే, ఈ ప్రయోజనాలను ఖాతాదారులకు, రుణ గ్రహీతలకు బదలీ చేయడానికి బ్యాంకులు సిద్ధంగా లేకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. బ్యాంకులు మరొక వైపు పొదుపు (ఎస్‌బి) ఖాతాలపై వడ్డీ రేటును తగ్గిస్తూ ఖాతాదారులకు నష్టం కలిగిస్తున్నా యి.”

పారిశ్రామిక వృద్ధికి ఊతం

బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునేవారికి మేలు కలిగేదిగానూ, బ్యాంకులో డబ్బు దాచుకునేవారికి నష్టం కలిగేదిగానూ రిజర్వ్ బ్యాంక్ తాజా ద్రవ్య పరపతి విధానం ఉందని సామాన్యుడు విశ్లేషించుకుంటే అందులో తప్పు పట్టవలసిందేమీ లేదు. దేశంలో పారిశ్రామిక రంగం మంద గమనంలో ఉన్నది. పారిశ్రామిక రంగానికి చోదక శక్తిని అందించేందుకు వడ్డీ రేట్లు తగ్గించాలని చాలా కాలంగా దేశంలోని పారిశ్రామికవేత్తలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్‌జైట్లీ కూడా ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ డాక్టర్ ఉర్జిత్ పటేల్‌కు ఇప్పటికే పలు మార్లు సూచనలు చేశారు. అయితే, దేశంలో ద్రవ్యోల్బణం అదుపు కానిదే వడ్డీ రేట్లు తగ్గించేది లేదని ఉర్జిత్ పటేల్ ఇంత కాలం భీష్మించుకుని ఉన్నారు. ఇప్పుడు దేశంలో ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చింది. డీజెల్, పెట్రోలు ధరలు గణనీయంగా తగ్గడం వల్ల ద్రవ్యోల్బణ సూచీ పూర్తిగా అదుపులో ఉన్నది. ఉల్లిగడ్డలు వంటి కొన్ని సరకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నట్లు మనకు నిత్య జీవితంలో అనుభవమే కానీ సూచీని ప్రభావితం చేసే వస్తువుల ధరలు తగ్గడంతో ద్రవ్యోల్బణం అదుపులో ఉన్నట్లు కనిపిస్తున్నది. ఇంత కాలం ఇదే విషయంపై ఉర్జిత్‌పటేల్ పట్టుబట్టి ఉన్నందున ఇప్పుడు ఆయన కూడా మరో మాట మాట్లాడే అవకాశం లేకుండా పోయింది. ద్రవ్యోల్బణం తగ్గడం, పారిశ్రామిక రంగం మందకొడిగా ఉండడం, ఎగుమతుల క్షీణత వంటి అంశాల మధ్య కీలక వడ్డీ రేట్లను ఆర్‌బిఐ తగ్గించవలసిందేనన్న డిమాండ్ అటు పారిశ్రామిక రంగం నుంచి ఇటు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ నుంచి వ్యక్తమైన నేపథ్యంలో ఈసారి ద్రవ్య సమీక్షలో అంతా పావు శాతం వడ్డీ రేట్లు తగ్గవచ్చని అంచనా వేశారు. ఆ అంచనాల మేరకే ఆర్‌బిఐ బుధవారం పావు శాతం చొప్పున వడ్డీ రేట్లను తగ్గించింది. దీంతో పారిశ్రామిక, వ్యాపార రంగాలు ఆనంద డోలికల్లో మునిగిపోయాయి. ఆర్‌బిఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ తీసుకున్న నిర్ణయంతో వడ్డీ రేట్ల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఉన్న ఒత్తిడి కూడా తగ్గింది. పారిశ్రామిక వర్గాల అంచనాలకు అనుగుణంగా రిజర్వ్ బ్యాంక్ రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దాంతో రెపో రేటు 6 శాతానికి తగ్గింది. దీంతో నాలుగేళ్ల కనిష్ఠ స్థాయికి రెపో రేటు వచ్చినట్లయింది. రివర్స్ రెపో రేటును కూడా 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.25 శాతం నుంచి 5.75 శాతానికి తీసుకువచ్చారు. ఉర్జిత్ పటేల్ సారథ్యంలోని ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) బుధవారం నిర్వహించిన తృతీయ ద్రవ్య విధాన సమీక్షలో ఈ నిర్ణయం తీసుకున్నది. ఆరుగురు సభ్యులతో ఎంపిసి గత అక్టోబర్‌లో ఏర్పాటైన తరువాత ఈ రేట్లు తగ్గించడం ఇది రెండవ సారి. దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిగతులను పరిశీలించే ఈ నిర్ణయం తీసుకున్నామని ఉర్జిత్ పటేల్ స్పష్టం చేశారు.

జిఎస్‌టి అమలు సాఫీగా ప్రారంభం కావడం, అనుకూల రుతుపవనాలు కూడా ఈ కీలక రుణ రేట్ల తగ్గింపునకు దోహదం చేశాయి. అయితే, దీన్ని సంబంధిత వర్గాలకు కానుకగా భావించవద్దని ఆయన అన్నారు. అంతర్జాతీయంగా పరిస్థితులు భారత్‌కు అనుకూలంగా లేవనేది ఆయన ఆందోళన. ఈ కారణంగానే రిజర్వ్‌బ్యాంక్ దేశ వృద్ధి రేటు అంచనాలను 7.6 శాతం నుంచి 7.4 శాతానికి తగ్గించింది. వృద్ధి రేటు అంచనాలు మరింతగా తగ్గే అవకాశం లేకుండా చేయడం కోసం ద్రవ్య పరపతి విధానంలో మార్పులు అనివార్యమయ్యాయి. ఈ ఏడాది ఆరంభం నుంచి రెపో, రివర్స్ రెపో వడ్డీ రేట్లను 75 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన నేపథ్యంలో ఈ ప్రయోజనాన్ని ఖాతాదారులకు, రుణ గ్రహీతలకు అందజేయాలని ఉర్జిత్ పటేల్ ఈ సందర్భంగా బ్యాంకర్లకు సూచించారు. అయితే, ఈ ప్రయోజనాలను ఖాతాదారులకు, రుణ గ్రహీతలకు బదలీ చేయడానికి బ్యాంకులు సిద్ధంగా లేకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. బ్యాంకులు మరొక వైపు పొదుపు (ఎస్‌బి) ఖాతాలపై వడ్డీ రేటును తగ్గిస్తూ ఖాతాదారులకు నష్టం కలిగిస్తున్నాయి. తాజాగా ఎస్‌బిఐ ఎస్‌బి ఖాతాలపై వడ్డీ రేటును 4 శాతం నుంచి 3.5 శాతానికి తగ్గించింది. ఇప్పటికే కొన్ని బ్యాంకులు కారు కొనుగోలుకు, ఇంటి రుణాలు తీసుకున్న వారికి వడ్డీ రేట్లను తగ్గించాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కూడా వడ్డీలు తగ్గిపోనున్నాయి. ఈ మేరకు మధ్య తరగతి వారికి, డిపాజిట్లపై వచ్చే వడ్డీతో జీవితం గడిపే వారికి గడ్డు కాలమే. 17 కోట్ల 90 లక్షల బ్యాంకు ఖాతాలనుజన్ ధన్ యోజన కింద బ్యాంకులు ప్రారంభించాయి. జీరో బ్యాలెన్స్ సౌకర్యంతో తెరచిన ఈ బ్యాంకు ఖాతాలలో కొందరు తమ డబ్బులు దాచుకున్నారు. ఇది దాదాపుగా 25 వేల కోట్ల రూపాయలు ఉంటుంది. వివిధ బ్యాంకుల్లో దాచిపెట్టుకున్న ఈ సొమ్ములపై వడ్డీ రేట్లు తగ్గడం వల్ల పేదలు బ్యాంకులపై ఆధారపడడం తగ్గుతుంది. ఇప్పటికే కెవైసి వివరాలు (బ్యాంకు ఖాతాదారుడు బ్యాంకులకు ఇవ్వవలసిన నివాస, గుర్తింపు ధ్రువీకరణ పత్రాలు) ఇవ్వకపోవడం వల్ల జన్ ధన్ యోజన కింద తెరచిన చాలా ఖాతాలు మూలపడే స్థితికి చేరుకున్నాయి. కేవలం 10 లక్షల ఖాతాదారులు కెవైసి వివరాలను బ్యాంకులకు అందచేశారు. అంటే జన్ ధన్ ఖాతా తెరచిన వారిలో 10 లక్షల మందికి మాత్రమే ఆరు నెలల ఖాతా నిర్వహణ తరువాత అందే రూ. 5 వేల ఆర్థిక సాయం (రుణం) అందుతుందన్న మాట. ఇటు ఖాతాలో డబ్బులకు వడ్డీ తగ్గిపోయి, ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆర్థిక సాయం రాకపోతే ఆ ప్రభావం జన్ ధన్ అకౌంట్లపై కచ్చితంగా పడుతుంది. ఇది ఖాతాదారుల సమస్య కాగా జన్ ధన్ అకౌంట్ల నిర్వహణ తమకు భారంగా పరిణమించిందని బ్యాంకులు చెబుతున్నాయి. జన్ ధన్ ఖాతాలు నిర్వహిస్తున్నందుకు బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం రాయితీలు ఇవ్వాలని రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ కూడా సిఫార్సు చేస్తున్నారు. వ్యక్తిగత ఖాతాదారులకు ఈ విధమైన మిశ్రమ ఫలితాలను ఇస్తున్న వడ్డీ రేట్ల తగ్గింపు పారిశ్రామికవేత్తలకు మాత్రం బాగానే ఉపయోగపడే అవకాశం ఉంది. ఎంతో కాలంగా వడ్డీ రేట్ల తగ్గింపును కోరుతున్న వారు బ్యాంకుల నుంచి పెద్ద మొత్తంలో రుణాలు తీసుకుని దేశ పారిశ్రామిక ఉత్పత్తిని మెరుగుపరిస్తే అంత కన్నా కావలసింది ఏమీ లేదు. బ్యాంకుల నుంచి విరివిగా తక్కువ వడ్డీ రుణాలు ఇవ్వాలనే ఇంత కాలం దేశీయ పారిశ్రామికవేత్తలు కోరుతున్నారు. తమకు ఈ వెసులుబాటు కల్పిస్తే తాము ఉత్పత్తులు పెంచుతామని, దీని వల్ల లక్షలాది మందికి ఉపాధి దొరుకుతుందని వారంటున్నారు. ద్రవ్య పరపతి విధానంలో అంచనాల మేరకే వడ్డీ రేట్లు తగ్గినందున ఇప్పుడు పారిశ్రామిక ఉత్పత్తి ఏమేరకు పెరుగుతుందో వేచి చూడవలసి ఉంది. రిజర్వ్ బ్యాంక్ తీసుకున్న ఈ నిర్ణయం దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి, పెట్టుబడుల రాకకు దోహదపడుతుందన్న విశ్వాసాన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ వ్యక్తం చేశారు. ఆర్‌బిఐ నిర్ణయానికి తగినట్లుగా బ్యాంకర్లు వడ్డీ రేట్లు తగ్గిస్తే, అమ్మకాలు పరుగులు పెట్టడం ఖాయం. ఇదే అదనుగా ఎగుమతులు కూడా పెరిగే అవకాశం ఉంది.

బిసిల అభివృద్ధికై తెలంగాణ ప్రభుత్వం తోడ్పాటు

డా॥ చలమల్ల వెంకటేశ్వర్లు ఫోన్: 9346311388

- **ఎక్స్‌గ్రేషియా 2 లక్షల నుండి 5 లక్షలకు పెంపు**
- **ఎంబిసిలకై కమిషన్ ఏర్పాటు**
- **4 వేల కోట్లతో 86 లక్షల మందికి గొర్రెల పంపిణీ**
- **బిసిల వృత్తి విద్య ఉపాధికై బిసి కమిషన్ రాబోయే కాలంలో అనేక సూచనలు**



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బడుగు బలహీన వర్గాల్లో ముఖ్యంగా బిసిలలో ఆత్మ విశ్వాసం, ఆత్మ గౌరవం పెరిగిందనడంలో సందేహం లేదు. ఆంధ్ర పరాయి పాలన నుండి తెలంగాణ విముక్తి ఒక ఆత్మ గౌరవం, అస్థిత్వం, స్వయంపాలన ఈ నేలకు ఆ లక్షణాలు ఉన్నాయనడంలో అతిశయోక్తి కాదు. వివిధ కులవృత్తులకు తెలంగాణ ప్రాంతం మాగాణం. నేత, గీత, గొర్ల, చేపల పెంపకం కానుండి మొదలు పెడితే గ్రామీణ ప్రాంతం మొత్తంగా వివిధ వృత్తులతో ఉండేది. కాని ప్రపంచీకరణ వచ్చాక వృత్తులన్ని ధ్వంసం అయి ఆకలి చావులు, ఆత్మ హత్యలతో ఉండే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక పథకాలు తెలంగాణ సబ్బండ సమాజానికి ఒక దిక్సూచయ్యాయి. అది మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, హరితహారం, డబుల్ బెడ్గరూమ్, టి.హబ్, గ్రామ జ్యోతి, నిరంతర విద్యుత్తు, ఆసరా, సన్న బియ్యం ఆహారం, రూ॥ కె.జి బియ్యం, టి.ఎస్.ఐ.పాస్, షీటీమ్, కళ్యాణ లక్షీ, షాది ముబారక్, రైతు ఋణ మాఫి, కెజి టు పిజి. స్వచ్ఛ తెలంగాణ మొ॥ దేశానికి ఆదర్శం.

బిసి వృత్తి కులాల్లో ప్రత్యేకంగం ఆత్మ విశ్వాసం నింపే ప్రయత్నం జరుగుతున్నది. ఇది ఉమ్మడి రాష్ట్రంలో విధ్వంసమైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో ప్రభుత్వం కుల వృత్తులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు.

ఇటీవలనే 4 వేల కోట్లతో 86 లక్షల మంది గొల్లకుర్మలకు గొర్రెల పంపిణీ చేపడుతున్నారు. ముదిరాజ్‌ల తెలగ / గంగ వృత్రులకు 70 కోట్ల చేప పిల్లలను అందిస్తున్నారు. చేనేతకు 1200 కోట్లు కేటాయించారు. ఇటీవలనే నేతన్నకు చేయూత పథకాన్ని పోచంపల్లిలో ప్రారంభించారు. గీత వృత్తిదారు / కార్మికులకు హరితహారంతో తాటి, ఈత, ఖర్జుర మొక్కలను పెంచడం గత రెండు సంవత్సరాల నుండి ప్రారంభించారు. ఎక్స్‌గ్రేషియా 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచారు. హైదరాబాద్‌లో కల్లు దుకాణాలు తెరిపించడం, ఇటీవలనే ఎక్సైజ్‌శాఖ మంత్రి పద్మారావు గారు ఆధునిక యంత్రాలను కేరళ మాదిరిగా తెప్పించడం జరిగింది. ఇవి ఇంకా పూర్తిగా వినియోగంలోకి రావాల్సిన పరిస్థితి వుంది.

ఎంబిసిలకై కమీషన్ ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తంగా బిసి కమీషన్‌ను నియమించడం జరిగింది. వృత్తులను కాపాడుకుంటూనే ఆధునికీకరణ వైపు మళ్ళుతూ విద్యను ఒక ఆయుధంగా చేసుకోవాలనే ఆశయంతో రాష్ట్రంలో బిసిలకై 119 రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించడం జరిగింది. బాలికలకు ప్రత్యేక గురుకులాలు మరియు వీరిలో విశ్వాసం పెంపొందించే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.

రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం బిసిలకు అనేక పథకాలను ప్రారంభిస్తున్నది. వీటి ఫలాలు అందాలంటే సమయం పడుతుంది. ఐతే ఈ నేపథ్యంలో అనేక రకాలుగా ప్రతి పక్షపార్టీలు, విమర్షకులు విమర్షలు చేయడం కాకుండా ఎలా చేయాలో సూచించి తాత్కాలికంగా, మద్యామిక, దూరదృష్టి, ప్రణాళికలను రూపొందించే ప్రయత్నం చేయాలి. ఇపడిపడే యూనివర్సిటీలలో దీనికై పరిశోధనలు మొదలయ్యాయి. ఈ పరిశోధనలు పూర్తి రూపం రావాలంటే ఇంకా సమయం పడుతుంది.

రాష్ట్రంలో ఏ పథకాలు ప్రారంభించినా మొత్తంగా రాష్ట్రంలో మెజారిటీగా వున్న వెనుకబడిన తరగతికి చెందుతాయి అనే భావన ప్రజల్లో ఉంది. అవి కళ్యాణ లక్షీ, ఒంటరి మహిళ పింఛన్లు, డబుల్ బెడ్గరూమ్ కావచ్చు. షాది ముబారక్, విద్యకై అనేక పథకాలు మొ॥ స్త్రీల అభివృద్ధికి వారిలో ఆత్మ విశ్వాసం నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఏది ప్రవేశపెట్టినా అత్యధిక సంఖ్య వున్న 50 శాతం బిసిలకి అనేది గుర్తెరగాలి. ఏ ప్రభుత్వాలు ప్రవేశపెట్టినా క్రింది స్థాయికి అందాలంటే చిత్తశుద్ధి ఉన్న పరిపాలన దిశగా అధికారులు కూడా వుండాలి. కేవలం ప్రభుత్వాలు ప్రారంభించి దీనికై క్రమశిక్షణతో సుపరిపాలన దిశగా తీసుకెళ్ళాలంటే అధికారులు అలసత్వం వీడాలి. అవినీతికి తావులేకుండా ఆయా పథకాలను ముందుకు తీసుకెళ్ళాలి. అంతేకాని ప్రతిదానికి విమర్శ చేయకుండా సరైన ప్రణాళికలతో సలహాలు, సూచనలు చేయాలి. దీనికై ప్రభుత్వంలో ఉన్న బిసి మంత్రులు ఈటెల రాజేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, తీగుళ్ళ పద్మారావు గౌడ్ల మరియు జోగు రామన్నలు నిరంతరం సమీక్షలు, సమావేశాలు పెట్టి బిసిల బాగుకై అభివృద్ధి పనులను సియం సహకారంతో చేస్తున్నారు. బిసి సబ్ ప్లాన్‌కై ప్రభుత్వం కూడా సానుకూలంగా వుందనేది పలు సందర్భాల్లో మనకు మంత్రుల మాటలతో తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో బిసి కమీషన్‌ను నియమించాక బిసిలలో ఒక సామాజికంగా కదలిక వచ్చింది. బిసి కమీషన్‌లో వున్న అనుభవజ్ఞులైన కమీషన్ ఛైర్మన్, బిఎస్. రాములు, మిగతా సభ్యులు డా॥ ఆంజనేయగౌడ్, డా॥ వకుళాభరణం కృష్ణ మోహన్, జూలూరి గౌరీ శంకర్ బిసిలపై సమగ్ర అవగాహన వున్నవారు కావడంతో బిసిల సమస్యలు రూపొందిచాల్సిన ప్రణాళికలను చాలా చురుకుగా పనిచేస్తున్నారు. అది మనకు ఇటీవల కాలంలో ఆయా శాఖల అధికారులలో సమీక్ష సమావేశాలు నిర్వహి స్తున్న దాంట్లో కనిపించింది. ఇందుకై రాష్ట్రంలోని ఆయా ప్రభుత్వ శాఖల బిసిల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని ఇందుకు అనుగుణంగా ప్రణాళికలు అందిం చాలని బిసి కమీషన్ కోరింది బిసిల అభ్యున్నతి కోసం ఏయే శాఖలో ఎటువంటి పథకాలు అవసరమన్న దానిపై బిసి కమీషన్ / అధికారులతో వివరాలు సేకరిస్తున్నది. ఈ సమీక్ష సమావేశాల్లో రాష్ట్రంలోని 31 జిల్లాల పరిధిలో పరిపాలనీ వికేంద్రీకరణ ఆయా సామాజిక వర్గాలు (బిసిలు) పొందుతున్న లబ్ధి, జీవన ప్రమాణాలు, నైపుణ్యాలు, ప్రజలు కూడా ఏం కోరుకుంటున్నారు అంశాలపై బిసి కమీషన్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మొదలు పెట్టింది.


ఈ సమీక్షలు, సమావేశాలు బిసిల అభ్యున్నతికై రూపొందిస్తున్నారు అనడంలో సందేహం లేదు. బిసిల వృత్తి విద్య ఉపాధికై బిసి కమీషన్ రాబోయే కాలంలో అనేక సూచనలు, సలహాలు ఇచ్చే విధంగా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నారు. బిసిల అభ్యున్నతిపై కార్పొరేషన్‌లను ప్రభుత్వం బలోపేతం చేస్తున్నది. బిసిలలో సంఖ్య ఎక్కువ ఉన్న గౌడ్లలు, పద్మశాలీలు, మున్నూరు కావు, యాదవులు, ముదిరాజ్‌లు, తెలగలు మొ॥ వాటికై వృత్తులతో పాటు ఆధునికీకరణ వైపు ప్రభుత్వాల కృషి చేస్తూనే ఉంది. ఇంకా వీరికి కొంత వరకు శాస్త్రీయ ప్రణాళికలు రూపొందించాలి. ఉదాహరణకు గౌడ్లలకై నీరా ప్రాజెక్టు, తాటి ఈత ఉత్పత్తి కేంద్రాలు, మరుగుజ్జు తాటి, ఈత చెట్ల పెంపకం మొ॥ ప్రవేశ పెడితే యవతకు ఉపాధి, నైపుణ్యాలు, విద్యకై ప్రోత్సాహం మొ॥ కల్పించాలి. దీనికై ప్రభుత్వ విధానం కూడా కృషి చేస్తున్నది. దీంతో కెసిఆర్ ప్రభుత్వం చరిత్రలో చిరస్థాయిగా మిగిలి పోతుంది. ఎలాగు నేతన్నలకు, యాదవులకు, ముదిరాజ్‌లకు సరికొత్త ప్రణాళికలతో ముందుకెళుతున్నది. ఈ ప్రభుత్వం రాష్ట్ర జనాభాలో వీరి శాతం ఎంబిసిల్లకై ప్రత్యేక ప్రణాళికలు ప్రవేశపెట్టింది. దీనికి ఇంకా ముందుకు తీసుకుపోయే ప్రభుత్వ ప్రయత్నంకై కృషికి అభినందించాలి.

మహిళల రాజకీయ రిజర్వేషన్లకై చట్టసభల్లో ప్రభుత్వం మొదటి సంవత్సరంలో 33% రిజర్వేషన్లకై ప్రదానికి ఉత్తరం రాసి తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది. దీనికై ప్రభుత్వం ఇంకా చొరవ తీసుకోవాల్సిన అవసరం వుంది. బిసిల రిజర్వేషన్ శాతాన్ని తమిళనాడు ఒతనెరహాలో పెంచే యోచనలో ప్రభుత్వం వుందనేది ఇటీవలి ప్రభుత్వ నిర్ణయాల్లో తెలుస్తున్నది. దీనికి అనుగుణంగానే మున్సిపాలిటి, మార్కెట్ కమిటీలలో బిసిలకు రిజర్వ్ చేయడం జరిగింది. ఇది చారిత్రాత్మక మలుపు మరియు బిసిల ఎదుగుదలకు ప్రోత్సాహం. గత ప్రభుత్వాలు బిసిలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసాయి. నేడు వీరికి అధికారంలో భాగస్వామ్యం కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాలు బిసిలలో ఆత్మగౌరవం పెంచుతున్నాయి.

దేశంలో మిథాలీ ప్రభంజనం

(దొడ్డి మల్లేష్) 9704753924

- **మహిళా క్రికెట్ చరిత్రలోనే 6 వేల పరుగులు**
- **ప్రపంచ రికార్డు సృష్టించిన ఏకైక బారత క్రికెటర్**
- **శ్రీశాంత్ ఐపిఎల్ మ్యాచ్ ఫిక్సింగ్‌కి పాల్పడిన విషయం విదితమే**
- **కెరళాలో ఎం.ఎల్.ఎ టిక్కెట్ ఇవ్వడం ఎంత దుర్మార్గం**





నేడు దేశంలో ఎక్కడ చూసినా మిథాలీరాజ్ ! ఆమే పేరు దేశంలో తెలియనివారు వుండరేమో ప్రపంచ స్థాయిలో భారత క్రికెట్‌లో ఉన్నతమైన స్థాయిలో రానిస్తున్న క్రీడాకారిని ఆమే. ఒక సాదారణ కుటుంబం నుండి వచ్చి భారత క్రికెట్ జట్టులో చోటు సంపాదించిన హైదరాబాద్ అమ్మాయి మిథాలీ. ఒకపక్క చదువు మరోపక్క క్రికెట్ ఏం చేయాలో తోచని సమయంలో క్రిడనే స్ఫూరిగా ఎంచుకుని నేడు ప్రపంచ స్థాయిలో రికార్డులు సృష్టిస్తున్నది. భారత జట్టుకు నాయకత్వం మహిస్తూ మహిళా క్రికెట్ చరిత్రలోనే 6 వేల పరుగులు పూర్తిచేసి ప్రపంచ రికార్డు సృష్టించిన ఏకైక బారత క్రికెటర్‌గా, దేశం గర్వపడేలా చేసింది. అంతేకాదు 2003లో అర్జున అవార్డు, 2015 పద్మశ్రీ అవార్డులు అందుకుంది. క్రికెటర్స్ అంటే సచిన్, దోని, కోహ్లినే కాదు మిథాలీరాజ్ కూడా క్రికెట్ అభిమానులు కలవరపడిపోతున్నారు. సోషల్ మీడియాలో మిథాలీరాజ్‌ని పోగడ్తలతో ముంచెత్తుతున్నారు. అమ్మాయిలు ఒక్క సిక్స్ కొడితేచాలు ప్రేక్షకులు మాత్రం స్టేడియంలో టీవిల ముందు చిందులు వేస్తున్నారు. ఎందుకంటే వారు ఆడే ఆట వురుషాలకంటే దీటుగా రాణించడమే కారణం. నేడు మిథాలీరాజ్, గోస్వామి, స్మృతి మందన, హర్మన్ వంటి క్రీడాకారీనీల పేర్లు వింటే చాలు అంటే దేశంలో ప్రతీఒక్కరు ప్రశంసలు కురిపిస్తున్నారు సంతోషం ! కానీ నేడు మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇస్తున్నారా ? మిథాలీ రాజ్ లాంటి అమ్మాయిలు మన దేశంలో చాలా మంది వున్నారన్నది గమనంలో వుంచుకోవాలి. వారిని గ్రామీణ స్థాయి నుండి క్రీడల్లో ప్రోత్సహిస్తున్నారా ? దీని ప్రతిఒక్కరు గమనించాల్సిన అవసరం ఎంతైనా వున్నది. కేవళం క్రికెట్‌లోనే కాదు అన్ని క్రీడల్లో ప్రొత్సహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేయాలి. మరి అటువైవున మన ప్రభుత్వాలు నడుస్తున్నాయా అనేది ప్రజలు ఆలోచించాలి. నేటి సమాజంలో క్రీడారంగం అంటే ప్రతిఒక్కరు వురుషాల ఆటనే ఎక్కువగా ఆస్వాదించే ఈ వ్యవస్థలో అమ్మాయిలు కూడా క్రీడల్లో రానించడం మనుదర్మ వాదులకు సూటిప్రశ్నలాగా మారింది. మహిళలు అంటే వంట గదికే పరిమితమని చెప్పిన మనుదర్మశాస్త్రం నేడు మహిళలే దేశానికి ఆదర్శం అనేలా మిథాలిసేన గుర్తుచేసింది. వురుశులతో సమానంగా రానిస్తున్న ఈ జట్టును చూసి మనుదర్మవాదులు మేల్కొవాల్సిన అవసరం ఆసన్నమైంది. నేడు మన ప్రభుత్వం అనుసరిస్తున్న మనుదర్మశాస్త్రానికి దీటుగా భారత క్రీడాకారినీలు ప్రపంచకప్ ఫైనల్ చేరింది. సాధించి, దేశంలో మహిళల స్ఫూరికి మిథాలిజట్టు ఆదర్శంగా నిలవడం దేశానికి గర్వకారణమని చెప్పవచ్చు.

ఈ రోజు యువత క్రికెట్ వల్ల బెట్టింగ్స్ కట్టి ప్రాణాలు తీసుకుంటున్నారు. గతకొద్ది రోజుల క్రితం మైదరాబాద్‌లోని ఇంజనీరింగ్ కళాశాలలో కొంత మంది విద్యార్థులు బెట్టింగ్ పెట్టి మ్యాచ్ ఓడిపోవడంతో ఒత్తిడి తట్టుకోలేక, డబ్బుకట్టలేక ఒక విద్యార్థి హాత్మహత్య చేసుకున్నాడు. కళాశాలల్లో చదువుకోవల్సిన విద్యార్థులు ఇలాంటి బెట్టింగుల వ్యాపారం చేస్తుంటే కళాశాల యాజమాన్యాలు, మన ప్రభుత్వాలు మాత్రం కనీసం పట్టించుకోవడంలేదు. హైదరాబాద్ మాత్రమే కాదు అనేక నగరాల్లో ఈ వ్యాపారం జోరుగా సాగుతుంది. దేశంలో క్రీడలను క్రీడలుగా చూడాలి తప్ప వ్యాపారాలు చెయ్యొదు. దీనివల్ల అనేక మంది యువత పక్కదారిపట్టే అవకాశం వుంది. ఇటువంటివాటిపై చర్యలు తీసుకోకుండా దేశంలో క్రీడారంంలోకి మతోన్మాదాని తీసుకురావడం మంచిదికాదు.

భారత మాజీ క్రికెటర్ శ్రీశాంత్ ఐపిఎల్ మ్యాచ్ ఫిక్సింగ్‌కి పాల్పడిన విషయం అందరికి తెలిసిందే. అతడు మాత్రం రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చాడు. అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బిజేపి) నుండి కెరళాలో ఎం.ఎల్.ఎ టిక్కెట్ ఇవ్వడం ఎంత దుర్మార్గం. దీన్ని మాత్రం ఎవరు ప్రశ్నించరు ? క్రికెట్‌లోనే మ్యాచ్ ఫిక్సింగ్‌కి పాల్పడినవాడు రాజకీయంలో అవినీతి చేయడని గ్యారంటీ ఏమిటి ? ఇతడు ప్రజలకు ఎవిధంగా మేలుచేయగలుగుతాడో ఒక్క సారి జిజేపి ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం వుంది. మనం భారత పౌరులం ఇలాంటి అవినీతి వాటిపై దృష్టి పెట్టాలి. క్రీడారంగంలో ఇలాంటివాటిపై చర్యలు తీసుకోవాలి.

ఇప్పటికైన మన ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టి క్రీడల్లో మహిళలను ప్రోత్సహించాలి. మహిళల రక్షణకు ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, హెల్ప్‌లైన్ సెంటర్స్, మహిళా పోలీస్‌స్టేషన్‌లు, మహిళా ప్రాంగణాలు, ఆత్మరక్షణ శిక్షణా కేంద్రాల ఏర్పాటు మొదలైన వాటికోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక విద్య నుంచే బాలికలకు ప్రత్యేక క్రీడాస్థలాలు, ఆత్మరక్షణ విద్యలు, క్రీడల్లో మహిళలకు మొదటి ప్రాధాన్యత అందించేటట్లు మన ప్రభుత్వాలు శ్రద్దచూపాలి. ఇప్పటికీ మన దేశంలో అనేక గ్రామాల్లో బాల్య వివాహాలు పెద్దసంఖ్యలో జరుగుతున్నాయి. ఈ కారణంగా అనేక మంది ఆడపల్లలు ఉన్నత చదువులకు దురమౌతున్న పరిస్థితి కనబడుతుంది. వీటిని ఆపేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. మన ప్రభుత్వాలు గుళ్ళగోపురాలకు కొట్ల రూపాయలు ఖర్చుచేయకుండా సాధారణ మహిళలకు క్రీడను అందించే విధంగా కృషిచేయాలి. ప్రతి మహిళలకు వురుషాలతోపాటు చదువుల్లో, క్రీడల్లో ప్రాధాన్యత కల్పించాలి. తల్లిదండ్రులు తమ ఆడపిల్లలను బారంగా కాకుండా మిథాలీరాజ్, పివిసింధు, మాలావత్‌పూర్ణలుగా ఎదగడాకి ప్రొత్సహించాలి. మహిళలపై చిన్నచూపు విడనాడాలి. బాలికలు మిథాలీరాజ్‌ను స్ఫూర్తిగా తీసుకొని క్రీడారంగంలో రానించి దేశక్రీడాస్ఫూర్తిని చాడాలి.

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha,
Plot.No.185, MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: e d i t p

చరిత్రలో ఈరోజు


ఆగస్టు 3

జననాలు
1656: కాకునూరి అప్పకవి, తెలుగు లాక్షణిక కవి.
1913: శ్రీపాద పినాకపాణి, శాస్త్రీయ సంగీత విద్వాంసుడు,
1931: సూరి బాలకృష్ణ, భూ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త.
మరణాలు
2008: వువ్వుల లక్ష్మీకాంతం, తొలితరం సినిమా నటి, గాయని, నర్తకీమణి మరియు రంగస్థల నటి.
2011: వేగుంట మోహనప్రసాద్, ప్రముఖ కవి, రచయిత.
2013: ప్రియంవద, తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు.

కాకునూరి అప్పకవి


కాకునూరి అప్పకవి తెలుగు లాక్షణికకవిగా సుప్రసిద్ధుడు. అప్పకవి నన్నయభట్టు రచించిన 'ఆంధ్రశబ్ద చింతామణి' ఆధారంగా 'ఆంధ్రశబ్ద చింతామణి' అను ఛందోగ్రంథాన్ని రచించాడు. ఈవుస్తకం తెలుగు సాహితీలోకంలో 'అప్పకవీయం'గా స్థిరపడిపోయింది. విద్యాభ్యాసం పూర్తయ్యాక అప్పకవి శ్రీశైలం వెళ్ళాడు. అక్కడే స్మార్తకర్మలకు సం బంధించి 'అపస్తంబ షట్కర్మ నిబంధనం' అను సంస్కృత నిబంధన గ్రం థాన్ని రచించాడు. కాలబాలార్ణవ సంహిత అనే జ్యోతిష గ్రంథానికి శ్లోకరూప సంగ్రహాన్ని రాశాడు. స్త్రీలకు పనికి వచ్చే 'సాధ్వీజన ధర్మం' అనే ద్విపద కావ్యాన్ని, 'అనంతవ్రత కల్పం' అను కావ్యాన్ని రచించాడు. శ్రీశైల మల్లికార్జుని మీద శ్లేషగర్భితమైన నిందాస్తుతి శతకాన్ని రాశాడు. 'అంబికావాదం' అను యక్షగానాన్ని, 'కవికల్పం' అను లక్షణ గ్రంథాన్ని రచించాడు.

శ్రీపాద పినాకపాణి



రోగాలను, రాగాలను సరిచేసిన సవ్యసాచి పద్మభూషణ్ డాక్టర్ శ్రీపాద పినాక పాణి (ఆగష్టు 3, 1913 – మార్చి 11, 2013). వైద్య, సంగీత రంగాలలో నిష్ణాతులైన పలువురు వీరి శిష్యులే. సంగీతం వింటూనే నొటోషన్స్ రాయగల నైపుణ్యం వీరికుంది. త్యాగరాజాది వాగ్గేయ కారుల రచనలు, గీతాలు, స్వరజతులు, స్వరపల్లవులు, తాన పద వర్ణములు, కృతులు, పల్లవులు, జావళీలు మొదలైన సంగీత రచనలు ఏరికూర్చి, వుస్తకరచనకు శ్రీ కారం చుట్టారు. సంగీత సౌరభం పేరుతో టీటీడీ ప్రచురించిన నాలుగు సంపుటాలలో వీరు స్వర పరచిన అన్నమాచార్య కృతులు 108, త్యాగరాజాది వాగ్గేయ కారుల కృతులు 607, ముత్తుస్వామి దీక్షితుల కృతులు 173, పదములు 44, జావళీలు 40, తానవర్ణములు, 56, తిల్లనాలు, 10 మొత్తం 1088 సంగీత గుళికలు ఉన్నాయి.

వేగుంట మోహనప్రసాద్



వేగుంట మోహనప్రసాద్ (జనవరి 5, 1942–ఆగష్టు 3, 2011), ప్రముఖ కవి, రచయిత, సాహితీ వేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి. మో పేరుతో సాహితీలోకంలో సుప్రసిద్ధులైన ఈయన తెలుగు ఆంగ్ల సాహిత్యాల్లో ప్రతిభావంతుడిగా పేరొందాడు. ఆయన వ్రాసిన మొట్టమొదట కవిత హిమానీహృది 1960 మే నెల భారతి పత్రికలో ప్రచురించబడింది. మహారాష్ట్రలో పనిచేస్తున్నప్పుడు తన ఊరి తన వారి జ్ఞాపకానుభవాల కాక్‌టెయిల్ చితి–చింత (1969) మో కి తెలుగు కవుల్లో ఒక ప్రత్యేకమైన ఉనికిని తెచ్చింది. తెలుగు పాఠకులకు 1969లో చితి–చింత కవితా సంపుటితో మో పరిచయమయ్యారు. 1970 దశకం దాకా ఉన్న కవిత్వాన్ని ఆంగ్ల పాఠకులకు పరిచయం చేయాలన్న తపనతో ది టెన్స్ టైమ్‌ను ప్రచురించారు. కరచాలనం గ్రంథం (1999), రహస్తంత్ర కవితా సంపుటికి మంచి పేరువచ్చింది. బతికిన క్షణాలు (1990), వునరపి (1993), సాంధ్యభాష (1999), వెన్నెల నీడలు (2004) కవితాసంపుటాలు అపురూప కవిగా స్థిరపరిచాయి. ఈ మధ్య ఖాదర్ మొహియుద్దీన్–టిఎస్ ఇలియట్ వేస్ట్‌లాండ్‌ను చవిటిపర్ర (2011) పేరిట చేసిన అనువాదానికి మో టీకా–టిప్పణి సమకూర్చారు.



డీఆర్డీవో సృష్టి: విమానం సముద్రంలో కూలిపోయినా తేలియాడే బ్లాక్‌బాక్స్

న్యూఢిల్లీ: విమానం సముద్రంలో కూలిపోయినా విమానం నుంచి తనంతతానుగా విడివడి (ఎజెక్ట్ అయి) నీటి ఉపరితలానికి వచ్చి తేలుతూ, తానున్న చోటు తెలిసేలా సంకేతాలను వెలువరించే శాటిలైట్ ట్రాన్స్ మీటర్ తో కూడిన సరికొత్త బ్లాక్ బాక్స్ ను డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీవో) తయారుచేసింది. 1.03 కేజీల బరువుతో 155 మిల్లీమీటర్ల చుట్టుకొలతతో ఉండే ఈ బ్లాక్ బాక్స్ కు బి-శాట్ అని పేరు పెట్టారు. మేకిన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా తయారు చేసిన దీనిని డీఆర్డీవోలోని నేవల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లేబొరేటరీ అభివృద్ధి చేసి, ప్రయోగాత్మకంగా పరీక్షించింది. నీరు తగలగానే విమానం నుంచి విడివడుతుందని, వెంటనే యాక్టివేట్ అయి పని ప్రారంభిస్తుందని చెప్పారు. ఇది నిర్విరామంగా 48 గంటలపాటు నీటిపై తేలియాడుతూ సంకేతాలు పంపుతుందని, ఇది పంపే సంకేతాలను సెర్చ్ ప్లేన్లు గుర్తించగలుగుతాయని పరిశోధకులు చెబుతున్నారు. వాస్తవానికి దీనిని సముద్రగర్భంలో నిర్ణీత లోతుకు మించి కిందికి వెళ్లి మునిగిపోయే జలాంతర్గాములను కనిపెట్టడం కోసం తయారు చేశారు. అయితే జలాంతర్గాముల కంటే పౌర విమానయాన రంగానికే ఎక్కువ ఉపయోగం అని నేవీ అధికారులు చెబుతున్నారు. టార్పెడోలను గుర్తించేందుకు వినియోగించే ట్రాకింగ్ పరిజ్ఞానాన్ని వినియోగించి దీనిని రూపొందించామని దీని రూపకర్తలు చెబుతున్నారు.



జియో ఉచితాలకు త్వరలో ముగింపు

● జియో రంగ ప్రవేశంతో మొదలైన యుద్ధం ● ఇక మార్జిన్లు ఆదాయంపై దృష్టిని పెంచనున్న జియో ● స్టాండర్డ్ అండ్ పూర్ విశ్లేషణ

న్యూఢిల్లీ: ఇండియా టెలికం రంగంలో రిలయన్స్ జియో రంగ ప్రవేశంతో మొదలైన ధరల యుద్ధం ముగింపు దశకు చేరుకుందని రీసెర్చ్ అండ్ రేటింగ్స్ సంస్థ ఎస్ అండ్ పీ అంచనా వేసింది. జియో తానందిస్తున్న ఉచితాలకు ముగింపు పలికే సమయం దగ్గరైందని, మరో ఏడాదిన్నరలో పోటీని విరమించి, ధరలను హేతుబద్ధం చేస్తుందని అంచనా వేసింది. చెప్పుకోతగిన కస్టమర్లు జియో గొడుగు కిందకు చేరిన నేపథ్యంలో, మార్జిన్లు పెంచుకోవడం, ఆదాయంపై ఆ సంస్థ దృష్టిని సారించనుందని ఎస్ అండ్ పీ క్రెడిట్ అనలిస్టు అశుతోశ్ శర్మ వెల్లడించారు.

భారీ డిస్కౌంట్ విధానం జీవితకాలం కొనసాగే అవకాశాలు లేవని అభిప్రాయపడ్డ ఆయన, ఇప్పటికే 10 శాతం సెల్ ఫోన్ వినియోగదారులకు జియో చేరువైందని గుర్తు చేశారు. ఇందుకోసం ఆ సంస్థ ఏడాది కన్నా



తక్కువ సమయాన్నే తీసుకుందని, భారీ డిస్కౌంట్లు, ఉచిత ఆఫర్లే ఇందుకు కారణమని ఆయన అన్నారు. జియో తెరతీసిన ఈ టెలికం టారిఫ్ వార్ కారణంగా ఇతర కంపెనీలు లాభాలను కొనసాగించేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందని అశుతోశ్ వెల్లడించారు. కాగా, గత సంవత్సరం నవంబరులో మార్కెట్లోకి వచ్చిన రిలయన్స్ జియో, వాయిస్ కాల్స్ ను జీవితాంతం ఉచితంగా అందిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. పైగా ఇతర కంపెనీలతో పోలిస్తే, తక్కువ ధరకు 4జీ డేటాను అదిస్తుండటంతో ఎంతో మంది రిలయన్స్ జియో కనెక్షన్లు తీసుకున్నారు.

త్వరలో పేటీఎం నుంచి మేసేజింగ్ సేవలు: వాట్సాప్ తరహాలో మెసేజ్లు, ఫొటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు పంపించుకునేందుకు వీలుగా త్వరలో పేటీఎం కూడా ఓ మెసేజింగ్ సర్వీస్ యాప్ను మార్కెట్లోకి తీసుకువస్తున్నట్లు సమాచారం. దీనిపై అధికారికంగా ఎలాంటి స్పష్టత లేకపోయినా, మరో మూడు నెలల్లో పేటీఎం మెసేజింగ్ యాప్ అందుబాటులోకి వస్తుందని పేటీఎం వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ యాప్ పేరు చెప్పడానికి వారు ఇష్టపడలేదు. ఇదిలా ఉండగా వాట్సాప్ కూడా మెసేజింగ్ సర్వీస్తో పాటు డిజిటల్ పేమెంట్లను కూడా తమ యాప్ ద్వారా చేసుకునే సౌకర్యం కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే.

2-8-2017 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	32,187.25
గరిష్ఠం	32,494.61
కనిష్ఠం	31,321.63
ముగింపు	**32,476.74**
మార్పు (పా)	−98.43
మార్పు (శా)	−0312

నిఫ్టీ	
ఆరంభం	10,136.30
గరిష్ఠం	10,137.85
కనిష్ఠం	10,054.20
ముగింపు	**10,081.50**
మార్పు (పా)	−33.15
మార్పు (శా)	−0.33

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,452.33	-30.97	-0.30
S&P BSE SENSEX Next 50	33,743.61	-106.85	-0.32
S&P BSE 100	10,433.86	-31.24	-0.30
S&P BSE MidCap	15,411.96	-46.35	-0.30

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
BALRAMCHIN	172.20	+9.80	+6.03
RENUKA	18.75	+0.95	+5.34
EDELWEISS	214.90	+10.75	+5.27
STRTECH	220.65	+9.05	+4.28
APOLLOTYRE	277.30	+11.20	+4.21

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
JPASSOCIAT	25.95	-2.50	-8.79
HINDCOPPER	65.05	-5.60	-7.93
INFIBEAM	1379.30	-66.80	-4.62
VIDEOIND	22.60	-1.05	-4.44
UNITECH	8.22	-0.37	-4.31

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
FEDERALBNK	115.05	70.33	6121983
ZEEL	540.10	54.51	1009174
RELIANCE	1629.10	54.39	334548
HDFC	1766.00	52.39	297065
ICICIBANK	301.60	49.21	1627730

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	64.0683	యూరో	75.7415
యన్	58.1200	పౌండ్	84.6214

తగ్గిన రెపో రేటు

పరపతి సమీక్ష అనంతరం పావు శాతం వడ్డీ తగ్గించిన ఆర్‌బీఐ

● 25 బేసిస్ పాయింట్లు తగ్గిన రెపో రేటు
● 6.25 శాతం నుంచి 6 శాతానికి
● తగ్గిన రివర్స్ రెపో, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ బ్యాంకు రేట్లు కూడా

న్యూఢిల్లీ: కీలక వడ్డీ రేట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కోత విధించింది. ఆర్బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ ఈరోజు నిర్వహించిన మూడో ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష ముగిసింది. రెపో రేటు నుంచి 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ప్రస్తుత రెపో రేటు 6.25 శాతం నుంచి 6.0 శాతంగా ఉండనుంది. రివర్స్ రెపో రేటు, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ, బ్యాంకు రేట్లపై కూడా కోత విధించారు. జీఎస్టీ అమలు, వర్షాల వల్ల గత మూడు నెలల్లో ద్రవ్యోల్బణం తగ్గిందని, నేపథ్యంలో ప్రస్తుతం పాలసీ రేట్లు రెపో రేటు – 6 శాతం, రివర్స్ రెపో రేటు – 5.75 శాతం, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటు – 6.25 శాత, బ్యాంక్ రేటు – 6.25 శాతంగా ఉన్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మూడో ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష బుధవారం నాడు ముగియగా, ఆర్‌బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ద్రవ్యోల్బణం దిగివచ్చిన నేపథ్యంలోనే వడ్డీ రేట్లను తగ్గించేందుకు వీలు కుదిరిందని ఈ సందర్భంగా ఉర్జిత్ వ్యాఖ్యానించారు. ఇండియాలో వృద్ధి రేటు పెరుగుతోందని పేర్కొన్న ఆయన, భవిష్యత్తులో జీడీపీ మరింతగా విస్తరించనున్నది అంచనా వేశారు.



ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 7.3 శాతం ఉంటుందని ఆర్బీఐ అంచనా. కాగా, తాజా సమీక్ష

విస్తరణ ప్రణాళికల్లో 'ది ఓబెరాయ్'



కోల్‌కతా: సమీప భవిష్యత్తులో విస్తరణ ప్రణాళికలను అమలు చేయనున్నట్టు ది ఓబెరాయ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ పీఆర్ఎస్ ఓబెరాయ్ వెల్లడించారు. కోల్‌కతాలో జరిగిన సంస్థ 67వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రసంగించిన ఆయన, సంస్థ పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. దేశ రాజధానిలో తిరిగి ఓబెరాయ్ గ్రూప్ హోటల్ తన సత్తాను చాటుతుందని అన్నారు. 2017–18 తొలి త్రైమాసికంలో 9 శాతం ఆదాయ వృద్ధిని నమోదు చేస్తూ రూ. 303 కోట్ల ఆదాయాన్ని పొందామని తెలిపిన ఆయన, ఎబీటా రూ. 33 కోట్ల నుంచి రూ. 47 కోట్లకు పెరిగిందని అన్నారు. గత సంవత్సరం పన్ను చెల్లింపులకు పూర్వం రూ. 19 కోట్లుగా ఉన్న నష్టం ఈ సంవత్సరం రూ. 18 కోట్ల లాభానికి చేరిందని తెలిపారు. పన్ను చెల్లింపుల తరువాత లాభం రూ. 12 కోట్లుగా నమోదైందని అన్నారు.

రక్షాబంధన్ కోసం హానర్ బ్యాండ్ 3



హైదరాబాద్: శ్రావణ పౌర్ణమి సందర్భంగా జరుపుకునే పర్వదినం రాఖీ పండుగకు సరికొత్త బ్యాండ్ 3ని విడుదల చేసినట్టు హానర్ ప్రకటించింది. అన్నదమ్ముల అనుబంధానికి గుర్తుగా చెప్పుఉనే ఈ పండగనాడు 3 విభిన్న రకాల రంగుల్లో ఈ బ్యాండ్లను విడుదల చే11శామని, బ్లాక్, డైనమిక్ ఆరంజ్, క్లాసిక్ నావీ బ్లూ రంగుల్లో ఇవి మార్కెట్లో సిద్ధంగా ఉన్నాయని, అమెజాన్ డాట్ ఇన్ నుంచి కొనుగోలు చేయవచ్చని సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. గుండె కొట్టుకునే వేగం నుంచి, ఎంత దూరం నడిచామన్న విషయాన్ని కూడా తెలుసుకోవచ్చని వెల్లడించింది.

13 లక్షల మైలురాయిని దాటిన హ్యుందాయ్



న్యూఢిల్లీ: హ్యుందాయ్ ఐ 10, ఎలైట్ ఐ 20, క్రెడ్ తదితర హ్యుందాయ్ బ్రాండ్ కార్ల అమ్మకాలు గణనీయంగా పెరుగుతూ ఉండటంతో హ్యుందాయ్ అమ్మకాలు 13 లక్షల మైలురాయిని అధిగమించాయి. ఇండియాలో రెండో అతిపెద్ద కార్ల తయారీ సంస్థగా ఉన్న హ్యుందాయ్, ఈ ఘనతను సాధించడం పట్ల సంస్థ ఎండీ వైకే కూ స్పందిస్తూ, కస్టమర్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, తమ చానల్ పార్టనర్స్ ఈ విజయంలో కీలకమని అన్నారు. హ్యుందాయ్ కార్లను వినియోగిస్తున్న కస్టమర్ల నమ్మకమే సంస్థ ఎదుగుదలకు కారణమని తెలిపారు.

12 శాతం మార్కెట్ వాటా లక్ష్యం: విడియోకాన్



హైదరాబాద్: ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 1600 కోట్ల విలువైన అమ్మకాలను సాధించడం ద్వారా, భారత గృహోపకరణాల మార్కెట్‌లో 12 శాతం వాటాను నమోదు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్టు విడియోకాన్ ప్రకటించింది. టాప్‌లైన్ ఆదాయ, రూ. 195 కోట్లతో ప్రస్తుతం ఉన్నామని పేర్కొన్న సంస్థ టెలికం విభాగం సీఈఓ బాలి, మార్కెట్‌లో సంస్థ శక్తిసామర్థ్యాలను అనుసరించి విస్తరణ ప్రణాళికలను అమలు చేయనున్నామని తెలిపారు. బీఎఫ్ఎస్ఐ ఇ–కామర్స్, రిటైల్, మీడియా ఎంటర్‌టెయిన్‌మెంట్, టూరిజం, వెల్‌నెస్, ఎడ్యుకేషన్ తదితర రంగాల్లో తాము సేవలందిస్తున్నట్టు పేర్కొన్నారు. మార్కెట్ పరిమాణంలో 82 శాతంగా సుమారు రూ.14,000 కోట్ల విలువతో ఏ2పీ ఎస్ఎంఎస్ అనేది ఎంటర్‌ప్రైజ్ కమ్యూనికేషన్ మార్కెట్‌లో ఆధిక్యతను చాటుకుంటున్నామని ఆయన తెలిపారు.

ఎల్ అండ్ టీకి భారీ ఆర్డర్: ఇంజనీరింగ్ మేజర్ లార్సన్ అండ్ టర్బో భారీ ఆర్డర్‌ను దక్కించుకుంది. విదేశీ ప్రభుత్వంనుంచి వేలకోట్ల విలువైన ప్రాజెక్టును సాధించింది. మారిషస్ ప్రభుత్వం ఆధ్వర్యంలోని మెట్రోఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ నుంచి ఈ భారీ ఆఫర్ కొట్టేసింది. రెలు ఆధారిత పట్టణ రవాణా వ్యవస్థ రూపకల్పన,మరియు నిర్మాణానికిగాను రూ. 3,375 కోట్ల రూపాయల కాంట్రాక్టును గెలుచుకుంది. ఇది తమకు చాలా కీలకమైన ఆర్డర్‌ని ఎల్ అండ్ టీ బిఎస్ఇ ఫైలింగ్ లో తెలిపింది. ఆఫ్రికన్ ద్వీప దేశంలో సమీకృాఎత లెట్ రెలు ఆధారిత రవాణా వ్యవస్థకు ప్రధాన వురోగతి ఈ ఒప్పందమని పేర్కొంది. 26 కిలోమీటర్ల మార్గం క్యూరీపైప్‌తో పోర్ట్ లూయిస్లోని ఇమ్మిగ్రేషన్ స్క్వేర్ కు అనుసంధానిస్తుందని తెలిపింది.

2017 జూన్ వరకూ 596 వెబ్‌సైట్లను బ్లాక్ చేసిన నరేంద్ర మోడీ సర్కారు



న్యూఢిల్లీ: 2017 జూన్ వరకు దేశ యువతను తప్పు దారి పట్టిస్తున్న 596 వెబ్‌సైట్లను 735 సోషల్ మీడియా లింక్లను బ్లాక్ చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. వీటిలో దేశ విద్రోహ శక్తులను ప్రోత్సహిస్తున్న వెబ్‌సైట్లు, లింకులు కూడా ఉన్నాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ సహాయ మంత్రి పీపీ చౌదరి తెలిపారు. లోక్సభకు లిఖిత పూర్వకంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. వివిధ కోర్టుల ఆదేశం మేరకు, నిపుణుల సలహాల మేరకు ఈ వెబ్సైట్లను బ్లాక్ చేశామని మంత్రి తెలియజేశారు. సాంకేతికతకు అవధులు లేకపోవడం వల్ల చాలా మంది అనైతిక కార్యకలాపాలకు పాటుపడుతున్నారని, వారందరి మీద ప్రభుత్వం నిఘా ఉంచిందని ఆయన చెప్పారు.

షేవింగ్ క్రీమ్ బాగాలేదని షారూఖ్, ఎఫ్‌అండ్‌డీకి నోటీసులు

న్యూఢిల్లీ: ఎండార్స్ మెంట్లు చేజిక్కించుకోవడంలో బాలీవుడ్ బాద్షా షారూఖ్ ఖాన్ ను మించినవారు లేరంటే అతిశయోక్తికాదు. దుస్తులు, డ్రింకులు, క్రీములు, ఈకామర్స్ వెబ్ సైట్లు, షావూలు, షేవింగ్ క్రీములు, హెల్త్ డ్రింక్స్ ఇలా విభాగం ఏదైనా షారూఖ్ ఖాన్ యాడ్ లో ఉండాల్సిందే. అలాగే షారూఖ్ ఖాన్ ను బాగా అభిమానించే మధ్యప్రదేశ్ కు చెందిన రాజ్ కుమార్ పాండే అనే వ్యక్తి టీవీలో ప్రసారమయ్యే యాడ్ ను చూసి షేవింగ్ క్రీమును కొనుక్కుని వాడారు. అయితే షారూఖ్ ఆ యాడ్ లో చెప్పినట్టు ఇండియా నంబ్ర్ వ్న్ షేవింగ్ క్రీమ్ నే అతను కొనుగోలు చేసి వాడడం ప్రారంభించాడు. అయితే ఆ షేవింగ్ క్రీమ్ వాడడం వల్ల అతని ముఖంపై రాషెస్ వచ్చాయి. దీంతో ఆయన ప్రభుత్వాసుపత్రిలో ముఖంపై ఏర్పడ్డ మచ్చలకు చికిత్స తీసుకుంటున్నారు. దీనిపై ఆగ్రహానికి గురైన ఆయన షారుక్‌పై ఫిర్యాదు చేశాడు.

ఆఫర్ల వెల్లువతో వచ్చేస్తోంది అమెజాన్ 'గ్రేట్ ఇండియన్ సేల్'



న్యూఢిల్లీ: ప్రముఖ ఈ–కామర్స్ దిగ్గజం అమెజాన్ ఈ సంవత్సరం 'గ్రేట్ ఇండియన్ సేల్' ను 9వ తేదీ అర్ధరాత్రి 12 గంటల నుంచి 12వ తేదీ అర్ధరాత్రి 11.59 గంటల వరకూ నిర్వహిస్తామని ప్రకటించింది. ప్రతి సంవత్సరమూ తాము ప్రతిష్ఠాత్మకంగా దీన్ని నిర్వహిస్తున్నామని, ఈ సేల్ లో భాగంగా గతంలో ఎన్నడూ ఇవ్వనన్ని బ్లాక్ బస్టర్ డీల్స్ ను కస్టమర్ల ముందుకు తీసుకు వస్తున్నామని, ప్రైమ్ మెంబర్ల కోసం ప్రత్యేక డీల్స్ ఉంటాయని తెలిపింది. వీరి కోసం టాప్ డీల్స్ మిగతా వారితో పోలిస్తే 30 నిమిషాలు ముందే అందుబాటులో ఉంటాయని తెలిపింది. అపెరల్, స్టోరేజ్ హోమ్ విభాగాల్లో 'అమెజాన్ పే బ్యాలెన్స్ ఓన్లీ డీల్స్' పేరిట 10 నుంచి 15 శాతం క్యాష్ బ్యాక్ అందిస్తామని తెలిపింది. ఎస్బీఐ బ్యాంకు కార్డులను వినియోగించి యాప్ ద్వారా కొనుగోలు చేస్తే 15 శాతం, వెబ్ సైట్ ద్వారా అయితే 10 శాతం క్యాష్ బ్యాక్ ఇస్తామని, యాప్ లో కొనుగోలు చేసే కస్టమర్లకు ట్రావెల్ ట్రిప్స్ ను బహుమతిగా అందిస్తామని పేర్కొంది. ఈమెయిల్ గిఫ్ట్ కార్డులపై 5 శాతం క్యాష్ బ్యాక్, బుక్ మై షో, క్లియర్ ట్రిప్ వంటి గిఫ్ట్ కార్డులపై 20 శాతం తగ్గింపును ఇవ్వనున్నట్టు పేర్కొంది. ఆపిల్, వన్ ప్లస్, శాంసంగ్, యూఎస్‌బీ, ప్యూమా, అదిదాస్, రాంగ్లర్, టైటాన్, మార్క్స్ అండ్ స్పెన్సర్, అమెరికన్ టూరిస్టర్, లెనోవో, హెచ్‌పీ, మెకాఫీ తదితర కంపెనీల బ్రాండ్లపై ఆకర్షణీయ డీల్స్ ఉంటాయని వెల్లడించింది.

5వ వార్షికోత్సవాన్ని ప్రకటించిన గోడాడీ



హైదరాబాద్: చిన్న, స్వతంత్ర వెంచర్ల ప్రపంచపు అతిపెద్ద క్లౌడ్ పాట్‌ఫామ్ గోడాడీ తెలుగు రాష్ట్రాల్లో విజయవంతమైన వృద్ధిలో కస్టమర్ల కీలకపాత్రను గుర్తు చేసుకంటూ తన ఐదో వార్షికోత్సవాన్ని నిర్వహించింది. 2012లో ప్రారంభమైన సంస్థ ప్రస్తుతం 7.5 లక్షలకు పైగా వ్యాపారులు ఆన్‌లైన్‌లో తమ విక్రయాలు పెంచుకునేందుకు సహకరిస్తోందని సంస్థ వెల్లడించింది. ఈ ఐదేళ్ళ మైలురాయిని పురస్కరించుకొని కస్టమర్ గివ్‌బ్యాక్ కార్యక్రమాన్ని ప్రకటించింది. ఇందులో భాగంగా ప్రోడక్ట్ రెన్యువల్స్‌పై 40 శాతం వరకూ డిస్కౌంట్‌లను అందించనున్నట్టు తెలిపింది. కస్టమర్ సెలెబ్రేషన్ ప్రోగ్రామ్‌ను తమ వ్యాపారులు, వారి కుటుంబాల కోసమే ఉద్దేశించినట్టు సంస్థ సీఈఓ సతీష్ డోలా వెల్లడించారు.

వింటర్ కలెక్షన్‌ను ఆవిష్కరించిన మ్యాక్స్ ఫ్యాషన్స్

హైదరాబాద్: భారతదేశపు అతిపెద్ద ఫ్యాషన్ బ్రాండ్ మ్యాక్స్ ఫ్యాషన్స్, హైదరాబాద్‌లో తమ ఆటమ్, వింటర్ కలెక్షన్లను ప్రదర్శించింది. ఈ సీజన్‌లో యూత్ ఇష్టపడే ఎన్నో రకాల వినూత్న శ్రేణి దుస్తులను తాము సిద్ధం చేసినట్టు ఈ సందర్భంగా మ్యాక్స్ ఫ్యాషన్స్ ఏవీపీ వివేక్ శర్మ పేర్కొన్నారు. ఈ నూతన కలెక్షన్‌ను ఆవిష్కరిస్తున్నందుకు తనకెంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. నలుగురి మధ్యా అత్యంత ఆకర్షణీయంగా కనిపించేందుకు ఈ దుస్తులు సహకరిస్తాయని అన్నారు. అందరికీ అందుబాటు ధరల్లో దేశవ్యాప్తంగా ఉన్న అన్ని బ్యాక్స్ ఫ్యాషన్స్ స్టోర్స్‌లో ఇవి లభిస్తాయని ఆయన అన్నారు.





ఫాతిమా వైద్య కళాశాల విద్యార్థులకు అన్యాయం చేయం

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : కడపజిల్లాలోని ఫాతిమా వైద్య కళాశాల విద్యార్థులకు అన్ని విధాలుగా న్యాయం చేయడానికి అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చురుకుగా పరిశీలించింది. మైనారిటీ కళాశాల, విద్యార్థినుల భవిష్యత్తు అనే రెండు ప్రధాన అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక బాధ్యతగా భావించి చిత్తశుద్ధితో సమస్యను పరిష్కరించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. అందుకు ఢిల్లీకి 3 సార్లు స్వయంగా వెళ్లి విషయ తీవ్రతను కేంద్రానికి చెప్పామని, వైద్య విద్య కష్టసాధ్యమైందన్నారు. అందుకే వైద్య విద్యార్థుల అభిప్రాయాలను వారి తల్లిదండ్రులు సూచనలు విజ్ఞప్తులను ఎప్పటికప్పుడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా తాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి సకాలంలో తీసుకువెళ్లానని, ఎప్పుడు వెనకాడలేదని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితులలోనైన సమస్య పరిష్కరించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు గట్టి ఆదేశాల మేరకు ఫాతిమా కళాశాల విద్యార్థుల అంశాన్ని కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు తో పాటు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) దృష్టికి స్వయంగా తీసుకువెళ్లి న్యాయం జరిగేందుకు గట్టి ప్రయత్నం చేశానన్నారు. ఎన్నో ప్రయాసలకు ఓర్చి ఈ అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి విద్యార్థులకు న్యాయం చేయడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదన్నారు. అంతేకాదు ఫాతిమా వైద్య కళాశాల విద్యార్థులు, యాజమాన్యం కు సుప్రీంకోర్టు, హైకోర్టులో గట్టి ఎదురు దెబ్బ తగిలిందని, ఫాతిమా కళాశాల విషయంలో నిబంధనల పరిధిలోనే అన్ని అంశాలను పరిశీలించినట్టు ఎంసీఐ తెలిపి ంది. సాంకేతిక కారణాల, ఎంసీఐ నిబంధనలు, కోర్టు తీర్పుల కారణంగా ఇప్పుడు ప్రభుత్వం ఏమి చేయగల స్థితిలో లేదు. ఫాతిమా కళాశాల విద్యార్థులు ఇది అర్థం చేసుకోవాలి. ఇందుకోసమే ఫాతిమా కళాశాలకు విద్యార్థులు గతంలో చెల్లిం చిన ఫీజులను తిరిగి ఇప్పించితే కొంతైనా న్యాయం జరుగుతుందని మనసా వాచా మేము భావించామని, ఇందులో మంచి వెతకాలి కానీ విమర్శలు, ఆరోపణలు చేయడం ఎవరికీ మంచిది కాదని ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ స్పష్టం చేశారు.

మొదటి పేజీ తరువాయి


క్షుద్ర రాజకీయాల కాంగ్రెస్

బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిందిపోయి చిల్లర, మల్లర రాజకీయాలు చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. ప్రగతిభవన్‌లో మంత్రులు జగదీష్‌రెడ్డి, తుమ్మలనాగేశ్వరరావులతో కలిసి సుదీర్ఘంగా విలేకరులతో మాట్లాడారు. తెలంగాణకు విలన్ నెంబర్ వన్ కాంగ్రెస్‌పార్టీయేనని విరుచుకుపడ్డారు. నాటినుంచి నేటి వరకూ రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ఫజల్‌అలీ కమిషన్ ప్రతిపాదనలు భిన్నంగా తెలంగాణను తీసుకువెళ్లి ఆంధ్రలో తొలి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ విలీనం చేస్తే, 1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ఆయన కూతురు ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ అణిచివేశారన్నారు. 400 మందిని కాల్చిచంపి, వందలాదిమందిపై పీడీయాక్టులు బనాయించిన ఘనత కాంగ్రెస్‌పార్టీదేనని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌పార్టీ నేతలు ప్రాజెక్టులను అడ్డుకుని ఏమి సాధిస్తారని కేసీఆర్ ప్రశ్నించారు. కొత్తగా సాధించుకున్న రాష్ట్రంలో రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేవిధంగా కాంగ్రెస్‌నేతలు చేస్తున్న కార్యక్రమాల్ని దేశంలో ఎక్కడా లేని విచిత్రమైన పరిస్థితిని తెలంగాణలో నెలకొందన్నారు. కాంగ్రెస్ పార్టీనేతలు దివాళకోరు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన విద్యుత్ క్రమబద్ధీకరణ ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేయడం వెనుక కాంగ్రెస్ హస్తం ఉందని ముఖ్యమంత్రి ఆరోపించారు. తెలంగాణ కోసం కాంగ్రెస్ నేతలు ఒక్క రోజు కూడా చిత్తశుద్ధితో ఉద్యమం చేయలేదన్నారు. కాంగ్రెస్ నేతలను ప్రజలే తిరస్కరించారన్నారు. తెలంగాణ వచ్చిన కొత్తలో తమకే అధికారం వస్తుందని కాంగ్రెస్ ఆశించి, అధికారం రాకపోవడంతో తెలంగాణ అభివృద్ధి చెందకుండా ప్రతి విషయంలో కాలు అడ్డం పెడుతున్నదని ఆయన విమర్శించారు. తెలంగాణ కు ఒక్క రూపాయి కూడా ఇవ్వమని ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొంటే, కాంగ్రెస్ నాయకులు మారుమాట్లాడలేదని గుర్తు చేశారు. అటువంటి



కాంగ్రెస్‌నేతలు ఇసుక విధానంపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లలో 50 కోట్ల ఇసుక ఆదాయాన్ని తీసుకురాలేని కాంగ్రెస్‌నేతలు, మూడేళ్లలో వెయ్యికోట్ల ఆదాయం తీసుకువచ్చిన తమపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. విద్యుత్ ఉద్యోగుల విలీనాన్ని అడ్డుకొని వాళ్ల ఉసురును కాంగ్రెస్ నాయకులు పోసుకున్నారన్నారు. సింగరేణి వారసత్వ ఉద్యోగాలను కాంగ్రెస్‌నేతలు అడ్డుకున్నరన్నారు. కాంగ్రెస్ తీరు చూస్తుంటే బాధేస్తున్నదని అన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందుతుంటే కాంగ్రెస్ నేతలకు కన్ను కుడుతున్నదని కేసీఆర్ విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్ఎంఆర్‌ల పేరిట కాంట్రాక్టు ఉద్యోగాలను తెరపైకి తెస్తే, దాన్ని తెలుగుదేశం ప్రభుత్వం పెంచిపోషించిందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని టీఆర్ఎస్ ప్రభుత్వం భావిస్తుంటే కాంగ్రెస్‌నేతలు అడుగడుగునా అడ్డుపడుతున్నారని చెప్పారు. రెగ్యులరైజ్ చేసేందుకు కోర్టు అభ్యంతరం చెబుతున్న నేపథ్యంలో, వారికి జీతాలు పెంచి ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హోంగార్డులకు రూ. 3 వేల జీతం ఇచ్చారని ఆయన ఈసందర్భంగా గుర్తు చేశారు. అర్థాకలితో హోంగార్డులు పని చేస్తున్న తీరును తానే స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లానని గుర్తు చేశారు. వైఎస్‌హయాంలోలో ఒకసారి, కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో మరొకసారి హోంగార్డుల జీతాలను పెంచారన్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 12వేలకు హోంగార్డుల జీతాలు పెంచామని గుర్తు చేశారు. విద్యుత్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎన్నో కష్టాలుపడుతున్నరన్న కేసీఆర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నుంచి కాంట్రాక్టర్లు 15 శాతం కమిషన్ తీసుకుంటున్నారని తెలిపారు. కాంట్రాక్టర్ల దోపిడి నుంచి విద్యుత్ ఉద్యోగులకు కాపాడటానికే వాళ్లను డిపార్ట్ మెంట్ కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చామని, తప్ప వాళ్లను రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయలేదన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులది విలీనం తప్ప క్రమబద్ధీకరణ కాదన్నారు. నాలుగు డిస్కంలతో మాట్లాడి విద్యుత్ ఉద్యోగులకు న్యాయం చేశామన్నారు. హైలీ స్కిల్డ్ వాళ్లకు జీతం రూ. 21,784 ఉంటే కోర్టు 22 వేలు చేసిందని, కోర్టు స్ఫూర్తితో తాము వాళ్లకు 23 వేలు ఇవ్వదల్చుకున్నామని సీఎం తెలిపారు. స్కిల్డ్ వాళ్లకు కోర్టు రూ. 18 వేలు ఇవ్వాలంటే, తాము రూ. 19 వేలు ఇవ్వడానికి రెడీగా ఉన్నామన్నారు. సెమీ స్కిల్డ్ వాళ్లకు రూ. 16 వేలు, అన్ స్కిల్డ్ వాళ్లకు రూ. 14 వేలు ఇవ్వాలని నిర్ణయించినట్లు సీఎం ప్రకటించారు. నిబంధనలకు లోబడే హైకోర్టు తీర్పు ఇచ్చిందని, రెగ్యులరైజేషన్ కరెక్ట్ కాదని ఇదివరకే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని సీఎం గుర్తు చేశారు.

ముందస్తు ఎన్నికల వేడి?



మాత్రం జూన్ నుంచి ఎన్నికల మంటపుట్టింది. నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిసు జారీ చేసినప్పటి ఏపీలో ఎన్నికల జ్వరం అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ పుట్టింది. దీంతో ఏపీలో మాత్రం అప్పుడే ఎన్నికల హీట్ మొదలైంది. అధికార పార్టీ ఇప్పటికే సమన్వయ కమిటీలు, సమావేశాలంటూ ఎన్నికల కసరత్తుకు శ్రీకారం చుట్టారు. నేతలను ఎన్నికలకు చంద్రబాబు సమాయత్తం చేస్తున్నారు. ఇదిలావుంటే... మరో రెండు పార్టీలు కూడా ఎన్నికల కోసం అప్పుడే రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ 2019లో అధికారమే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తోంది. ప్లీనరీ వేదికగా కార్యాచరణ రూపొందించుకున్న పార్టీ అధ్యక్షుడు జగన్... నవరత్నాల పేరుతో ప్రజల్లోకి వెళ్లేందుకు రెడీ అయ్యారు. అక్టోబర్ 27 నుండి రాష్ట్రంలో పాదయాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే... వైసీపీ రూపొందించిన పథకాలపై ప్రజల్లో చర్చ జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇక పాదయాత్ర మొదలయ్యే నాటికి పార్టీ కమిటీలు, సభ్యత్వ నమోదులాంటి కార్యక్రమాలన్నీ పూర్తి చేయనున్నారు.

అక్టోబర్ నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి పవన్ :ఇక తాజాగా జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కూడా అక్టోబర్ నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తానని ప్రకటించాడు. ఇప్పటికే పార్టీ కోసం జనసైనికుల ఎంపిక చేపట్టిన జనసేనాని... ఇకపై ప్రజల్లోనే ఉంటానని స్పష్టం చేశాడు. తన సినిమాలన్నీ పూర్తి చేసుకుని.. ముందుకు సాగేందుకు ప్లాన్ చేస్తున్నాడు. వరుస పర్యటనలు, సమావేశాలతో ప్రజల్లోకి రావడంతో పాటు.. అభిమానించే వారంతా సహకరిస్తే పాదయాత్ర కూడా చేస్తానని ప్రకటించాడు. ఇక ఇప్పటికే ప్రజా సమస్యలపై దృష్టి సారించిన జనసేనాని... సమస్యల పరిష్కారం కోసం ఆయా ప్రాంతాల్లోని మేధావులు, ప్రజాసంఘాల నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మొత్తానికి ఇద్దరు యువనేతలు అక్టోబర్ నుంచి ప్రజల్లోకి రానుండడంతో రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వేడెక్కనుంది. అయితే... ప్రజలను ఆకట్టుకునేందుకు వారు రచించే వ్యూహాలు ఎంతవరకు సక్సెస్ అయితాయో వేచిచూడాలి.

తెలంగాణాలో...

తెలంగాణాలో అధికారపార్టీని టార్గెట్ చేస్తూ ప్రతిపక్షపార్టీలు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీలు ప్రజల వద్దకు వెళ్తున్నాయి. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీ 'కుటుంబపాలన'ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విపక్షపార్టీలు సన్నద్ధం అవుతున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్‌పార్టీ అధిష్టానవర్గం తెలంగాణాలో అధికారం ఛేజిక్కించుకునేందుకు ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలుస్తున్నది. ఇందులో భాగంగానే పార్టీ ఇంచార్జి దిగ్విజయ్‌సింగ్‌ను తప్పించినట్లు ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సైతం జనవరిలోగా మారుస్తారన్న వార్తలు పార్టీలో వినిపిస్తున్నాయి. పార్టీ సీనియర్ నేత జానారెడ్డి అధిష్టాన నేతలతో నిత్యం సంప్రదింపులు కొనసాగిస్తున్నారని, జానారెడ్డి నేతృత్వంలోనే ఎన్నికలకు వెళ్లనున్నట్లు ఆపార్టీలోని కొంతమంది నేతలు పేర్కొంటున్నారు. ఎన్నికల 'పీసీసీ'కార్యవర్గాన్ని సైతం త్వరలోనే ప్రకటిస్తారన్న ఊహగానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉండగా సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో ఇసుక లారీలను తగులబెట్టిన సంఘటనలలో దళితులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడాన్ని కాంగ్రెస్‌పార్టీ రాజకీయంగా ఉపయోగించుకునేందుకు వ్యూహరచన చేసింది. ఇందులో భాగంగానే బాదిత దళిత కుటుంబాలకు బాసటగా నిలువాలని, బాధిత కుటుంబీకులను మాజీ లోక్‌సభ స్పీకర్ మీరాకుమారిని తీసుకొచ్చి పరామర్శించినట్లు తెలుస్తున్నది.

టీడీపీ ఒకే ఒక్కడు:తెలంగాణాలో తెలుగుదేశంపార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ఒకే ఒక్కడు ప్రయత్నం చేస్తున్నాడు. అధికార టీఆర్ఎస్‌పార్టీపై యుద్ధం ప్రకటించారు. పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు ఎ.రేవంత్‌రెడ్డి పార్టీని బలోపేతం చేయడానికి ఓ పక్క ప్రయత్నిస్తూ, మరో పక్క అధికారపార్టీతో రాజీలేని పోరాటం చేస్తున్నారు. పార్టీలోని మిగతా నేతలు మొక్కుబడిగా కార్యక్రమాలకు హాజరవుతున్నా రేవంత్‌రెడ్డి మాత్రం మొక్కవోని ధైర్యంతో సర్కారు ప్రజావ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఈయనకు చేదోడు వాదోడుగా టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చిలుకామధుసూధన్‌రెడ్డి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో విద్యార్థుల సమస్యల పరిష్కారాన్ని ఏజెండాగా తీసుకొని ప్రతి నిత్యం ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈయనకు పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సంపూర్ణమద్దతు పలుకుతున్నారు. రేవంత్‌రెడ్డి చేస్తున్న ఆందోళన కార్యక్రమాలకు టీఎన్ఎస్ఎఫ్ కూడా సంపూర్ణ మద్దతు పలుతోంది. ఇప్పటికే మంత్రుల నియోజకవర్గాలలో పాదయాత్ర నిర్వహించి ప్రజాసదస్సులునిర్వహించిన రేవంత్‌రెడ్డి ఇక రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర కొనసాగించేందుకు నిర్ణయించినట్లు సమాచారం. పార్టీ మహానాడు జరిగి రెండు నెలలు పూర్తికావస్తున్నా పార్టీ కొత్తకార్యవర్గం ఎంపిక చేయలేదు. త్వరలో పార్టీ రాష్ట్ర కార్యవర్గం ప్రకటించి ఎన్నికలకు వెళ్లనున్నట్లు సమాచారం.

సర్కరుపై ఒంటికాలుతో లేస్తున్న బీజేపీ

దక్షిణాధిలో అధికారంమే లక్ష్యంగా బీజేపీ ప్రయత్నాలను మొదలుపెట్టింది. ఇందులో భాగంగా కర్నాటక తర్వాత ఎన్నికలు జరగనున్న తెలంగాణ, ఏపీపై దృష్టిపెట్టింది. ఏపీలో ప్రభుత్వంలో భాగస్వామ్యంగా కొనసాగుతున్న బీజేపీ వచ్చే ఎన్నికల్లో ఎవరితో పొత్తుకు వెళ్తుందోనని ఆ పార్టీ నేతల్లో నెలకొంది. తెలంగాణాలో మాత్రం రాష్ట్ర సర్కారుపై ఆ పార్టీ ఒంటికాలుతో లేస్తున్నది. ప్రజా సమస్యలపై పోరాటం నిర్వహిస్తూ ప్రజల్లో మమేకం అయ్యేందుకు రాష్ట్రానికి చెందిన నేతలు కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.

ఎన్నికల టీఎంపై సీఎం కసరత్తు

వచ్చే సాధారణ ఎన్నికల కోసం తెలంగాణ రాష్ట్రసమితి ఇప్పటి నుంచే సన్నద్దం అవుతోంది. ఇంకా 20నెలలు మాత్రమే గడువున్నందున పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు వీలుగా జిల్లాల వారీగా త్వరలో సమీక్ష సమావేశాలు నిర్వహించి ఎన్నికల టీంను రూపొందించే పనిలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పడ్డట్టు సమాచారం. నియోజకవర్గాల పునర్విభజన లేదని స్పష్టం కావడంతో ప్రస్తుతమున్న నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులను ఎన్నికల కోసం ఇప్పటి నుంచి సన్నద్ధం చేయనున్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక జిల్లాల వారీగా పార్టీ అంశాలపై సీఎం ఇంతవరకూ సమీక్షలు జరపలేదు. కొత్త జిల్లాల ఏర్పాటు సందర్భంగా మాత్రమే జిల్లాల నేతలతో సమావేశాలు జరిగాయి. తాజా పరిణామాల నేపథ్యంలో జిల్లాల వారీగా పార్టీ అంశాలను ప్రత్యేకంగా చర్చించేందుకు ప్రత్యేక సమావేశాలను జరపాలని భావిస్తున్నారు. సత్వరమే రాష్ట్ర కమిటీని, నియోజకవర్గ కమిటీలను ప్రకటించడంతో పాటు నియమిత పదవుల భర్తీ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు సమాచారం. ఆగస్టు మూడోవారం నుంచి సమీక్ష సమావేశాలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు పార్టీ సీనియర్‌నేతలు పేర్కొంటున్నారు.

తనను తాను కాల్పించుకున్న విక్రమ్ గౌడ్ అరెస్ట్

జీహెచ్ఎంపీ ఎన్నికల్లో జాంబాగ్ డివిజన్ నుంచి పోటీచేశారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీచే యాలనుకుంటున్న ఆయన.. నియోజకవర్గంలోని ప్రజలకు తనపై సానుభూతి కలగలాలని భావించాడు. అదే సమయంలో విరోధులు తన జోలికి రాకుండా గట్టి షాక్ ఇవ్వాలనుకున్నాడు. రకరకాలుగా ఆలోచించి, చివరికి అతడు ప్లాన్ ను ఓకే చేసుకున్నాడు. అటుపై షూటర్లకోసం వెతుకులాడాడు. ఆ క్రమంలోనే విక్రమ్.. తనకు పరిచయస్థుడైన అనంతపురం జిల్లా కదిరి వాసి గోవిందరెడ్డిని సంప్రదించాడు. ఇంతకుముందు ఇలాంటివి చేసి ఉండకపో వడంతో గోవింద్ నందకుమార్ అనే వ్యక్తి(ఇతనికి 7 కేసుల్లో ప్రమేయం ఉంది)ని సంప్రదించాడు. రూ.50 లక్షలకు బేరం కుదిరింది. తుపాకుల కోసం కదిరికే చెందిన షేక్ అహ్మద్, బాబుజాన్‌లను సంప్రదించగా, వారు.. ఇండోర్(మధ్యప్రదేశ్)కు చెందిన రియాజ్ పేరును సూచించారు. వెంకటరమణ అనే మరో వ్యక్తిని వెంటపెట్టకుని గోవింద్, నందూ, అహ్మద్‌లు విమానంలో ముంబై మీదుగా ఇండోర్ వెళ్లి, రియాన్‌ను కలిసి 30 వేలు చెల్లించి, తుపాకిని కొన్నారు. మొత్తం వ్యవహారాన్ని ఎప్పటికప్పుడు విక్రమ్‌గౌడ్ మానిటర్ చేస్తూనేవచ్చాడు.ఇండోర్ నుంచి తెప్పించిన తుపాకిని విక్రమ్ తన ఇంట్లోనే ఉంచుకున్నాడు. నిత్యం గ్యాంగ్‌తో హత్యాయత్నం ఎలా చెయ్యాలనేది చర్చించేవాడు. ఈ క్రమంలోనే 26 తేది రాత్రి ఫిలింనగర్‌లోని విక్రమ్‌గౌడ్ ఇంటికి గ్యాంగ్ మొత్తం వచ్చింది. ఆ రోజే కాల్పులు జరగాల్సిఉంది. కానీ గ్యాంగ్‌లోని గోంవింద్, నందులు కాస్త తటపటాయించడంతో టాస్క్ వాయిదా పడింది. ఒక దశలో మేం చెయ్యలేమని వాళ్లు చేతులెత్తేశారు. దీతో విక్రమ్ ఖంగుతిన్నాడు. ఆ తర్వాత గౌస్ అహ్మద్ సలహా మేరకు ఇండోర్ నుంచి రియాజ్ ను రప్పించి, ప్లాన్ అమలు చేయాలనుకున్నారు. స్వస్థలం పులివెందుల(కడప జిల్లా)కు వెళ్లిపోయిన నందకుమార్.. రియాజ్ వస్తున్న విషయం తెలుసుకుని తిరిగి హైదరాబాద్ వచ్చేశాడు.

ఇదిలావుండగా 27 రాత్రి, 28 తెల్లవారుజామున పథకం అమలు చేశారు. ఈ క్రమంలో ఎవరైనా అడ్డొస్తే ఏం చెయ్యాలో విక్రమ్‌గౌడ్ తన గ్యాంగ్ సభ్యులకు ముందే చెప్పాడు. తన భార్య అడ్డొస్తే ఆమెపై ఒక రౌండ్ పేల్చాలని,



వాచ్‌మెన్ వచ్చినా అదేపని చేయాలని విక్రమ్ సూచించాడు. రియాజ్ ఇంట్లోకి వెళ్లగా, అహ్మద్ బైక్ స్టార్ట్ చేసి రెడీగా ఉన్నాడు. వాళ్లిద్దరినీ అక్కడి నుంచి తప్పించేందుకు నందూ కారుతో జూబ్లీహిల్స్ రోడ్డు వద్ద వెయిట్ చేశాడు. స్వయంగా విక్రమ్‌గౌడ్ తీసుకొచ్చి ఇచ్చిన తుపాకితో రియాజ్.. మొదట ఎడమ భుజంపై కాల్చాడు. దెబ్బకు విక్రమ్ సోఫాలో కూలబడ్డాడు. విక్రమ్ చెయ్యి సరిగా ఎత్తలేక పోవడంతో భుజంలోకి వెళ్లాల్సిన రెండో బుల్లెట్.. కడుపులోకి దూసుకెళ్లింది. రియాజ్ మూడో తూటా పేల్చడానికి ప్రయత్నించగా.. తుపాకి మెరాయించింది. ఇక చేసేదేమీలేక ప్లాన్ ప్రకారం అక్కడి నుంచి పలాయానం చిత్తగించాడు. కాల్పుల అనంతరం గాయపడ్డ విక్రమ్ గౌడ్‌ను అతని భార్య షిఫాలి ఆస్పత్రిలో చేర్పించింది. అయితే, కాల్పులు ఎలా జరిగాయనేదానిపై విక్రమ్ ఆమెకు ముందే ఓ కట్టుకథ చెప్పడంతో, ఆమె కూడా అదే విషయాలను పోలీసులకు చెప్పారు. ఆమె చెప్పిన విషయాల్లో కొన్ని విరుద్ధంగా తోచడంతో అధికారులు తమదైన శైలిలో విక్రమ్‌ను ప్రశ్నించారు. విచారణలో బ్రేకైపోయిన విక్రమ్.. ప్లాన్ మొత్తాన్ని పోలీసుల ముందు కక్కేశాడు. దీంతో విక్రమ్‌గౌడ్‌ను ఏ1గా, కాల్పులు జరిపిన రియాజ్‌ను ఏ2గా పేర్కొంటూ మొత్తం 9 మందిపై పోలీసులు కేసు నమోదుచేశారు. వీరిలో ఆరుగురు అరెస్ట్‌కాగా, మిగిలినవారి కోసం గాలిస్తున్నట్లు హైదరాబాద్ కమిషనర్ మహేందర్ రెడ్డి చెప్పారు.కాగా విక్రమ్ క్రైమ్ ప్లాన్ గురించి ఆయన భార్య షిఫాలికి ఏమీ తెలియదని సీపీ మహేందర్‌రెడ్డి వివరించారు. కొద్ది రోజులుగా తన భర్త ఆందోళనలో ఉన్న విషయం గుర్తించానని షిఫాలి పోలీసు విచారణలో తెలిపనట్లు సీపీ వెల్లడించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విక్రమ్‌ను.. డిశ్చార్జి కాగానే అరెస్ట్ చేస్తామని తెలిపారు.

నాలుగు నెలల క్రితమే ప్లాన్..


ఈ కాల్పుల కేసుకు సంబంధించిన వివరాలను సీపీ మీడియాకు వెల్లడిస్తూ.. ఈ ఘటనకు సంబంధించిన ప్రణాళిక నాలుగు నెలల క్రితమే రూపొందించినట్టు తెలిపారు. ఘటన అనంతరం నిందితుల కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తృత గాలింపులు చేపట్టినట్టు తెలిపారు. విక్రమ్‌తో కలిపి ఆరుగురు నేరస్థులు తమ కస్టడీలో ఉన్నట్టు చెప్పారు. గాయ పరచుకుంటే తన నియోజకవర్గంలో సానుభూతి వస్తుందని విక్రమ్‌గౌడ్ భావించారనీ, తనతో ఆర్థిక లావాదేవీలు ఉన్న వ్యక్తులపై ఒత్తిడి వస్తుందనుకున్నాడని చెప్పారు. ఈ ప్రణాళిక అమలులో భాగంగా గోవిందరెడ్డికి రూ.5లక్షలు చెల్లించినట్టు చెప్పారు. పని పూర్తయ్యాక మరో రూ.50లక్షలు ఇస్తానని విక్రమ్ ఒప్పందం కుదుర్చుకున్నాడని సీపీ తెలిపారు.

విక్రమ్ ఇంట్లోనే తుపాకీ

నందకుమార్‌తో కలిసి గోవిందరెడ్డి ఈ ప్రణాళిక అమలుచేయాలనుకున్నాడనీ, ఆయుధం కోసం నందకుమార్‌కు గోవింద్ రూ.3.5లక్షలు చెల్లించినట్టు తెలిపారు. నందకుమార్ సదరు ఆయుధాన్ని జులై 8న విక్రమ్ గౌడ్‌కు ఇవ్వగా నేరం జరిగిన రోజు వరకు దాన్ని విక్రమ్‌గౌడ్ నివాసంలోనే భద్రపరిచినట్టు చెప్పారు. జులై 21న నిందితులు విక్రమ్ నివాసంలో సమావేశమై.. నేరానికి ప్రణాళిక రచించినట్టు సీపీ వెల్లడించారు. ఈ మొత్తం వ్యవహారం చూస్తుంటే అక్కడక్కడా అతడు సినిమాను తలపించక మానదు!

గవర్నర్ల నియామకం నాకు తెలియదు

ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ నరసింహన్



ఢిల్లీ, మేజర్‌న్యూస్: ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు కొత్త గవర్నర్ల నియామకంపై తనకు ఎటువంటి సమాచారం లేదని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల గవర్నర్ నర్సింహన్ అన్నారు. ప్రధాని మోదీని బుధవారం గవర్నర్ నరసింహన్ కలిశారు. రెండు రాష్ట్రాల్లో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు, శాంతిభద్రతలు తదితర విషయాలపై ప్రధానికి ఆయన వివరించారు. ప్రధానితో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన గవర్నర్.. మర్యాద పూర్వకంగానే ప్రధానిని కలిశానని చెప్పారు. ఇదే సమయంలో ఏపీ, తెలంగాణకు గవర్నర్ల నియామకంపై ప్రశ్నించగా, కొత్త గవర్నర్ల నియామకంపై మీడియానే చెబుతోందని వ్యాఖ్యానించారు. జాతీయ భద్రత సలహాదారుగా తనను నియమిస్తున్నారన్న విషయం తెలియదన్నారు.

ఏపీలో పారిశ్రామికాభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్



560	139	పట్టా	మెట్ట	0-11	చంద్రమోహన్‌రావు తండ్రి వెంకటరావు	157	148	147	150	.	.	.	.
561	139	పట్టా	మెట్ట	0-20	బాలరాజ్ తండ్రి బుచ్చయ్య	157	148	147	150	.	.	.	.
562	140	పట్టా	మెట్ట	0-25	కె.పురుషోత్తం తండ్రి జయరావు	157	150	149	150	.	.	.	.
563	140	పట్టా	మెట్ట	0-12	చంద్రమోహన్‌రావు తండ్రి వెంకటరావు	157	150	149	150	.	.	.	.
564	140	పట్టా	మెట్ట	0-22	బాలరాజ్ తండ్రి బుచ్చయ్య	157	150	149	150	.	.	.	.
565	141	పట్టా	మెట్ట	0-32	కె.పురుషోత్తం తండ్రి జయరావు	151	150	140	150	.	.	.	.
566	141	పట్టా	మెట్ట	0-16	చంద్రమోహన్‌రావు తండ్రి వెంకటరావు	151	150	140	150	.	.	.	.
567	141	పట్టా	మెట్ట	0-31	బాలరాజ్ తండ్రి బుచ్చయ్య	151	150	140	150	.	.	.	.
568	142	పట్టా	మెట్ట	0-31	కె.పురుషోత్తం తండ్రి జయరావు	151	141	141	150	.	.	.	.
569	142	పట్టా	మెట్ట	0-15	చంద్రమోహన్‌రావు తండ్రి వెంకటరావు	151	141	141	150	.	.	.	.
570	142	పట్టా	మెట్ట	0-30	బాలరాజ్ తండ్రి బుచ్చయ్య	151	141	141	150	.	.	.	.

మిగతా 10లో

తాను నిండుచూలాలు... జన్మ ఇచ్చేందుకు సమయం ముంచుకొస్తున్నా వృత్తి ధర్మాన్ని మరువలేదు


న్యూయార్క్ : నిండు చూలాలు...బిడ్డకు జన్మ ఇచ్చేందుకు సమయం ముంచుకు వస్తోంది. అయినా ప్రమాదంలో పడిన పసికందును ఆపరేషన్ ద్వారా తీసి వృత్తికి మరింత గౌరవాన్ని తీసుకువచ్చిన ఘటన అమెరికాలో చోటు చేసుకుంది. ఘటన వివరాల్లోకి వెళితే, అమెరికాలోని కెంటకీ స్టేట్‌లో డాక్టర్ అమంద హెస్‌ను జూలై 23న ప్రసవం కోసం సిద్ధం చేశారు. అదే సమయంలో లేహ్ హాలీడే జాన్సన్ అనే మరో మహిళ ప్రమాదకర పరిస్థితిలో ఆసుపత్రిలో చేరింది. ఆమెను స్కాన్ చేసి చూడగా, గర్భంలోని బిడ్డ తలకు పేగు చుట్టుకుని అడ్డం తిరిగాడు. దీంతో డెలివరీ సాధ్యం కావడం లేదు. ఆ సమయంలో సాధారణ డెలివరీ చేస్తే బిడ్డతో పాటు తల్లికి కూడా ప్రాణాపాయం. డాక్టర్ వచ్చేందుకు సమయం పడుతుందని సిబ్బంది హైరానా పడుతున్నారు. దీంతో తన ప్రసవం సంగతి కాసేపు పక్కన పెట్టిన ఆమె నేరుగా ఏప్రాన్ ధరించి ఆపరేషన్ థియేటర్‌లోకి ప్రవేశించారు. బాధితురాలికి, బిడ్డకు ఎలాంటి ప్రమాదమూ వాటిల్లకుండా ఆపరేషన్ చేశారు. వెంటనే డెలివరీ కోసం ఆమె వెళ్లిపోయారు. ఈ విషయాన్ని ఆసుపత్రితో పాటు, బాధితురాలు కూడా తమ సోషల్ మీడియా ఖాతాలో వెల్లడించారు. దీంతో డాక్టర్ అమంద హెస్ సోషల్ మీడియాలో సెలబ్రిటీ అయిపోయారు. 'డాక్టర్ మామ్! మీరు సూపర్' అంటూ పలువురు సందేశాలు పంపుతున్నారు.



దుజానా శవాన్ని తీసుకెళ్లండి

పాకిస్తాన్ హైకమిషన్‌ను కోరిన భారత్

- అమ్మాయిలంటే పడి చచ్చే ఉగ్రవాది అబూ దుజానా
- ఆ వ్యసనమే పట్టిచ్చింది
- హిజ్బుల్ చీఫ్ సలాహుద్దీన్ ఉగ్రవాది కాదట!
- వెనకేసుకొచ్చిన పాక్ హైకమిషనర్ అబ్దుల్ బాసిత్



న్యూఢిల్లీ : జమ్మూ కాశ్మీర్‌లో పోలీసుల ఎన్ కౌంటర్‌లో మరణించిన లష్కరే తోయిబా ఉగ్రవాది అబూ దుజానా మృతదేహాన్ని తీసుకు వెళ్లాలని ఢిల్లీలోని పాకిస్తాన్ హై కమిషన్‌ను భారత్ కోరింది. ఓ ఉగ్రవాది శవాన్ని క్లయిమ్ చేసుకోవాలని భారత అధికారులు పాక్‌ను కోరడం ఇదే తొలిసారి. పాక్ హై కమిషన్ కార్యాలయానికి వచ్చిన కాశ్మీర్ ఐజీపీ మునీర్ ఖాన్ దుజానా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని గిల్గిత్ బిల్టిస్తాన్ ప్రాంతానికి చెందిన వాడని, అతని మృతదేహాన్ని తీసుకువెళ్లాలని కోరారు. ఆపై ఖాన్ మీడియాతో మాట్లాడుతూ, దుజానా మృతదేహాన్ని పాక్ అధికారులు తీసుకువెళ్లకుంటే, తామే అంత్యక్రియలు పూర్తి చేస్తామని అన్నారు. దుజానా తల్లిదండ్రులు తమ కుమారుడిని చివరి సారి చూస్తారన్న ఉద్దేశంతోనే మృతదేహాన్ని క్లయిమ్ చేసుకోవాలని కోరినట్టు ఆయన తెలిపారు. ఇక శవాన్ని అంత్యక్రియల నిమిత్తం కాశ్మీర్‌లో ఎవరికీ అప్పగించేది లేదని ఆయన స్పష్టం చేశారు. స్థానికులకు అతని శరీరాన్ని అప్పగించబోమని అన్నారు. కాగా, దుజానాతో పాటే హతుడైన మరో ఎల్ఈటీ ఉగ్రవాది ఆరిఫ్ లాలిహారీ అంత్యక్రియలు లోయలో జరగగా, వందలాది మంది యువత హాజరై భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

మంగళ వారం జమ్మూ కాశ్మీర్‌లో పోలీసులు తమ ఎన్‌కౌంటర్‌లో హత మార్చిన లష్కరే తోయిబా ఉగ్రవాది అబూ దుజానాకు అమ్మాయి లంటే పిచ్చని, అతని వ్యసనమే అతన్ని పట్టిచ్చిందని తెలుస్తోంది. దక్షిణ కాశ్మీర్‌లో 2012 తరువాత సైన్యానికి దుజానా ఎన్‌కౌంటర్ అతిపెద్ద విజయమని అధికారులు భావిస్తున్న వేళ, దుజానా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలు బయటకు వచ్చాయి. రాత్రి పూట ఎక్కువగా సంచరించే దుజానా కాశ్మీర్ లోయలో ఎంతో మంది అమ్మాయిలతో సంబంధాలు పెట్టుకున్నాడని, వారి ఇళ్లకు తరచూ వచ్చి పోయేవాడని తెలుస్తోంది. ఈ క్రమంలో పలు మార్లు భారత భద్రత దళాలకు చిక్కినట్టే చిక్కి తప్పించుకున్న దుజానా సోమవారం రాత్రి మాత్రం దొరికిపోయాడు. అంతకు ముందు భారత అధికారులు కనీసం 5 సార్లు దుజానా కోసం వల పన్ని విఫలమైనట్టు తెలుస్తోంది. కాగా, దుజానా ఓ గ్రామంలోని తన భార్య ఇంటికి వచ్చాడని, అతనితో పాటు మరో ఉగ్రవాది లాలీ హారీ కూడా ఉన్నాడన్న సమాచారం అందుకున్న సైన్యం ఆ ఇంటిని చుట్టుముట్టి హతమార్చిన సంగతి తెలిసిందే. అంతకు ముందు అతని భార్య, తల్లిదండ్రులను బయటకు రావాలని కోరగా, వారు బయటకు వచ్చారు. దుజానా లొంగిపోవాలని భద్రతా దళాలు కోరినప్పటికీ, అంగీకరించని దుజానా కాల్పులు ప్రారంభించడంతో, అతన్ని హతమార్చామని ఐజీపీ మునీర్ ఖాన్ వెల్లడించారు.


పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ హిజ్బుల్ ముజాహిదీన్ చీఫ్ సయ్యద్ సలాహుద్దీన్ ఉగ్రవాది కాదని భారత్‌లో పాక్ హైకమిషనర్ అబ్దుల్ బాసిత్ సెలవిచ్చారు. కాశ్మీరీల స్వయం నిర్ణయాధికార హక్కును పొందేందుకు ఆయన కృషి చేస్తున్నారని సన్నాయి నొక్కులు నొక్కారు. సలాహుద్దీన్‌ను అమెరికా ఇటీవలే ప్రపంచ ఉగ్రవాదిగా ప్రకటించిన నేపథ్యంలో బాసిత్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పాకిస్తాన్ వైపు నుంచి చూస్తే సలాహుద్దీన్ ఉగ్రవాది కాదని బాసిత్ తేల్చి చెప్పారు. అమెరికా అతడిని గ్లోబల్ టెర్రరిస్ట్‌గా ముద్ర వేయడాన్ని తాము అంగీకరించబోమన్నారు. కాగా, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు సలాహుద్దీన్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది. సలాహుద్దీన్ నేతృత్వంలో భారత్‌లో పలు ఉగ్ర దాడులు జరిగాయి. 2014 ఏప్రిల్‌లో జమ్ము కాశ్మీర్‌లో జరిగిన పేలుడులో 17 మంది మృతి చెందారు. అంతే కాదు. ఆత్మాహుతి దాడులతో భారత్‌ను భయపెడతానని పలు సందర్భాల్లో సలాహుద్దీన్ హెచ్చరించాడు. ఇంకా కాశ్మీర్ లోయను భారత సైనికుల కోసం శ్మశానంగా మారుస్తానని ప్రగల్భాలు పలికాడు.

అతిపెద్ద ఉల్కాపాతం
12న కనువిందు చేయనున్న నక్షత్ర వాన




న్యూయార్క్ : రాత్రి పూట ఆరుబయట పడుకుని ఆకాశంలోకి చూస్తున్న వేళ, ఎక్కడి నుంచో ఓ నక్షత్రం రాలిపోయినట్టు కనిపిస్తుంది. దాన్ని చూసిన తరువాత కళ్లు మూసుకుని ఏదైనా కోరిక కోరుకుంటే తీరుతుందని కూడా నమ్ముతుంటాం. అది నక్షత్రం కాదని, అంతరిక్షంలో పరిభ్రమించే అసంఖ్యాక ఉల్కల్లో ఒకటి భూ వాతావరణంలోకి వచ్చి మండి రాలిపోయిందన్న సంగతి కూడా మనందరికీ తెలుసు. ఒక ఉల్క రాలితేనే దాన్ని అద్భుతంగా వీక్షిస్తాం. అటువంటిది కొన్ని వందలు, వేలు ఒకేసారి రాలితే... ఎంత అద్భుతంగా ఉంటుందా నక్షత్ర వాన. మానవ చరిత్రలో అతిపెద్ద ఉల్కాపాతం ఈ నెల 12, 13 తేదీల్లో కనిపించనుంది. వాస్తవంగా ఉల్కాపాతం ఏటా జూలై రెండో వారం నుంచి మొదలై దాదాపు నాలుగు వారాల పాటు ఉంటుంది. ఈ సంవత్సరం ఉల్కాపాతం మునుపటి కన్నా ఎక్కువగా ఉంటుందని నాసా ఉల్కల అధ్యయన విభాగం నిపుణుడు బిల్ కూకీ వ్యాఖ్యానించారు. ఈ నెల 12న అర్ధరాత్రి ఒంటి గంటకు (ఈడీటీ – ఈస్ట్రన్ డేలైట్ టైమ్) గరిష్ఠ స్థాయిలో ఉల్కా పాతాన్ని చూడవచ్చని ఆయన అన్నారు. గంటకు 150 నుంచి 200 వరకూ ఉల్కలు భూమిని తాకనున్నాయని తెలిపారు. రెండు రోజులూ అర్ధరాత్రి ఉల్కలు రాలడాన్ని చూడవచ్చని ఆయన సూచించారు. అయితే, ఆ సమయం పౌర్ణమికి దగ్గరగా ఉండడంతో, చంద్రుడు పూర్తి స్థాయి ప్రకాశంతో వెండి వెన్నెలను కురిపిస్తూ ఉండడంతో ఉల్కలు రాలుతున్నా అవి స్పష్టంగా కనిపించక అసంతృప్తి కలుగుతుందని అన్నారు. కాగా, ఈ ఉల్కాపాతం ఉత్తర అర్ధగోళం ప్రాంతం నుంచి స్పష్టంగా కనిపిస్తుందని, అక్కడి నుంచి మధ్య దక్షిణ ప్రాంతాల వైపు వెళ్లే కొద్దీ ఉల్కాపాతాన్ని చూడవచ్చని ఆయన తెలిపారు. ప్రపంచంలోని మిగతా అన్ని ప్రాంతాల నుంచి కూడా ఉల్కాపాతం స్వల్పంగానైనా కనిపిస్తుందని అన్నారు. కూర్చుని ఓపికగా చూస్తే, కనువిందైన ఉల్కాపాతాన్ని దర్శించవచ్చని ఆయన సూచించారు.

ఇండియాతో పెట్టుకుంటే వినాశనం తప్పదు
చైనాను హెచ్చరించిన ఆ దేశ మిలిటరీ ఎక్స్‌పర్ట్



బీజింగ్ : సిక్కిం సరిహద్దులోని డోక్లాం స్టాండ్ ఆఫ్ కారణంగా భారత్, చైనా మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. గతంలో ఎన్నడూ లేనంతగా ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. ఈ నేపథ్యంలో, చైనాకు ఆ దేశ మిలిటరీ ఎక్స్‌పర్ట్ ఆంటొనీ వోంగ్ హెచ్చరికలు జారీ చేశారు. చైనా తీసుకుంటున్న రాజకీయ పరమైన చర్యలు భారత్‌ను మనకు మరింత దూరం చేస్తాయని, చివరకు ఆ దేశం తమను శత్రు దేశంగా భావించే పరిస్థితి తలెత్తుతుందని ఆయన అన్నారు. భారత్‌పై చైనా మానసిక యుద్ధాన్ని చేస్తోందని, భూతలంపై జరిగే యుద్ధంలో భారత్‌ను చైనా ఓడించగలిగినా భారత నేవీని ఎదుర్కొనే సత్తా చైనాకు లేదని వోంగ్ తేల్చి చెప్పారు. హిందూ మహాసముద్రంలో జల రవాణాను దృష్టిలో ఉంచుకుని ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో పెట్టుకుంటే ఇంధన జీవనదానాన్ని చైనా కోల్పోయినట్టేనని హెచ్చరించారు. వాస్తవానికి ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి చైనా ఎక్కువగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇందులో 80 శాతం వరకు రవాణా హిందూ మహాసముద్రంలోని మలక్కా జలసంధి ద్వారానే జరుగుతోంది. ఆసియాలోని తూర్పు, దక్షిణ దేశాలలో పోల్చితే భారత్ చాలా విభిన్నమైందని ఆయన అభిప్రాయపడ్డారు. భౌగోళికంగా ఇండియా చాలా కీలకమైన ప్రాంతంలో ఉందని, చైనాకు అత్యంత కీలకమైన 'బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్', ఎనర్జీ లైఫ్ లైన్లను నియంత్రించగలిగే ప్రదేశంలో ఇండియా ఉందని ఆయన చెప్పారు. భారత్‌ను రెచ్చగొడితే ఆ దేశం వైరి వర్గంలో చేరే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇప్పటికే శత్రు దేశాలన్నీ హిందూ మహాసముద్రం, మలక్కా జలసంధిలో చైనా ఆధిపత్యాన్ని వీలైనంత మేరకు తగ్గించే ప్రయత్నంలో ఉన్న సంగతిని గుర్తు చేశారు. భారత్‌తో స్నేహపూర్వకంగా ఉంటేనే చైనాకు మేలు జరుగుతుందని ఆయన హితవు పలికారు.

పని చేసింది నా కుమారుడే: లాలూ



పాట్నా : ఆర్జేడీ కూటమి నుంచి విడిపోయి బీజేపీ మద్దతుతో మళ్లీ బీహార్ ముఖ్యమంత్రిగా ఎన్నికైన నితీశ్ కుమార్‌పై ఆర్జేడీ నాయకుడు లాలూ ప్రసాద్ యాదవ్ నిప్పులు చెరగడం ఇంకా ఆపలేదు. మీడియాలో, ట్విట్టర్‌లో నితీశ్ ప్రభుత్వం చేసిన తప్పులు, లోపాల గురించి ఆయన మాట్లాడుతూనే ఉన్నారు. ఇటీవల ఆయన మాట్లాడుతూ నితీశ్ మంత్రివర్గంలో తన కుమారుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ మినహా మిగతా మంత్రులెవ్వరూ తమ బాధ్యతలు సరిగా నిర్వర్తించలేదని పేర్కొన్నారు. తన మరో కుమారుడు, బీహార్ ఆరోగ్య శాఖ మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్ కూడా తన బాధ్యతలు సరిగా నిర్వర్తించలేదని అన్నారు. అంతే కాకుండా గత 20 నెలల్లో నితీశ్ ప్రభుత్వం చేసిన గొప్ప పని ఒక్కటి కూడా లేదని ఆయన దుయ్యబట్టారు. తేజస్వి యాదవ్‌ను పొగడి, తేజ్ ప్రతాప్‌ను లాలూ నిందించడం వెనుక ఉన్న కారణాలు అందరికీ తెలిసినవే. ఆరోగ్య శాఖ మంత్రిగా తేజ్ ప్రతాప్ పనితనం అంతంత మాత్రమే. అత్యున్నత ప్రమాణాలు గల అంబులెన్స్‌ను తన ఇంటి ముందు ఉంచుకోవడం, ప్రజల క్షేమం కన్నా సినిమాలో నటించడానికే ఎక్కువ సమయం కేటాయించడం వంటి అనేక పనులతో తేజ్ ప్రతాప్ చెడ్డ పేరు తెచ్చుకున్నారు. మరో పక్క ఉప ముఖ్యమంత్రిగా తేజస్వి యాదవ్ బాధ్యతల నిర్వహణలో ఎలాంటి మచ్చ లేకున్నా, కొద్ది రోజుల క్రితం జరిగిన సీబీఐ దాడుల్లో ఆయన అవినీతికి పాల్పడ్డట్లు తేలింది. ఈ కారణంతోనే నితీశ్ ఆర్జేడీతో తన పొత్తును వదులుకున్నారు.

రాష్ట్రాన్ని ముక్కలు కానివ్వను : మమత



కోలకతా : గూర్ఖాల్యాండ్ పోరాటాన్ని ఆది నుంచి వ్యతిరేకిస్తున్న పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి మమతా బెనర్జీ మరోసారి ఉద్యమ కారులకు ఉద్యమాన్ని ఆపేయాలని విజ్ఞప్తి చేశారు. డార్జిలింగ్ కనుమల్లో శాంతి నెలకొనేలా చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆమె కోరారు. దినాజ్‌పూర్ జిల్లా చోప్రా ప్రాంతంలో జరిగిన బహిరంగ సభలో మమత మాట్లాడుతూ, ప్రాణాలైనా ఇస్తాను కానీ రాష్ట్రాన్ని మాత్రం ముక్కలు కానివ్వనని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని ముక్కలు చేసేందుకు ప్రత్యర్థులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. కానీ ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిందేమిటంటే ప్రతి జిల్లా మన ఆస్తి అని ఆమె చెప్పారు. బెంగాల్‌లో వివిధ మతాలు, కులాలకు చెందిన ప్రజలు ఉన్నారని ఆమె గుర్తు చేశారు. భారత్ అంటే సామరస్యం, సుస్థిరత, భిన్నత్వంలో ఏకత్వం.. దానిని కాపాడుకోవాలని ఆమె పిలుపు ఇచ్చారు. రాష్ట్రాలను, తద్వారా దేశాన్ని ముక్కలు చేయకూడదని ఆమె అన్నారు. బెంగాల్‌లోని ఇతర ప్రాంతాలను ప్రేమించినట్టే కొండ ప్రాంతమైన డార్జిలింగ్‌ను కూడా ప్రేమిస్తానని ఆమె అన్నారు. డార్జిలింగ్ హిల్స్ పశ్చిమ బెంగాల్‌లో భాగమని, భవిష్యత్‌లో కూడా అదే కొనసాగుతుందని మమత స్పష్టం చేశారు.

కన్నడ నటుడు ధ్రువ్ ఆత్మహత్య



బెంగళూరు : పుట్టుకతోనే మూగ, చెవిటి వాడైనప్పటికీ, సెలబ్రిటీ క్రికెట్ లీగ్ (సిసిఎల్) ద్వారా తెలుగు ప్రజలకు సుపరిచితుడైన కన్నడ హీరో ధ్రువ్ శర్మ ఆత్మహత్య చేసుకున్నాడు. తన అపారమైన ప్రతిభతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకోవడం తో పాటు, భారత చలనచిత్ర చరిత్రలో తొలి మూగ, బధిర హీరోగా లిమ్కా బుక్ రికార్డులకు ఎక్కిన ధ్రువ్ సొంత కంపెనీలో నష్టాలు, అప్పులు పెరగడం తదితర కారణాలతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని అతని తండ్రి సురేష్ శర్మ తెలియజేశారు. ఆత్మహత్యగా కేసును నమోదు చేసుకున్నప్పటికీ, పోలీసులు ఈ కేసును అనుమానాస్పద స్థితి మృతిగా భావిస్తూ విచారిస్తున్నట్టు తెలిపారు. కాగా, ధ్రువ్ శనివారం పురుగుల మందు తాగగా, ఆయనను బెంగళూరు యలహంకలోని కొలంబియా ఏషియా ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించి ఆయన మంగళవారం మరణించాడు. ధ్రువ్ శర్మకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ముంబయిలో అరుదైన వజ్రాన్ని దొంగిలించిన చైనా దొంగల్ని పట్టేశారు

ముంబయి : ఇద్దరు చైనా దొంగలు ముంబయిలోని ఓ వజ్రాభరణాల ప్రదర్శన నుంచి విలువైన వజ్రాన్ని దొంగిలించగా, ఆపై మూడు గంటల వ్యవధి లోనే వారిని ఎయిర్‌పోర్ట్ పోలీసులు పట్టేశారు. ప్రదర్శనలోని పీ కీర్తిలాల్ అండ్ కోస్టాల్ నుంచి సుమారు రూ. 34 లక్షలు విలువ చేసే వజ్రాన్ని తెలివిగా దొంగిలించి, దాని స్థానంలో నకిలీ వజ్రాన్ని వీరు ఉంచారు. ఆపై ఢిల్లీ మీదుగా హాంకాంగ్‌కు వెళ్లేందుకు విమానం టిక్కెట్లు బుక్ చేసుకున్నారు. వజ్రం దొంగిలించబడిన విషయాన్ని గుర్తించిన కీర్తిలాల్ ఉద్యోగులు విషయాన్ని సెక్యూరిటీకి, ఆపై పోలీసులకు వెల్లడించారు. తమ స్టాల్‌కు వచ్చిన చైనా దొంగలు దీన్ని దొంగిలించినట్టు సీసీటీవీ ఫుటేజ్‌లో గమనించి దాన్ని వారికి ఇవ్వడంతో ఎయిర్‌పోర్ట్‌పై నిఘా ఉంచారు. ఆపై వారిద్దరూ ఎయిర్‌పోర్ట్‌కు రాగా, సీఐఎస్ఎఫ్, ఇమ్మిగ్రేషన్ అధికారుల సమన్వయం వారిని పట్టించింది.


వినికిడి లోపం ఉన్నవారికి సాయం చేయనున్న
ప్రియాంక చోప్రా



ముంబయి : వినికిడి లోపంతో బాధ పడుతున్నవారికి సరైన అవకాశాలు, చికిత్సలు, వినికిడి పరికరాలు ఉచితంగా అందజేసే స్వచ్ఛంద సంస్థ 'హియర్ ద వరల్డ్ ఫౌండేషన్' గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రాను తమ బ్రాండ్ అంబాసడర్‌గా ఎంచుకుంది. అంతర్జాతీయ గుర్తింపు ఉన్న ప్రియాంక చోప్రాను బ్రాండ్ అంబాసడర్‌గా ఎంచుకోవడం వల్ల తమ సంస్థ ఆశయాలు ప్రపంచ నలుమూలలకు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని స్వచ్ఛంద సంస్థ పేర్కొంది. సింగర్, ఫోటోగ్రాఫర్ బ్రాయన్ ఆడమ్స్‌తో కలసి ఆమె ఈ స్వచ్ఛంద సంస్థ పనుల్లో భాగం కానున్నారు. ఈ సంస్థ కోసం చేసిన ఫోటో షూట్ వివరాలను ప్రియాంక తన ఇన్‌స్టాగ్రామ్‌లో వెల్లడించారు. బ్రాయన్‌తో కలసి పని చేయడం చాలా ఆనందంగా ఉందని ఆమె పోస్ట్ చేశారు. ప్రస్తుతం రెండు హాలీవుడ్ సినిమాలు, క్వాంటికో టీవీ సీరీస్ మూడో భాగం షూటింగ్‌లతో బాగా బిజీగా ఉన్న ప్రియాంక చోప్రా సామాజిక కార్యక్రమాలకు కొంత సమయాన్ని కేటాయించడంపై అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


తమిళనాట ఊహించని పరిణామం
ప్రభుత్వంలో భాగస్వామి కానున్న ఎన్డీయే

- వ్యూహాలు తమిళనాట ఏ మేరకు విజయవంతమవుతాయో కాలమే చెప్పాలి!
- తమిళనాడు మాజీ సీఎం పన్నీర్ సెల్వం భార్యకు హైకోర్టు నోటీసులు



చెన్నై : తమిళనాడు రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటు చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. తమిళనాడులో పాగా వేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న బీజేపీ యత్నాలు సత్ఫలితాలు ఇచ్చినట్టు సమాచారం. తమిళనాట అన్నా డీఎంకే ప్రభుత్వంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ భాగస్వామ్యం కానున్నట్టు సమాచారం. పన్నీర్ సెల్వం, పళనిస్వామి ఇద్దరూ ఎన్డీయేలో భాగస్వాములు కానున్నారు. ముఖ్యమంత్రి మార్పు లేనప్పటికీ కేబినెట్‌లో మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పన్నీర్ సెల్వంను రాజ్యసభకు పంపనున్నట్టు తెలుస్తోంది. అలాగే అన్నా డీఎంకేకు మూడు కేంద్ర మంత్రి పదవులు ఇవ్వనున్నట్టు కూడా సమాచారం. ఉత్తరాదిన తిరుగులేని బీజేపీకి కర్నాటక మినహా దక్షిణాది రాష్ట్రాల్లో ఏమాత్రం పట్టులేదు. దక్షిణాదిన పట్టు పెంచుకోవాలని తీవ్ర ప్రయత్నాల్లో ఉన్న బీజేపీ దివంగత ముఖ్యమంత్రి జయలలిత మరణం అనంతరం జాగ్రత్తగా పావులు కదుపుతూ లక్ష్యాన్ని సాధించింది. అయితే, బీజేపీ తమ స్వగ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా బావులు తవ్వి, ఇతర రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నారన్న ఆరోపణలపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన మదురై హైకోర్టు బెంచ్ తమిళనాడు మాజీ సీఎం ఓ పన్నీర్ సెల్వం భార్య విజయలక్ష్మికి నోటీసులు జారీ చేసింది. వారి స్వగ్రామమైన లక్ష్మీపురంలో 200 అడుగుల లోతుతో కూడిన బావులను తవ్వి, భూగర్భ జలాలను తమ బావుల్లోకి రాకుండా చరాస్తున్నారని, విద్యుత్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా కరెంటును వాడుతున్నారని, నీటిని పక్క గ్రామాలకు తరలిస్తున్నారని కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారు. విద్యుత్ కనెక్షన్లను తొలగించాలని కోరారు. ఈ కేసులో విజయలక్ష్మి తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది నీటిని తీసుకునేందుకు చీఫ్ ఇంజనీర్ నుంచి అనుమతులు పొందామని చెప్పారు. ఈ కేసులో పిటిషన్ దాఖలు చేయాలని విజయలక్ష్మికి నోటీసులు ఇచ్చిన న్యాయమూర్తి విచారణను 21కి వాయిదా వేస్తున్నట్టు తెలిపారు.

వోడ్కాను తాగి ఆసుపత్రి పాలయ్యాడు



లండన్ : ప్రపంచం లోనే ఘాటుగా ఉండే కరోలినా రీపర్ మిరప కాయలతో చేసిన వోడ్కాకు 'దెయ్యాలు తాగే వోడ్కా' అని పేరు. దీని లేబుల్ మీద '1780 శాటాన్ షాట్ అని ఉంటుంది, దీన్ని కరోలినా రీపర్ మిరపకాయలతో చేశారు. తాగే ముందు జాగ్రత్త' అని రాసి ఉంటుంది. ఇదేదీ చూసుకోకుండా స్నేహితురాలు పార్టీ ఇచ్చింది కదా అని శాటాన్ షాట్‌ను తాగి ఆసుపత్రి పాలయ్యాడు బ్రిటన్‌కు చెందిన వ్యక్తి. బ్రిటన్‌లోని సర్రే ప్రాంతంలో జరుగుతున్న మిరప కాయల ఎగ్జిబిషన్‌లో ఈ శాటాన్ వోడ్కాను ఎమ్మా మిర్రింగ్టన్ కొనుక్కువచ్చింది. సాయంత్రం తన స్నేహితులను పిలిచి పార్టీ ఏర్పాటు చేసింది. అలా పార్టీకి వచ్చిన ఓ వ్యక్తి ఈ వోడ్కాను తాగి ఘాటు భరించలేక అపస్మారక స్థితికి వెళ్లిపోయాడు. ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేసిన తరువాత కోలుకున్నాడు. ఈ సంఘటనకు ఎమ్మా, మొదట వోడ్కా తయారుచేసిన కంపెనీని తప్పు పట్టింది. వారు తమ బాటిల్‌పై ముద్రించిన సూచనలు చూపించి, ఇవి చదవకుండా తాగితే అలాగే ఉంటుందని కొట్టినట్లు చెప్పడంతో ఎమ్మా తెల్లమొహం వేసింది.



దర్శకుడు సినిమా తొలి ప్రేక్షకుడిని నేనే అయినందుకు ఆనందంగా ఉంది: మెగాస్టార్ చిరంజీవి

మెగాస్టార్ చిరంజీవి సినిమా రిలీజ్ అవుతుంది అంటే చాలు..మొదటి రోజు, మొదటి ఆట, మొదటి టికెట్ కోసం ఎలాంటి హడావుడి ఉంటుందో అందరికీ తెలిసిన విషయమే. అలాంటి మెగాస్టార్ చిరంజీవే..ఓ సినిమాకి తొలి ప్రేక్షకుడైతే..అవును సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై సుకుమార్ సమర్పణలో దర్శకుడు హరిప్రసాద్ జక్కా రూపొందించిన చిత్రం 'దర్శకుడు'. ఈ చిత్రం ఆగస్ట్ 4న విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా చిత్ర మొదటి టికెట్‌ని స్వయంగా మెగాస్టార్ చిరంజీవి కొనుక్కుని..అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇక్కడ మరో విశేషం ఏమిటంటే..దర్శకులు సుకుమార్ మరియు హరిప్రసాద్ జక్కా లు చిరంజీవి సినిమా మొదటిరోజు మొదటి ఆట కోసం క్యూ కట్టిన వారి లిస్ట్‌లో ఉండటమే. తొలి టికెట్‌ని కొన్న చిరంజీవి 'దర్శకుడు' సినిమా పెద్ద హిట్ కావాలని చిత్ర యూనిట్‌కి బెస్ట్ విషెష్ తెలియజేశారు.

నాకు చాలా కొత్తగానూ, ఆశ్చర్యంగానూ ఉంది. ఫస్ట్ టికెట్‌ని నాకు అందించి, దర్శకుడు సినిమాకి నన్ను తొలి ప్రేక్షకుడిని చేసినటువంటి ఈ దర్శకుడు యూనిట్ సభ్యలకు, ముఖ్యంగా సుకుమార్‌కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు మెగాస్టార్ చిరంజీవి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'దర్శకుడు' చిత్ర యూనిట్‌కి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. దర్శకుడు సుకుమార్ ఈ సినిమాని వెనకుండి నడిపించిన వెన్నెముక. సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లో గతంలో వచ్చిన కుమారి 21ఎఫ్ ఎంత సూపర్‌హిట్ అయ్యిందో మనందరికీ తెలిసిన విషయమే. అలాగే ఈ దర్శకుడు చిత్రం కూడా సుకుమార్ సమర్పణలో తెరకెక్కడం, అలాగే ఆయన సోదరులు ఈ చిత్రానికి నిర్మాతలు కావడం అభినందించాల్సిన విషయం. సుకుమార్‌లో నచ్చిన విషయం ఏమిటంటే..ఒక దర్శకుడిగా ఆయన ఉన్నత స్థానంలో ఉన్నాడు. తను కమర్షియల్ సినిమాలు చేసుకుంటూ, ఉన్న సమయంలో మంచి కథాన్వేషణలో మంచి కథలను క్రియేట్ చేసుకుంటూ, అటు కమర్షియ ల్‌గా.. డబ్బుని, పేరుని తను సంపాదించుకోవచ్చు. కేవలం నేనేమిటి అనకుండా..ఈ సినిమా ఇండస్ట్రీకి నేనేమిటి అనే కోణం నుండి ఆలో చిస్తూ..తను అప్‌కమింగ్ స్టోరీ రైటర్స్‌ని గానీ, అలాగే డైరెక్టర్స్‌ని గానీ, అలాగే ఆర్టిస్ట్‌లని గానీ..వాళ్ళని ప్రోత్సహించాలనే ఉద్ధేశ్యంతోటి సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌ని స్థాపించడం, అందులో ఔత్సాహికులైన కొత్తవారికి అవకాశాలు ఇవ్వడం మనస్ఫూర్తిగా అభినందించాల్సిన విషయం. తను ఇండస్ట్రీకి గ్రేట్ కాంట్రిబ్యూషన్‌గా నేను ఫీలవుతున్నాను. అలాగే ఈ చిత్ర దర్శకుడు హరిప్రసాద్, సుకుమార్ కి కోలీగ్ కావడం, టీచింగ్ టైమ్ నుండి వీరిరువు స్నేహితులం కావడం అనేది యాదృచ్ఛికం. అలాంటి హరిప్రసాద్ గారు చెప్పిన కథని విని, పూర్తి స్వాతంత్ర్యం ఇచ్చి..ఆయనకే దర్శకత్వ బాధ్యతలు ఇవ్వడం అనేది నిజంగా అభినందించాల్సిన విషయం. మంచి కథని అందించిన హరిప్రసాద్‌ని కూడా అభినందిస్తున్నాను. ఈ సినిమాలో నేను అబ్జర్వ్ చేసింది..ఒక దర్శకుడు ఏంటి అనేది అతను తెరకెక్కించిన సినిమా తెరపైన టైటిల్స్‌లో మాత్రమే మనం చూస్తాం. కానీ తెరవెనుక దర్శకుడు ఏంటి? అతనిలో ఎన్ని షేడ్స్ ఉంటాయి. ఎన్ని వేరియేషన్స్ ఉంటాయి. ఎలాంటి ఎగ్జయిట్‌మెంట్స్ ఉంటాయి. ఈ రకమైన కోణాల నుండి కొత్తగా ఈ సినిమాని ఆవిష్కరించారు. దర్శకుడు అంటే లవ్ స్టోరీతో సినిమాలు చేయడమే కాదు..అతని జీవితంలో కూడా ఎలాంటి లవ్ స్టోరీ ఉంటుంది అనేది ఈ చిత్రంలో చాలా చక్కగా ఆవిష్కరించబడిన చిత్రం ఇది. నాకు తెలిసి..ఇందులో సుకుమార్ లైఫ్‌కి సంబంధించిన విషయమేదో కనెక్ట్ అయి ఉంటుంది. అందుకే ఈ సినిమాని తెరకెక్కించాలని భావించి ఉంటాడని అనుకుంటున్నాను. ఈ సిని మాలో హీరోగా నటించిన యంగ్‌స్టర్ అశోక్..మంచి హీరో మెటీరియల్. అతనికి మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నాను. అలాగే హీరో యిన్లుగా నటించిన ఈషా, పూజితలకి కూడా మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నాను. అలాగే కెమెరా ఇచ్చిన ప్రవీణ్, ఇంకా సాంకేతిక నిపుణులందరికీ బెస్ట్ విషెష్ తెలియజేస్తున్నాను. ఈ సినిమా కుమారి 21ఎఫ్ కంటే పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను..అని అన్నారు.

నేను కళ్లారా చూసిన ప్రమాదమే కారణం
నరసింహ నంది



లక్ష్మీ నరసింహ సినిమా పతాకంపై నరసింహ నంది మిత్రులు నిర్మించిన సినిమా 'బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్'. ఈ చిత్రం ఆగస్ట్ 4న విడుదల కానుంది. దర్శకుడు నరసింహ 1940లో ఓ గ్రామం', 'హైస్కూల్', 'కమలతో నా ప్రయాణం', 'లజ్జ' వంటి విభిన్న కథాంశాలతో కూడిన చిత్రాలు చేస్తూ మంచి అభిరుచి వున్న దర్శకుడుగా పేరు తెచ్చుకున్న ఈయన మరో భిన్నమైన సినిమాని రూపొందించారు. ఈ నూతన చిత్ర విశేషాలను విలేకరుల సమావేశం లో పంచుకుంటూ...

ఒక విలేజ్‌లో జరిగే కథ. గేదె ఒక ఫ్యామిలీని పోషిస్తుంటుంది. ఆ గేదె చనిపోతే ఆ ఫ్యామిలీకి ఎలాంటి సమస్యలు వస్తాయి అనేది మెయిన్ కాన్సెప్ట్. ఇరానియన్ మూవీ 'ది కౌ' ఈ సినిమాకి ఇన్స్పిరేషన్. దరుషి మెహర్జాన్ ఆ సినిమాకి దర్శకుడు. ఒక జంతువుకి, మనిషికి వున్న రిలేషన్ ఎలాంటిది అనేది ఆ సినిమా చూసిన తర్వాత నాకు తెలిసింది. వాళ్ళిద్దరి మధ్య ఎలాంటి ఎఫెక్షన్ వుంటుందనే ఆ సినిమాలో చూపించారు. ఆ తర్వాత 'బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్' సినిమా చెయ్యడానికి మెయిన్ రీజన్ నేను కళ్ళారా చూసిన ఓ యాక్సిడెంట్. ఆ ఊరికి వెళ్తున్నప్పుడు నలుగురు కుర్రాళ్ళు కారుని ర్యాష్‌గా డ్రైవ్ చేస్తూ ఓ గేదెను కొట్టేసి వెళ్ళిపోయారు. కనీసం కారు కూడా ఆపకుండా వెళ్ళిపోయారు. ఆ గేదె చనిపోయింది. ఆ గేదె తాలూకు మనిషి వచ్చి బాధపడుతూ వుంటే వెంటనే వెళ్ళి పోలీస్ కేస్ పెట్టండి అని చెప్పి వచ్చేశాను. ఒక జంతువు తమ కారు కిందే పడి చనిపోతే ఎలాంటి బాధ, బాధ్యత లేకుండా వెళ్ళిపోయారు. దానికి ఏదో ఒక నష్టపరిహారం ఇస్తే బాగుండేది అనిపించింది. కొడుకులా తమ కుటుంబాన్ని పోషిస్తున్న గేదె చనిపోతే ఆ రైతు పరిస్థితి ఏమిటి? ఈ ఆలోచన వచ్చిన తర్వాత దీనిమీద ఒక సినిమా చేద్దాం అనిపించింది. దీనికి సంబంధించిన కథ రెడీ చేసుకొని కొన్ని కమర్షియల్ హంగులు కూడా అద్ది ఆ రైతు తనకు జరిగిన నష్టానికి ఎలాంటి పోరాటం చేశాడు? ఎలా నెగ్గాడు? కోర్టు ఎలాంటి జడ్జిమెంట్ ఇచ్చింది అనేది కథ.

అంతా కొత్తవాళ్ళతోనే: కొత్తవాళ్ళతో చేస్తేనే ఈ కథకు న్యాయం జరుగుతుందనిపించింది. పాతవారైతే ఆ క్యారెక్టర్‌లో ఒదిగిపోవాలంటే కొంచెం కష్టంగానే వుంటుంది. నేను క్రియేట్ చేసుకున్న క్యారెక్టర్స్ అన్నీ చాలా నేచురల్‌గా వుంటాయి. విలేజ్‌లో ఎలా వుంటారో అలాగే బిహేవ్ చేస్తారు.

బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్ అనే టైటిల్ విషయానికి వస్తే.... ఈ సినిమా అంతా బుడ్డారెడ్డిపల్లి అనే గ్రామంలోనే చేశాం. ఆ గ్రామం నుంచి వెళ్ళినవారంతా చాలా గొప్పవాళ్ళయ్యారని చెబుతారు. ఆ ఊరికి 200 సంవత్సరాల చరిత్ర వుంది. ఆ ఊళ్ళో వున్న బావి నీరు తాగడం వల్ల అక్కడ వుట్టి పెరిగిన వారంతా మేధావులైపోయారు అని చెప్పుకుంటారు. ఆ చుట్టుపక్కలంతా ఫ్లోరైడ్ వాటరే వుంది. ఆ ఒక్క బావిలోనే మంచి నీళ్ళు వుంటాయి. అంతేకాకుండా బుడ్డారెడ్డిపల్లి అనే పేరు కూడా డిఫరెంట్‌గా వుండాలని ఆ టైటిల్ పెట్టడం జరిగింది.

ప్రేమను త్యాగం చేసే బంగారి బాలరాజు

నంది క్రియేషన్స్ బ్యానర్ పై కె మొహమ్మెద్ రఫీ నిర్మిస్తున్న చిత్రం బంగారి బాలరాజు. 'రైల్వే ట్రాక్' అనే ఫిలిం తో ఉత్తమ మొదటి చిత్ర దర్శకుడు గా నంది అవార్డు ను సొంతం చేసుకున్న కోటేంద్ర దుద్యాల ఈ మూవీకు దర్శకుడు, హీరో, హీరోయిన్స్ కొత్తగా పరిచయం అవుతున్న ఈ చిత్రం లో ప్రముఖ తారాగణం నటించిన ఈ నూతన చిత్రం బుధవారం రామానాయుడు స్టూడియో లో అతిథులుగా విచ్చేసిన దర్శకుడు సాగర్ ఈ చిత్రానికి కెమెరా స్విచ్ ఆన్ చేయగా, క్లాప్ ను హీరో నాగ అశ్విన్ ఇవ్వగా, సింధురవువ్వ కృష్ణారెడ్డి గౌరవ దర్శకత్వం వహించి ఈ నూతన చిత్ర ప్రారంబోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఇక ఈ చిత్ర కాన్సెప్ట్ విషయానికి వస్తే సశాబ్దాలు మారినా, శతాబ్దాలు మారినా ప్రేమ మారదు, ప్రేమికులు మాత్రమే మారుతుంటారు, రోమియో - జూలియట్, సలీం- అనార్కలి, లైలా- మజ్ను, దేవదాస్- పార్వతి ఇలా అందరూ ప్రేమను త్యాగం చేసుకొని చరిత్రలో నిలిచిపోయిన వారే. ఇప్పుడు ఈ బంగారి బాలరాజు కూడా వారిలా తమ ప్రేమను త్యాగం చేసుకొని చరిత్రలో నిలిచిపోతారా ? లేక ప్రేమను గెలిపించుకొని చరిత్ర సృష్టిస్తారా అన్నదే ఈ చిత్ర కాతాంశం అని దర్శక నిర్మాతలు తెలిపారు.

ఈ నూతన చిత్రానికి నటీ నటులు రోహిణి, అజయ్ ఘోష్, అప్పారావు, లేఖన, ఆర్ పీ, మహేంద్ర నాథ్‌లు కాగా సాంకేతిక విభాగం కథ- మాటలు- స్క్రీన్ ప్లే - దర్శకత్వం కోటేంద్ర దుద్యాల, నిర్మాత: కె మొహమ్మెద్ రఫీ, సంగీతం: చిన్ని కృష్ణ - చిట్టి బాబు రెడ్డిపోగు, కెమెరా: బాబు జీ ఎల్, ఆర్ట్: కృష్ణ మాయ, ఎడిటర్: సాయి బాబు- హరి, కో డైరెక్టర్: హేమంత్ కుమార్.



ఎన్టీఆర్ స్టోరీ ఇదేనా?

జూనియర్ ఎన్టీఆర్ సినిమాలో అందరినీ మెస్మరైజ్ చేసే కథ తో పాటు యాక్షన్‌లో మంచి పటుత్వం ఉంటుందనే భావన తో ఇటు ఫాన్స్ అటు ప్రేక్షకులు అంచనాలు పెంచేసుకుంటారు అదే తరహాలో ఇప్పుడీ జైలవకుశ చిత్రానికీ ఏర్పడింది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ఓ హాట్ న్యూస్ ఇప్పుడు ఫిల్మ్ నగర్ లో హల్ చేస్తోంది. అదే జైలవకుశ స్టోరీ ఇదే.. అదే అంటూ కథనాలు బయటికి వస్తున్నాయి. ఇంతకి ఫిల్మ్ సర్కిల్స్ చెబుతున్న ప్రకారం జైలవకుశ కథ ఏంటంటే ఇద్దరు కవల సోదరులు. వారిని చంపేందుకు తిరిగే ఓ అన్న ఈ ముగ్గురుకి ఒకే తండ్రి కానీ ఇద్దరు తల్లులు. ఇందులో మొదటి భార్యకు వుట్టిన వాడే జై. రెండో భార్యకు వుట్టిన వారు లవకుశ.

అయితే తండ్రి వల్లే తన తల్లి చనిపోయిందని ఎలాగైన తండ్రిని అతడి కుటుంబాన్ని నాశనం చేయాలని జై అనుకుంటూ ఉంటాడు. అలానే చిన్నప్పుడే తండ్రి తనని వదిలి వెళ్లిపోవడంతో జై చెడు సావాశాలతో పెద్ద గ్యాంగ్ స్టర్‌గా మారిపోతాడు మరోవైవున తండ్రితోనే ఉంటూ లవకుశ డ్రామా ఆర్టిస్టులుగా జీవిస్తుంటారు. ఇలా డ్రామాలు వేసే తమ్ముళ్లకి రౌడీయిజం చేసే అన్నయ్యకి మధ్య నడిచే ఓ కామెడీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా జై లవకుశని తీర్చిదిద్దేందుకు చిత్ర బృఎందం ప్రయత్నిస్తుందని సమాచారం.

ఇక ఈ సినిమాలో యన్టీఆర్ త్రిపాత్రాభినయం ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందని చిత్ర బృందం చెబు తోంది. అలానే పోసాని కృష్ణ మురళి ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నాడు దాదావు సినిమా మొత్తం పోసాని పాత్ర చుట్టూనే తిరుగుతుందని తెలిసింది. మరి ఈ కథ అభిమానుల అంచనాల్ని ఏ రీతిన చేరుకుంటుందో ఈ చిత్రం విడుదల అయ్యేదాకా వేచి చూడాలి.

- ➔ చంపేందుకు తిరిగే ఓ అన్న ఈ ముగ్గురుకి ఒకే తండ్రి కానీ ఇద్దరు తల్లులు. ఇందులో మొదటి భార్యకు వుట్టిన వాడే జై. రెండో భార్యకు వుట్టిన వారు లవకుశ.
- ➔ అలానే చిన్నప్పుడే తండ్రి తనని వదిలి వెళ్లిపోవడంతో జై చెడు సావాశాలతో పెద్ద గ్యాంగ్ స్టర్‌గా మారిపోతాడు మరోవైవున తండ్రితోనే ఉంటూ లవకుశ డ్రామా ఆర్టిస్టులుగా జీవిస్తుంటారు.



ఈ మధ్య కాలంలో డీప్ లవ్ ఉన్న సినిమా రాలేదు
రకుల్ ప్రీత్



బోయపాటి శ్రీను దర్శకత్వంలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో కలిసి జయ జానకి నాయక చిత్రంలో నటిస్తోంది రకుల్ ప్రీత్ సింగ్. ఈ సందర్భంగా ఆమెతో జరిపిన ఇంటర్వ్యూ సంగతులు మీకోసం

ప్ర: జయ జానకి నాయక ఎలా ఉండబోతోంది ?
జ: బోయపాటి శ్రీనుగారి నుండి వస్తున్న ఒక డిఫరెంట్ సినిమా ఇది. మంచి ప్రేమ కథ. దాంతో పాటే బోయపాటి మార్క్ యాక్షన్ కూడా ఉంటుంది.

ప్ర: ఈ ప్రేమ కథ ఎలా ఉండబోతోంది ?
జ: ఈ ప్రేమ కథలో బలమైన ఎమోషన్స్ ఉంటాయి. ఎంత కష్టం ఎదురొచ్చినా హీరో తన ప్రేమను వదులుకోడు. ఈ మధ్య కాలంలో ఇలాంటి డీప్ లవ్ స్టోరీ రాలేదు. ఈరోజుల్లో అలాంటిది ఎవరూ చేయరు కూడ.

ప్ర: ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది ?
జ: ఇందులో నా పేరు జానకి. చదువు కుంటూ సరదాగా, హాయిగా ఉండే నా జీవితంలో ఉన్నట్టుంది అనుకోని కష్టాలు ఎదురై అంతా తలకిందులైపోతుంది. చాలా కష్టాల్లోకి వెళ్ళిపోతాను. సినిమాలో చాలా వరకు డిప్రెషన్లో ఉండే క్యారెక్టర్.

ప్ర: ఎప్పుడూ ఏడుస్తూ ఉండే పాత్ర చేయడం కష్టమనిపించలేదా ?
జ: కొంచెం కష్టంగానే ఉండేది. ఒకేసారి ఆ పాత్రలోకి వెళ్ళాక బయటికి రావడానికి టైమ్ పట్టేది. షూటింగ్ సమయంలో మా అమ్మ ఫోన్ చేసినా మాట్లాడేదాన్ని కాదు. ఒకవేళ మాట్లాడితే మళ్ళీ నార్మల్ మోడ్లోకి వచ్చేస్తానేమోనని అలా చేసేదాన్ని.

ప్ర: ఫిజికల్ గా ఏమైనా ఇబ్బంది పడ్డారా ?
జ: అంటే చాల సన్నివేశాల్లో ఏడుస్తూ ఉండాలి. అందుకోసం కళ్ళలో గ్లిజరిన్ వేసుకునేదాన్ని. షూటింగ్ అయ్యాక కూడా కళ్ళ నుండి నీళ్లు వచ్చేవి. అప్పుడు ఐస్ బ్యాగ్స్ కళ్ళ మీద పెట్టుకుని రిలాక్స్ అయ్యేదాన్ని. (నవ్వుతూ) ఒక్కోసారి బోయపాటిగారితో సర్ షూటింగ్ అయ్యేలోపు కళ్ళ కింద లైన్స్ వస్తాయేమో అనేదాన్ని.

ప్ర: ఈమధ్య కాలంలో మిమ్మల్ని బాగా కదిలించిన ప్రేమ కథ ఏది ?
జ: ఈ మధ్య నిన్ను కోరి చూశాను. అందులోని ప్రేమ కథ నన్ను కన్నీళ్లు పెట్టుకునేలా చేసింది.

ప్ర: బోయపాటి గారితో రెండవసారి వర్క్ ఎలా ఉంది ?
జ: బోయపాటిగారి స్టైల్ నాకు బాగా తెలుసు. ఆయనకు నటుల నుండి ఏం కావాలో, దాన్ని ఎలా తీసుకోవాలో బాగా తెలుసు. అందుకే వర్క్ చాలా ఈజీగా ఉండేది. నేను పనిచేసిన ఇంటెలిజెంట్ దర్శకుల్లో ఆయన కూడా ఒకరు.

ప్ర: మీ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ గురించి చెప్పండి ?
జ: షూటింగ్ మొదటి రోజు నుండి చివరి రోజు వరకు ఒకటే ఎనర్జీతో పనిచేసేవారు. బాగా కష్టపడేవారు. మంచివారు. ఆయనతో పనిచేయడం మంచి అనుభవం.

ప్ర: ఈ మధ్య నివేతా, సాయి పల్లవి లాంటి మంచి హీరోయిన్లు వచ్చారు. వాళ్ళ నుండి కాంపిటీషన్ ఫీలవుతున్నారా ?
జ: నిన్ను కోరిలో నివేత యాక్టింగ్ చూశాను. చాలా బాగా చేసింది. ఫిదా చూడలేదు కానీ సాయి పల్లవి గురించి చాలా మంది చెప్పారు. ఒకరి నుండి పోటీని ఎప్పుడూ ఫీలవను. అయినా తెలుగులోకి మంచి యాక్టర్స్ వస్తున్నారంటే సంతోషించదగిన విషయమే కదా.

ప్ర: మీరే ఇప్పుడు నెంబర్ వన్ అంటున్నారు. ఎలా ఉంది ?
జ: నేను నంబర్ గేమ్ నమ్మను. ఒకరు ముందు ఒకరు తర్వాత అనే దాన్ని అస్సలు పట్టించుకోను. అవసరం లేదు కూడా. రెండు సినిమాలు హిట్టయితే నెంబర్ వన్, ఫ్లాపైతే అవకాశాలు రావడంలేదు అనే మాటలు నిజం కాదు. అవకాశాలు ఉన్నంత వరకు సినిమాలు చేసుకుంటూ వెళ్లడమే నా పని.

ప్ర: పవన్ కళ్యాణ్ సినిమా ఒప్పుకున్నారని వార్తలొస్తున్నాయి ?
జ: లేదు. పవన్ కళ్యాణ్ గారి సినిమాకి ఇంకా సైన్ చేయలేదు. ఒకవేళ చేస్తే నేనే చెప్తాను.

ప్ర: తమిళం, హిందీ మీద ఎక్కువ దృఎష్టి పెట్టినట్టున్నారు ?
జ: అలాంటిదేం లేదు. అన్ని సినిమాలు చేస్తున్నాను. నాకు తెలుగు, తమిళం అనే తేడా లేదు. ఎక్కడ మంచి సినిమాలు వచ్చినా చేస్తాను అంటూ ముగించింది.

ఇటీవలే ఈమె రారండోయ్ వేడుక చూద్దాం చిత్రంలో భ్రమరాంభగా మెప్పించింది. మరి ఈ ఆగష్టు 11న విడుదల అవుతున్న 'జయ జానకి నాయక' చిత్ర లో జానకి పాత్రలో ఏమేరకు మెప్పిప చేస్తుందో చూద్దాం.

గ్రీన్ కార్డ్ ప్రీ రిలీజ్ వేడుక



మాస్టర్ దేవాన్ష్ సమర్పణలో సింహ ప్రొడక్షన్స్ బ్యానర్ పై శృఘ్న రాయపాటి(యు.ఎస్.ఎ), స్టెఫానీ(యు.ఎస్.ఎ), జోసెలిన్(యు.ఎస్.ఎ) తారాగణంగా రమ్య (యు.ఎస్.ఎ) దర్శకత్వంలో శ్రీనివాస్ గుప్తా(యు.ఎస్.ఎ), మోహన్.ఆర్ (యు.ఎస్.ఎ), నర్సింహ, నాగశ్రీనివవాస్‌రెడ్డి నిర్మాతలుగా రూపొందుతోన్న చిత్రం 'గ్రీన్‌కార్డ్'. అన్ని పనులు పూర్తి చేసుకుని ఆగస్ట్ 4న సినిమా రిలీజ్ అవుతోన్న సంగతి తెలిసిందే. కాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక ఇటీవల సాయంత్రం హైదరాబాద్ లో జరిగింది. అలాగే ఇదే వేదికపై లోగో ప్రారంభించారు.

అనంతరం చిత్ర దర్శకుడు రమ్స్ మాట్లాడుతూ, 'అమెరికాలో ఉన్న తెలుగు వాళ్లకు సినిమాలు చేయాలని ఉంటుంది. కానీ సరైన వేదిక్. అవకాశాలు ఎలా వస్తాయన్న దానిపై అవగాహనలేదు. దీంతో చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. అలాంటి వాళ్ళకు సమాచారం అందించడం కోసం ఈ వెబ్ సైట్ ను ప్రారంభించాం. సినిమాలపై ఫ్యాషన్ ఉన్న ఎన్ ఆర్ ఐలందరికీ ఈ సైట్ ఉయ్యుక్తంగా ఉంటుంది. నటీనటుల కోసం దర్శక, నిర్మాతలు వెదుక్కునే పనిలేకుండా ఈ సైట్ సమాచారం అందిస్తుంది. ఇప్పటికే ఎన్ఆర్ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ లో 300మంది జాయిన్ అయ్యారు. ఆశక్తిగల వారు ఎవరైనా సైట్ లో విరాలు తెలుసుకుని మనల్ని సంప్రదించవచ్చు. అలాగే ఎన్ఆర్ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ద్వారా అవకాశాలు ఇప్పించడానికి ప్రయత్నిస్తాం.' అని అన్నారు. సినిమా గురించి మాట్లాడుతూ, "90 శాతం సినిమాను అమెరికాలోనే చిత్రీక రించాను. అమెరికా లో లైఫ్ ఎలా ఉంటుంది? వైఫ్ ఎలా ఉంటుంది? అమెరి కాలో ఉన్న వారికి కూడా తెలియ్ని చాలా విషయాలకు ఇందులో చూపించబోతున్నాం. కథ అంతా సాంగ్ సాగిపోతుంది అన్నారు.



స్నేహ చిత్ర బ్యానర్ 32వ చిత్రంగా అన్నదాత సుకీభవ

స్నేహ చిత్ర బ్యానర్‌లో ఆర్ నారాయణ మూర్తి స్వీయ దర్శకత్వంలో 32 వ చిత్రంగా అన్నదాత సుకీభవ రాబో తుంది. ఈ చిత్ర విశేషాలను నటుడు, దర్శకుడు, నిర్మాత అయిన ఆర్ నారాయణ మూర్తి మంగళవారం ప్రసాద్‌లాబ్‌లో తెలియచేస్తూ ఎవరైనా మనకు అన్నం పెడితే అన్నదాత సుఖీభవ అని దీవిస్తాం.. కానీ ముఖ్యంగా ఇది వర్తించాల్సింది పంట పండించే రైతుకు కానీ ఈ నాటి కాలం లో అన్నం పెట్టే రైతు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని తెలిపే ప్రదానాంశంగా రూపొందుతోంది ఈ మా అన్నదాత సుఖీభవ చిత్రం. అంతే కాదు ఈ చిత్రం లో మూడు ముఖ్య విషయాలను మన తెలుగు ముఖ్యమంత్రులను, మన దేశ ప్రధాని మోదీ గార్లకు విన్నవించుకోవడం జరుగుతుంది. అవి ఏంటంటే..1. రైతు పండించే పంటకు గిట్టు బాటు ధర నిర్ణయించే అవకాశం రైతులకు కల్పించాలని తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గారిని కోరుతున్నా, 2. నదులు అనుసంధానం చేస్తున్నారు అలానే ఉత్తరాంధ్ర మొత్తాన్నీ సస్యశామలం చేయవలసిందిగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుగారికి విన్నవించు కుంటున్నా.. ఇక 3 వ అంశంగా రైతుకు 2వేల రూపాయలు జీతంగా ఇస్తున్నారు సంతోషమే కానీ రైతు కష్టానికి అతని ఫ్యామిలీకీ అది సరిపోదు కనుక 50 వేల రూపాయలకు పెంచాల్సిందుగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారికి విన్నవించుకుంటున్నాను..అంటూ ఈ నెల 4వ తారీకు నుండి ఈ చిత్ర షూటింగ్ ప్రారంభించనున్నానని తెలిపారు.

బిజీగా ఉన్నందుకే పాక్‌తో ఆడలేకపోతున్నాం



కోల్‌కతా : భారత్-పాక్ మ్యాచ్ కోసం ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సీరీస్ కోసం పాక్ క్రికెట్ బోర్డు తీవ్రంగా ప్రయతిస్తోంది. భారత్- పాక్ సరిహద్దులో నెలకొన్న పరిస్థితుల కారణంగా భారత ప్రభుత్వం ఇరు దేశాల మధ్య మ్యాచ్‌లను నిర్వహణకు విముఖం చూపిస్తోందని గతంలో వార్తలు వచ్చాయి. తాజాగా బీసీసీఐ తాత్కాలిక కార్యదర్శి అమితాబ్ చౌదరి దీనిపై పెదవి విప్పారు. ఈ ఏడాది భార త్-పాక్ మధ్య ఎందుకు ద్వైపాక్షిక సిరీస్ నిర్వహించలేకపోతున్నామో వివరించారు. కోల్‌క తాలో బీసీసీఐ పర్యటనల ప్రణాళిక కమిటీ సమావేశం అనంతరం అమితాబ్ చౌదరి మా ట్లాడుతూ... భారత్ సొంతగడ్డపై శ్రీలంకతో మూడు టెస్టులు, మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడనుంది. శ్రీలంకతో బిజీ షెడ్యూల్ కారణంగా పాక్‌తో ఆడలేకపోతున్నాం అని తెలిపారు. సెప్టెంబరు నుంచి డిసెంబరు ఆఖరి వరకు భారత జట్టు మొత్తం 23 అంతర్జాతీయ మ్యాచులు ఆడనుంది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, శ్రీలంకతో వరుసగా సిరీస్‌లు ఉన్నాయని ఆయన చెప్పారు. 23 మ్యాచ్‌లకు వేదికలను ఖరారు చేసిన బీసీసీఐ తేదీలను ఇంకా వెల్లడించలేదు. ఆస్ట్రేలియాతో టీ20కి హైదరాబాద్, శ్రీలంకతో వన్డేకి వెజాగ్ ఆతిథ్యం ఇవ్వనున్న సంగతి తెలిసిందే.

అథ్లెటిక్స్‌ను కాపాడాలి

పరుగుల మిషన్ ఉసేన్ బోల్ట్ ఆవేదన



న్యూఢిల్లీ : క్రీడాకారులు సమష్టిగా బాధ్యత తీసుకుని అథ్లెటిక్స్‌ను కాపాడాలని ఉసేన్ బోల్ట్ అభిప్రాయపడ్డాడు. శుక్రవారం లండన్లో జరగనున్న ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్న బోల్ట్‌కు ఇదే చివరి పరుగు. 2015లో ఓ సమావేశంలో మాట్లాడుతూ 2017లో జరగనున్న ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని పరుగు నుంచి నిష్క్రమిస్తానని ప్రకటించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో బోల్ట్ పాల్గొనబోతున్న ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఓ అంతర్జాతీయ మీడియా సంస్థతో బోల్ట్ మాట్లాడుతూ.. ఒక్క ఆటగాడు గెలిచినంత మాత్రాన అథ్లెటిక్స్‌ను బ్రతికించలేడని ఆటగాళ్లంతా సమష్టి బాధ్యత తీసుకుని అథ్లెటిక్స్‌ను కాపాడాలని కోరాడు. ఎవరైనా ఓ ఆటగాడు నిష్క్రమిస్తే తర్వాత అతని స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారన్న ప్రశ్న తలెత్తకూడదని.. కచ్చితంగా ఆ ఆటగాడి వారసత్వాన్ని కొనసాగించాలని లేదంటే అథ్లెటిక్స్ మరుగున పడిపోయే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశాడు. 400 మీటర్ల స్ప్రింట్ ఒలింపిక్స్ స్వర్ణపతాక విజేత వేడ్ గురించి బోల్ట్ మాట్లాడాడు. వేడ్ 24ఏళ్ల యువకుడని.. చాలా వేగంగా పరిగెడుతున్నాడని, కచ్చితంగా తన రికార్డులను బద్దలు కొట్టే సామర్థ్యం వేడ్‌కు ఉందన్నాడు. 100మీటర్లు, 200 మీటర్ల స్ప్రింట్ పోటీల్లోకూడా వేడ్ పాల్గొంటే పరుగు వేగాన్ని పెంచుకునేందుకు ఆస్కారముందని అభిప్రాయం వ్యక్తం చేశాడు.

ఇప్పుడే మార్పు మొదలైంది

అథ్లెటిక్స్‌కు క్రీడాకారులు అవసరం ఎంతో ఉందన్నాడు. క్రీడాకారులు వారి క్రీడా జీవితాన్ని తేలికగా తీసుకుంటే దాని వల్ల అథ్లెటిక్స్ మరుగున పడిపోయే ప్రమాదముందని హెచ్చరించాడు. మాదకద్రవ్యాలు తీసుకుని పోటీల్లో పాల్గొంటే అది అథ్లెటిక్స్‌కే అవమానం, ప్రమాదకరమని క్రీడాకారులు ఈ విషయం గురించి ఆలోచించాలన్నాడు. నిజాయతీగా కష్టపడి ఈ రంగంలో రాణిస్తే అది యువ క్రీడాకారుల్లో స్ఫూర్తిని రగిలిస్తుందన్నాడు. క్రీడాకారులు వారి ఆటతో ప్రేక్షకులకు వినోదం పంచడమే లక్ష్యంగా చేసుకోవాలన్నాడు.

ఇదే ఆఖరు

ఎనిమిదిసార్లు ఒలింపిక్స్ విజేతగా, ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో పదకొండు సార్లు స్వర్ణపతకాలు అందుకున్న బోల్ట్ చివరిసారిగా శుక్రవారం లండన్లో జరగనున్న ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో వంద మీటర్ల స్ప్రింట్ విభాగంలో పోటీ పడనున్నాడు. అనంతరం అగస్టు 12 జరగబోయే వందమీటర్ల రీలే పరుగు పందెంలో పాల్గొని రిటైర్ అవ్వనున్నట్లు తెలిపాడు. ఈ రెండు పోటీల్లో పాల్గొనేందుకు చాల ఉత్సాహంగా ఎదురు చూస్తున్ననని తెలిపాడు. బోల్ట్ రిటైర్మెంట్‌పై అమెరికాకు చెందిన స్ప్రింటర్ ప్రపంచ ఛాంపియన్ జస్టిన్ గాట్లిన్ స్పందించాడు బోల్ట్ తన నిర్ణయంపై పునరలోచించుకోవాలన్నాడు. బోల్ట్‌లో ఇంకా పరిగెత్తే సత్తా ఉందన్నాడు.



టైటాన్స్ పరాజయాల పరంపర

- వరుసగా నాలుగో ఓటమి
- ప్రొ కబడ్డీ ఐదో సీజన్

హైదరాబాద్ : ప్రొ కబడ్డీ ఐదో సీజన్‌లో తెలుగు టైటాన్స్ ఓటముల పర్వం కొనసాగుతోంది. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో బెంగాల్ వారి యర్స్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో 24-30 తేడాతో పరాజయం పాలైంది. ప్రథమార్ధం వరకు రెండు జట్లు నువ్వా నేనా అన్నట్టు ఆడాయి. వికాస్, రాహుల్ రైడింగ్ పాయింట్లు సాధించడంతో తెలుగు టైటాన్స్ 14-19తో నిలిచింది. ఐతే ద్వితీయార్ధంలో పుంజుకొనేందుకు వచ్చిన అవకాశాల్ని టైటాన్స్ విని యోగించుకో లేకపోయింది. రాహుల్ చాలాసేపు బయటే ఉండటంతో వికాస్‌పై భారం పడింది. ప్రత్యర్థి రైడర్లను పట్టేయడంలో టైటాన్స్ మళ్లీ విఫలం కావడంతో బెంగాల్ వారియర్స్ 30-24తో విజయం సాధించింది. తెలుగు టైటాన్స్ 16 రైడ్, 7ట్యాకిల్, 1అదనపు పాయిం ట్లు సాధించగా బెంగాల్ 19 రైడ్, 6 ట్యాకిల్, 2 ఆలౌట్, 3 అదనపు పాయింట్లు సాధించింది.

బాధను బిగపట్టుకొని

- ఎంతో ఓపికగా బౌలింగ్ చేశాను
- ఫిజియో విశ్రాంతి తీసుకోమన్నా జట్టు విజయం కోసం కష్టపడ్డా
- ప్రపంచ కప్ టోర్నీలో అనుభవాలను నెమరేసుకున్న హర్మన్ ప్రీత్



మోగా : ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భారత జట్టు రన్నరప్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఆతిథ్య ఇంగ్లాండ్‌తో జరిగిన ఫైనల్లో మిథాలీ సేన 9పరుగుల తేడాతో ఓడిపోయిది. సెమీఫైనల్, ఫైనల్లో పంజాబ్ క్రీడాకారిణి హర్మన్‌ప్రీత్ కౌర్ తన ప్రదర్శనతో భారీ సంఖ్యలో అభిమానులను సంపాదించుకుంది. సెమీఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాపై 171 పరుగులతో అజేయంగా నిలిచి ఎన్నో రికార్డులను బద్దలు కొట్టింది. తాజాగా హర్మన్ ఓ క్రీడా ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రపంచకప్ టోర్నీ మొత్తం గాయంతో బాధపడినట్లు తెలిసింది. టోర్నీలో భాగంగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ సమయంలో నా ఎడమచేతి ఉంగరం వేలికి గాయమైంది. ఫిజియో విశ్రాంతి తీసుకోమని సలహా ఇచ్చారు. కానీ, నొప్పిని భరిస్తూ బౌలింగ్ చేశాను. ఈ మ్యాచ్‌లో నాకు రెండు వికెట్లు దక్కాయి. అదృష్టవశాత్తూ నాకు ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్‌కి దిగాల్సిన అవసం రాలేదు. దాదాపుగా టోర్నీ మొత్తం వేలి గాయంతోనే ఆడాను అని హర్మన్ తెలిపింది. సెమీఫైనల్, ఫైనల్లో బ్యాటింగ్ చేసే సమయంలో ధరించిన గ్లౌజ్‌ల వల్ల గాయం నొప్పి తీవ్రంగా బాధించింది. దేశం తరఫున టోర్నీలో ఆడుతున్నాను.. నొప్పిని భరించాలి అని పదేపదే అనుకునే దాన్ని. ఒకానొక సమయంలో టోర్నీ మధ్యలో ఇంటికి వచ్చేద్దామని అనుకున్నాను. కానీ, నా ఫిజియో ట్రేసీ కారణంగా నేను టోర్నీ మొత్తం ఆడగలిగాను అని హర్మన్ వెల్లడించారు.

మహిళల సూపర్ లీగ్‌కు హర్మన్ దూరం

భారత మహిళల క్రికెట్ స్టార్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఇంగ్లండ్‌లో జరిగే టి20 సూపర్ లీగ్‌కు దూరం కానుంది. ఇటీవలి ప్రపంచకప్‌లో తన అద్భుత బ్యాటింగ్‌తో అందరినీ ఆకట్టుకున్న హర్మన్‌ప్రీత్ ప్రస్తుతం భుజం నొప్పితో బాధపడుతోంది. దీంతో నెల రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాల్సిన పరిస్థితి ఉండటంతో సర్రే స్టార్స్ జట్టు తరఫున ఆడలేకపోతోంది. ప్రపంచకప్ చివరి దశలో నొప్పితోనే ఆడాను. తాజాగా ఎడమ భుజంలో చీలిక ఏర్పడడంతో మహిళల సూపర్ లీగ్‌లో ఆడలేకపోతున్నాను అని హర్మన్‌ప్రీత్ పేర్కొంది. గత డిసెంబర్‌లో ఆస్ట్రేలియాలో జరిగిన మహిళల టి20 బిగ్‌బాష్ లీగ్‌లోనూ ఆడిన ఆమె అక్కడా విశేషంగా రాణించి అత్యధిక పరుగులు చేసిన రెండో క్రికెటర్‌గా నిలిచింది.

ప్రిక్వార్టర్స్‌లో కశ్యప్, ప్రణయ్

న్యూజిలాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్




ఆక్లాండ్ : న్యూజిలాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత స్టార్ ఆటగాళ్లు దుమ్ము రేపుతున్నారు. బుధవారం జరిగిన పురుషుల సింగిల్స్ రెండో రౌండ్ మ్యాచ్‌ల్లో పారుపల్లి కశ్యప్, హెచ్.ఎస్. ప్రణయ్, సౌరవ్ వర్మ, సిరిల్ వర్మలు ప్రిక్వార్టర్స్‌లోకి ప్రవేశించారు. అంతకు ముందురోజు జరిగిన తొలిరౌండ్ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించిన ఈ భారత ఆటగాళ్లు... రెండోరౌండ్‌లోనూ సత్తా చాటారు. తమ ప్రత్యర్థులపై విజయం సాధించి ప్రిక్వార్టర్స్ కు చేరారు. తొలుత ప్రణయ్ 23-21, 21-18 తేడాతో అబ్దుల్లా కౌలిక్ (ఇండోనేసియా)పై పోరాడి గెలిచి తదుపరి రౌండ్‌కు అర్హత సాధించగా, కశ్యప్ 21-9, 21-8 తేడాతో ఒస్కార్ గు(న్యూజిలాండ్)పై సునాయాసంగా విజయం సాధించి ప్రిక్వార్టర్స్‌కు చేరాడు. ఇక సౌరవ్ 21-16, 21-16తో ఖో విబోవు(ఇండోనేసియా)పై, సిరిల్ వర్మ 21-14, 21-16తో విక్కీ అంగ్గా(ఇండోనేసియా)పై గెలిచి ప్రిక్వార్టర్స్‌లోకి ప్రవేశించారు.

మా ప్రదర్శన క్రెడిట్ అంతా ప్రభుత్వానిదే : మిథాలీ



హైదరాబాద్ : ఇటీవల ఇంగ్లాండ్‌లో జరిగిన మహిళల వన్డే ప్రపంచకప్ తరువాత మహిళా క్రికెట్ పట్ల ఆదరణ పెరగడం పట్ల భారత కెప్టెన్ మిథాలీ రాజ్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదొక మంచి పరిణామంగా ఆమె అభివర్ణించారు. మనకు అన్నిరకాల మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నందునే వరల్డ్ కప్ లో ఆకట్టుకున్నామని మిథాలీ అన్నారు. అదే సమయంలో భారత్‌లో మహిళా క్రికెట్‌కు ఆదరణ కూడా పెరగడం శుభసూచకమన్నారు. హైదరాబాద్ నుంచి అధిక స్థాయిలో క్రీడాకారులు తయారు కావడానికి కారణం ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహమేనన్నారు. హైదరాబాద్ నుంచి ప్రాతినిథ్యం వహించడం ఆయా క్రీడాకారులు తమ అదృష్టంగా భావిస్తున్నానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆ క్రెడిట్ అంతా ప్రభుత్వానిదేనన్నారు.మరొకవైపు తమకు ఇక్కడ మీడియాకు అండగా ఉండటం అభినందనీయమని మిథాలీ తెలిపారు. కాగా, భారత్‌లో క్రీడాకారులకు గుర్తింపు రావడానికి చాలా సమయం పడుతుండటం దురదృాష్టకరమన్నారు. ఇక్కడ క్రీడాకారులు భారీ సక్సెస్ సాధించిన తరువాతే వారిని గుర్తిస్తారన్నారు. అదే విదేశాల్లో అయితే యుక్త వయసు నుంచి క్రీడాకారుల పట్ల శ్రద్ధ చూపెట్టి, అందుకు తగిన ప్రోత్సాహాన్ని అందిస్తారన్నారు.



సీరీస్‌పై నజర్

- తొలి మ్యాచ్ విజయంతో జోరు మీదున్న భారత్
- రెండో టెస్టులో కూడా విజయం సాధించాలనే పట్టుదల
- సీరీస్ కైవసంపై నజరేసిన టీమిండియా
- కెఎల్ రాహుల్ ఫిట్, రెండో టెస్టుకోసం జట్టులో చోటు
- స్పష్టం చేసిన కెప్టెన్ విరాట్ కోహ్లి



కొలంబో : శ్రీలంకతో టెస్టు సీరీస్‌ను కైవసం చేసుకోవడంపై భారత్ దృష్టి పెట్టింది. విండీస్‌తో సీరీస్ విజయం అందించిన ఉత్సాహంతో ఉన్న కోహ్లీసేన అదే జోరుతో తొలి టెస్టును రికార్డు స్థాయిలో కైవసం చేసుకుంది. మూడు మ్యాచ్‌ల టెస్టు సీరీస్‌లో భాగంగా నేటి నుంచి కొలంబోలో రెండో టెస్టు ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బుధవారం నాడు తీవ్రంగ సాధన చేసిన భారత్ ఈ మ్యాచ్‌తోనే సీరీస్ ఫలితాన్ని తేల్చేయాలనే భావనలో ఉంది. ఇక తొలి టెస్టు మ్యాచ్‌కు దూరమైన భారత ఓపెనర్ కేఎల్ రాహుల్ కొలంబోలో నేటి నుంచి ఆరంభయ్యే రెండో టెస్టుకు సిద్ధమయ్యా డు. ఈ మేరకు రాహుల్ రెండో టెస్టులో ఆడబోతున్న విషయాన్ని కెప్టెన్ విరాట్ కోహ్లి బుధవారం స్పష్టం చేశాడు. రేపు ప్రారంభమయ్యే టెస్టు మ్యాచ్ తుది జట్టులో రాహుల్ కచ్చితంగా ఆడతాడని కోహ్లి పేర్కొన్నాడు. తమ సభ్యులు ప్రాక్టీస్ అనంతరం రాహుల్ ఆడే విషయంపై స్పష్టత వచ్చినట్లు తెలిపాడు. 'రాహుల్ మాకు కీలక ఓపెనర్. అతనితో కలిసి శిఖర్ ధావన్, అభినవ్ ముకుంద్‌ల్లో ఒకరు జత కడతారు. గత రెండేళ్లలో రాహుల్ చాలా మంచి ఇన్నింగ్స్‌లు ఆడాడు. కొన్ని సీజన్‌ల నుంచి రాహుల్ ప్రదర్శనలో నిలకడ పెరిగింది. ప్రస్తుత భారత టెస్టు జట్టులో రాహుల్ కీలక ఓపెనర్. లంకేయులతో జరిగే రెండో టెస్టులో రాహుల్ ఆడతాడు'అని కోహ్లి తెలిపాడు. ఇదిలా ఉంచితే, రాహుల్‌తో కలిసి ధావన్-ముకుంద్‌లలో ఎవరు జత కడతారు అనే దానిపై కోహ్లి పూర్తి స్పష్టత ఇవ్వలేదు. కాకపోతే, ముకుంద్ కు విశ్రాంతినిచ్చే అవకాశాలున్నాయనే సంకేతాలిచ్చాడు కోహ్లి. తొలి టెస్టులో ధావన్ భారీ సెంచరీతో రాణించిన నేపథ్యంలో అతని స్థానం దాదావు ఖాయంగానే కనబడుతోంది.

కుల్‌దీప్‌కు చోటు డౌట్

రెండో టెస్టులో ఓపెనర్ కేఎల్ రాహుల్ తుది జట్టులోకి వచ్చే అవకాశాలపై స్పష్ట ఇచ్చిన టీమిండియా సారథి విరాట్ కోహ్లి... వెంటనే ఓ మెలిక పెట్టాడు. 'రాహుల్ రాక ఖాయమే అయినా సాయంత్రం జరిగే జట్టు సమావేశం తర్వాత అతడి ఎంపికపై తుది నిర్ణయం వెల్లడిస్తాం'అని పేర్కొన్నాడు. కొలంబో పిచ్‌పై పచ్చిక ఎక్కువగా ఉందని చైనామన్ బౌలర్ కుల్‌దీప్ యాదవ్‌ను ఆడించే సంగతి ఇప్పుడే చెప్పలేమన్నాడు. జట్టులో ఎవరెవరు ఉంటారో ముందే వెల్లడిస్తే ప్రత్యర్థికి ఆశ్చర్యంగా ఉండదన్నాడు. పిచ్‌పై ఫలితం వచ్చే అవకాశాలున్నాయని అది తమలో ఉత్సాహం నింపుతోందని పేర్కొన్నాడు.

బౌలర్ అవతారమెత్తిన కోహ్లి...

తొలి టెస్టులో అజేయ శతకం బాది వూపు మీదున్నాడు టీమిండియా సారథి విరాట్ కోహ్లి. కాసేపు ఆటవిడువు అనుకున్నాడో ఏమో! బుధవారం మైదానంలో జరిగిన మ్యాచ్ ప్రాక్టీస్‌లో బౌలింగ్ చేశాడు. సముద్రానికి సమీపంలో ఉండటంతో కొలంబోలో వాతావరణంలో వేడి ఎక్కువ. పేసర్లు బౌలింగ్ చేసి చెమటలు కారుస్తూ అలసిపోయారేమో! అందుకే స్వయంగా బౌలింగ్‌కు దిగాడు. అతడి బౌలింగ్‌లో ఓపెనర్లు శిఖర్ ధవన్, అభినవ్ ముకుంద్ బ్యాటింగ్ సాధన చేశారు. పక్కనే ఇషాంత్ శర్మ, భువనేశ్వర్ కుమార్, ఉమేశ్ యాదవ్ ఉన్నారు. మ్యాచుల్లోనూ కోహ్లి బౌలింగ్‌కు దిగడం మనం ఇంతకు ముందు చూశాం. టెస్టుల్లో 25 ఓవర్లు వేసిన అతడు 70 పరుగులు ఇచ్చాడు. వికెట్ మాత్రం తీయలేకపోయాడు. 2014లో వెల్లింగ్టన్‌లో న్యూజిలాండ్ మ్యాచ్‌లో కోహ్లి చివరి సారి బౌలింగ్ చేశాడు.

పాత పద్ధతిలోనే రంజీ మ్యాచ్‌లు

తటస్థ వేదికల్లో మ్యాచ్‌ల నిర్వహణకు మంగళం

కోల్‌కతా : తటస్థ వేదికల్లో రంజీ ట్రోఫీ ఒక్క సీజన్‌కే పరిమితమైంది. వివాదాస్పదంగా మారిన ఈ విధానానికి స్వస్తి పలికిన బీసీసీఐ మళ్లీ పాత పద్ధతిలోనే దేశవాళీ టోర్నీని నిర్వహించాలని నిర్ణయించింది. ఈసారి అక్టోబరు 6న ఆరంభమయ్యే రంజీ ట్రోఫీ ఇంటా బయట ఫార్మాట్‌లో నిర్వహిస్తారు. మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ నేతృత్వంలోని బీసీసీఐ సాంకేతిక కమిటీ తీసుకున్న ఈ నిర్ణయానికి బీసీసీఐ కూడా ఆమోదం తెలిపింది. ఐతే నాకౌట్ మ్యాచ్‌లు ఎప్పట్లాగే తటస్థ వేదికల్లో నిర్వహిస్తామని బీసీసీఐ కార్యదర్శి అమితాబ్ చౌదరి స్పష్టం చేశారు.

శ్రీలంక క్రికెట్ పరిస్థితి బాధాకరంగా ఉంది



- అందుకే భారత్-శ్రీలంక సీరీస్‌ను చూడట్లేదు
- అర్జున రణతుంగ సంచలన వ్యాఖ్యలు

కొలంబో : శ్రీలంక క్రికెట్ జట్టు మాజీ సారథి అర్జున రణతుంగ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. శ్రీలంక క్రికెట్ పరిస్థితి చూస్తే చాలా బాధాకరంగా ఉందని, బోర్డులో ప్రక్షాళన చేపట్టాలని కోరుతూ త్వరలో శ్రీలంక అధ్యక్షుడు, ప్రధానికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. భారత్-శ్రీలంక మధ్య 2011 ప్రపంచకప్ ఫైనల్ పోటీలో ఫిక్సింగ్ జరిగిందని, విచారణ జరిపించాలని గతంలో ఆయన డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా రణతుంగ స్థానిక ఓ వార్తా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. శ్రీలంక ఆడుతోన్న మ్యాచ్‌లను చూడట్లేదు. ప్రస్తుతం శ్రీలంక క్రికెట్ పరిపాలన విభాగంలో ఉన్న అసహ్యకర వాతావరణమే ఇందుకు కారణం అని ఆయన తెలిపారు. ఈ కారణంగానే తమ జాతీయ జట్టు ఆడే మ్యాచ్‌లను చూడలేకపోతున్నానని, భారత్-శ్రీలంక మధ్య జరుగుతోన్న టెస్టు సిరీస్‌ను చూడట్లేదు, ఆ స్థానంలో ఇంగ్లాండ్-దక్షిణాఫ్రికా మధ్య జరిగే టెస్టు సిరీస్‌ను చూసేందుకే ఆసక్తి చూపుతున్నానని ఆయన చెప్పారు. శ్రీలంక క్రికెట్ బోర్డులో ప్రక్షాళన చేపట్టాలని కోరుతూ అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన, ప్రధానమంత్రి రనీల్ విక్రమ్‌సింగేకి లేఖ రాయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన వివరించారు. భారత్-శ్రీలంక మధ్య రెండో టెస్టు రేపటి నుంచి కొలంబోలో ప్రారంభంకానుంది. తొలి టెస్టులో భారత్ 304 పరుగుల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044